
ఆంధ్రసచిత్రవార
పత్రిక



25 నయాపైసలు



శ్రీ రంగమంటపం
ఫొటో సంపత్ (అనంతపూర్)

ఉత్తరాలు

ముఖచిత్రం

ఈవారం ఆంధ్రసచిత్రవారపత్రిక ముఖ చిత్రం నాకు నచ్చింది. నూతన నటి శారదను ఈవిధంగా పరిచయం చేయటం బాగుంది. ఎప్పుడూ ప్రముఖ నటీనటుల చిత్రాలే వేసే కంటే, కొత్తవారివి కూడా వేస్తూఉంటే, పాఠకులకు చూసిన ముఖాలే చూడవలసిన బెడద తప్పుతుంది; కొత్తవారిని ప్రోత్సహించినట్టు అవుతుంది.

ఆర్. ఎస్. సింహాద్రి (తుని)

హమేషా-తమాషా

హమేషా తమాషా గొలిపే హాస్యనటుడు శ్రీ రేలంగి గారి చిత్రం టైపురైటరుపైన చిత్రీకరించిన చిత్రకారునకు పత్రికద్వారా ధన్యవాదాలు తెలుప గోర్తాను టైపురైటరుమీద చిత్రీకరించిన చిత్రాలలో ఈ చిత్రం చాలా బాగుంది

ఓలేటి ఎస్ ప్రసాద్ (విజయవాడ)

*   *   *

కృష్ణగారి చిత్రం 'హమేషా తమాషా' మొహంతో అగుపించే రేలంగి వెంకట్రామయ్యగారిదేనా?

యస్ నారాయణరావు (హైద్రాబాద్)

వారిదే అనుకుంటున్నాము

*   *   *

హమేషా తమాషా శీర్షికలో శ్రీ జి జి కె (గుంటూరు) గారు వ్రాసినదానిలో ఏమాత్రం అతిశయోక్తి లేదు మన రైళ్ళు నిజంగా పుష్పక విమానాల్లాగానే ఉంటున్నాయి కొన్ని రైళ్లలో ప్రయాణాలు చేయాలంటే ప్రాణాలమీద ఆశ వదులుకోవలసి వస్తోంది ప్రయాణికుల అవస్థలు కళ్లారా చూస్తున్న రైల్వే అధికారులకు గాని, ప్రజాప్రతినిధులైన మంత్రిసత్తములకు గాని చీమ కుట్టినట్టుగా కూడా లేదు ప్రభుత్వానికి కావలసినది డబ్బే కాబట్టి, ఎందరు ఎన్ని రకాలుగా హేళన చేసినా, దెప్పినా దున్నపోతుమీద వర్షం పతుగా ఉంటున్నది కాని ప్రయోజనం కలుగదు

కె రంగనాథం (మద్రాసు)

కథలూ కథకులూ

30—3—62 సంచిక ఉత్తరాల శీర్షికలో "తూణీరం" గారి ఉత్తరం చూచి ఆశ్చర్యపోయాను ఒకే విషయంమీద నలుగురికీ నాలుగు అభిప్రాయాలు కలుగవచ్చునని ఆయనకు తెలియకపోవటం విచారకరం ! కాగా భిన్నాభిప్రాయాల ప్రకటనకు అవకాశం యివ్వకుండా, మూసపోసినట్లుగా ఒకే ధోరణిలో ఉన్న లేఖలే ప్రచురించాలని సూచిస్తున్నట్లున్నారు ఈ సూచన అమలుచేస్తే శీర్షిక బోరింగ్‌గా తయారవుతుంది కథకులు కొత్తవారా, పాతవారా అన్న జిజ్ఞాసతో సతమతమయ్యేకంటే కథలు చదివితే బాగుండునేమో ! పాఠకుడికి కావలసింది మంచి కథకాని, రాసినవాడు కాదు కదా. ఇలాంటి బాణాలు ఇకముందు ప్రయోగించవద్దని 'తూణీరం' గారిని కోరుతున్నాను.

డి. ఎస్. ఆర్. ఆంజనేయులు (విశాఖపట్నం)

ఆగ్రహం!

మీరు త్రిప్పిపంపిన "నేటి సినిమాలు" పోటీ వ్యాసం నేడే చేరింది. ఈ సందర్భంలో రెండే విషయాలు చెప్పదల్చుకున్నాను. అటువంటి వ్యాసాన్ని ప్రచురించుకోజాలని లోటు పత్రికలదేగాని, నా విమర్శనా శక్తిదిగాదు. ఈ వ్యాసాన్ని నేడే ఒక వ్యక్తికి తెలుగులో మాత్రం ప్రచురించుకొనే హక్కు ప్రసాదిస్తూ, అమ్మేశాను. త్వరలో ఇదీ అనువదింపబడి ఆంగ్ల పత్రిక(ల)లో ప్రచురింపబడమున్నది. భవిష్యత్తులో ఈ వ్యాసంపై కలిగే ప్రభావాన్ని గమనిస్తూ వుండండి. ఇక శలవు.

'రవికుమార్' (ఏలూరు)

ఏడుకొండలు

రంగధామ్‌గారి ఏడుకొండలు నవల చాలా బాగుంది శ్యామబాబు, లలిత పాత్రలను చదువుతుంటే కథ ఎన్నిసార్లన్నా చదవాలనిపిస్తుంది రచయితకు అభినందనలు

కాశీనాద్ (కొల్లిమర్ల)

చదువుల్రావు

సత్యమూర్తిగారి చదువుల్రావుకు నిజంగా చదువులేమీరావల్లే ఉంది ఆఖరికి అమ్మాయిల్ని ప్రేమించటంలో కూడా అష్టమానం ఒకటే పోజు ఇంక పోజులు రావు అని పేరు పెట్టే బాగుంటుందేమో!

నాగరాజ (అద్దంకి)

కథలు

'వెన్నెల' కథ నాకు బాగా నచ్చింది ఉదయ శంకరసింగ్‌వలే మనకు అక్కడక్కడ కొందరు కనిపిస్తారు వారికి ఆ ఆశలు నెరవేరవని తెలిసి కూడా వాటిని పట్టుకొనే వ్రేలాడుతూ ఉంటారు

కుమారి బేబీ మంగలక్ష్మి (పుత్సల్లంక)

*   *   *

'వీరాజీ' గారి పాతకథ చాలా బాగుంది కానీ దాన్ని అసంపూర్తిగా వదిలివేశారేమోనని నా అనుమానం చివరికి 'మంజులకు'—'శైలేంద్ర'కు వివాహం అయినదీ లేనిదీ తెల్పితే చాలా బాగుండేది !

గొన్నాబత్తుల నరసింహమూర్తి (కొవ్వూరు)

*   *   *

30—3—'62 పత్రిక ఉత్తరాల శీర్షికలో బందరు బ్రహ్మచారిగారు కేవలం వనితలను విమర్శించవలెనను ఉద్దేశ్యంతో వ్రాసినట్లు కనిపిస్తున్నది ఏ వాక్యంలోనూ యదార్థం కనిపించదు వారు, వారి ఉత్తరం ద్వారా 'బ్రహ్మచారి—శత మర్కటః' అన్న దాన్ని నిరూపించుకున్నారా అని పిస్తోంది

సవిత (కోలవెన్ను) ★



శ్రీ ఆరుద్ర

కాబోయే కథకులకు పనికొచ్చే చిట్కాలు

మా కార్యాలయానికి వచ్చే వ్రాతప్రతుల సంఖ్య చూస్తే రచనాభిలాష ఎందరికి ఉన్నదో తెలుస్తున్నది కాని వీటిలో చాలా మట్టుకు – మాకు కష్టమే అనిపించినా ! – తిప్పి వేయవలసి వస్తున్నది

ఈ యువ రచయితలకు అనుభవం తక్కువని స్పష్టం అవుతున్నది చిన్న విషయాలు కొన్ని గమనించినట్లయితే వీరిలో చాలా మంది చక్కటి కథలు వ్రాయగలరనిపిస్తుంది

అందుకని కథారచనకు తోడ్పడే సూత్రాలు కొన్ని సేకరించి యువరచయితలకు అందచేస్తే బాగుంటుందనుకున్నాము అనుకున్నదే తడవుగా ప్రఖ్యాత రచయిత శ్రీ ఆరుద్ర సహాయం అర్థించాము ఆయన వెంటనే ఒప్పుకున్నారు

క్రొత్త రచయితలకు ఉపయోగకరంగా ఉండే చిన్న పుస్తకం ఒకటివ్రాసి ఇస్తామన్నారు

ఈ పుస్తకంలో బొమ్మలు వేయడానికి శ్రీ బాపు అంగీకరించారు

వీరిద్దరి సహాయంతో తయారుచేసిన ఈ పుస్తకం పేరు "కాబోయే కథకులకు పనికొచ్చే చిట్కాలు"

పోస్టేజికని ఎనిమిది నయాపైసల స్టాంపులు పంపేవారికి దీనిని ఉచితంగా ఇవ్వదలచాము కొద్దికాపీలు మాత్రమే అచ్చు అవుతున్నాయి కాబట్టి కథారచనకు చిట్కాలు తెలుసుకోదలచినవారు వెంటనే స్టాంపులు పంపగోరుతాము ★

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

శుక్రవారం · *13-4-62*

శుభ॥సం॥ చైత్ర మా॥శు॥ నవమి

సంపుటము 54 సంచిక . 32

స్థాపితము:
1908

*

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు .
శివలెంక రాధాకృష్ణ

*


విడిప్రతి : 25 న. పై
సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★


లోకంపోకడ



"ఛా! ఖర్మకాలి ఆంధ్రదేశంలో పుట్టాం కాని, అదే ఉత్తరప్రదేశ్‌లో పుట్టిఉన్నట్లయితే, ఈపాటికి మంత్రులమయ్యేవాళ్లం కాదూ!"



ముఖచిత్రం :
"అరధన"లో గిరిజ.



ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం
సంజీవరెడ్డి ఆంతరంగిక శాఖమంత్రి
బ్రహ్మానందరెడ్డి ఆర్థికశాఖ
రామచంద్రారెడ్డి రెవెన్యూ
చెన్నారెడ్డి ప్రణాళికలు
సుబ్బారెడ్డి నీటిపారుదల
మీర్ అహమ్మద్ అలీఖాన్. పబ్లిక్ వర్క్స
లక్ష్మీ
పళ్లంరాజు పశుగణాభివృద్ధి
శివరామప్రసాద్ ఆరోగ్యం
పి వి జి రాజు విద్య
OOMMEN

ప్రభుత్వం తొందరపాటుకు సభాపతి మందలింపు
నానాటి తీసికట్టుగా ఉన్న రాష్ట్ర ఆర్థికస్థితి

కౌండిన్య

కొత్తగా ఎన్నికైన రాష్ట్ర శాసనసభ తొలి సమావేశం మార్చి 20న ప్రారంభమై ఏప్రిల్ 1 టితో సమాప్తమైంది ప్రతిపక్షాలు అన్ని సమస్యలపైనా ప్రభుత్వాన్ని ఒక ఊపు ఊపాయి కాని మైసూరు శాసన సభలోలాగా వాకౌట్లు, గంద్రగోళం ఏమీ లేకుండా, హుందాగా చర్చలు నడిపినందుకు అభినందించాలి చర్చలు ఇలా సాగడానికి సభాపతి సామర్థ్యం కూడా కొంత కారణం ప్రతిపక్ష నాయకులైన శ్రీయుతులు సుందరయ్య, నాగిరెడ్డి, తెన్నేటి, లచ్చన్నల "వ్యవహార దక్షతను, సునిశిత పరిజ్ఞానాన్ని" పొగడుతూ వారి సలహాలను ప్రభుత్వం పాటించాలని హితవు చెప్పడంలో ఆయన వెనుకాడలేదు మోటారుబండ్ల పన్ను చట్టం, జిల్లా మునిసిపాలిటీల చట్టం పొడిగింపు విషయంలో గవర్నర్—ఇక రెండురోజులలో శాసనసభ సమావేశమవుతుందనగా— ఆర్డినెన్సులు జారీచేయడము, బడ్జెట్ పై చర్చకు, ముందు శాసనసభలో గాకుండా, శాసన పరిషత్తులో ఆర్థిక మంత్రి జవాబు ఇవ్వడము— బాగాలేదని, ముందుముందిలా జరక్కుండా చూడాలని ప్రభుత్వాన్ని సభాపతి మందలించడం ఆయన నిష్పాక్షికతకు తార్కాణం

ఈ పదిరోజుల సమావేశంలో ప్రధానంగా చర్చకువచ్చిన విషయాలు — నదీజలాల సమస్య, రాష్ట్ర ఆర్థికపరిస్థితి, రాయలసీమ క్షామం

నదీజలాల వివాదం విషయంలో ప్రభుత్వం దిగజారడంగాని, బిర్రబిగియడం కాని లేదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు ఈ వివాదం అనంతంగా సాగడం క్షేమం కాదని, శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులు ఆపుకుంటే భావితరాల వారు మనల్ని నిందిస్తారని ఆయన హెచ్చరించారు తగాదా అనంతంగా సాగాలని, ప్రాజెక్టులు ఆగిపోవాలని ఎవరూ కోరడంలేదు 1951 ఒప్పందానికి అనుగుణంగా, న్యాయంగా పరిష్కారమవాలనే అందరి అభిమతమూను అయితే అవతలి రాష్ట్రాలవారు కలసిరానందున, ఈ తగాదా సమరసంగా తేలే దెలాగో తెలియని అయోమయ స్థితి ఏర్పడింది పోనీ ముఖ్యమంత్రి ఇలాంటి పరిష్కార మేదైనా సూచించారా అంటే అదేమీ లేదు శ్రీశైలం, పోచంపాడులు చాలా ముఖ్యం కాబట్టి, ఏవో కొన్ని సర్దుబాట్లు చేసుకొని, ఏదోవిధంగా పరిష్కరించుకోవడం మంచిదని సలహా ఇవ్వడం తప్ప మరేమీ చేయలేదు శ్రీశైలం, పోచంపాడులు తప్ప కృష్ణా, గోదావరులమీద, ముందు ముందు కట్టుకోవలసిన ప్రాజెక్టులింకేమీ లేవా ? ఇప్పటి పోచంపాడు 15 కోట్ల మధ్యరకం ప్రాజెక్టేగదా ? అయితే 110 కోట్ల పోచంపాడు బృహత్పథకం ఏమైపోతుంది, "మీ శ్రీశైలానికి ఈ మధ్యరకం పోచంపాడుకు కావలసిన నీళ్లిస్తాం, తతిమ్మావి మాకు వదిలేయాలి" అని మైసూరు మహారాష్ట్రలు అంటే మనం ఒప్పుకోవలసిందేనా ? ఇలాంటి సందేహాలకు శ్రీ సంజీవరెడ్డి ప్రసంగంలో సమాధానాలు దొరకవు వారి దృష్టిలో ఏదోవిధంగా (అవతలి వాళ్లు అడిగినన్ని నీళ్లిచ్చైనాసరే) శ్రీశైలం, పోచంపాడు సాధిస్తే, తగాదా తీరిపోయినట్లుగానే ఉంది దిగజారుడు ఏమీలేదన్నా, ముఖ్యమంత్రి ధోరణిలో తత్తుల్యమైనదేదో లేకపోలేదని అనిపిస్తుంది గుల్హాతీ సంఘ నివేదిక ఇంకా రాలేదు గనుక, శ్రీ సంజీవరెడ్డి ప్రస్తుతానికి స్థూలంగానే మాట్లాడారు ఆ నివేదిక వచ్చిన తరువాతగాని, వారి మనస్సులోఉన్న అసలు అభిప్రాయాలు వ్యక్తంకావు

*　　*　　*

రెండవ అంశం రాష్ట్ర ఆర్థికస్థితి ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ అంచనాల ప్రకారం ఆదాయం 111 కోట్లు దాటినా, ప్రభుత్వ ఆర్థికస్థితి ఏమీ బాగుండలేదని ఇంకా రిజర్వుబ్యాంకి ఓవర్ డ్రాఫ్టుపై ఆధారపడి అవస్థపడవలసి వస్తోందని స్పష్టమైంది ఆర్థిక విచారణ సంఘ సిఫార్సుల పుణ్యమా అంటూ మరో 6¼ కోట్లు అదనంగా వస్తున్నవి కాని లేకపోతే పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉండేది

ఇటు రెవెన్యూఖాతాలో వచ్చే మొత్తం 9 కోట్లు (కాపిటల్ పద్దుకూడా కలుపుకుని) అటు ప్రణాళికా కార్యక్రమాల పెట్టుబడిలో వచ్చే తరుగు 10 కోట్లు భర్తీచేసుకోడానికి, వచ్చే నాలుగేళ్లలో 45 కోట్లు కొత్తపన్నులు వేస్తామని ఆర్థికమంత్రి హెచ్చరించారు ఈ కొత్త పన్నులు ఎవరిమీద పడతాయి అంటే "రాష్ట్రంలో భాగ్యవంతులు అట్టేమంది లేరు కనుక, మధ్యతరగతి, పేదప్రజా వర్గాలపైనే పడతాయని, భావి శ్రేయస్సుకై వారు కొంత త్యాగం చేయాలని ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి కలిసికట్టుగా ఉద్బోధించారు జీతభత్యాలక్రింద వేనకువేలు పుచ్చుకుంటున్న మంత్రులు, సహాయమంత్రులు, పెద్ద ఉద్యోగస్థులు ఏదో కొంత త్యాగంచేసి, ఇతరులను చేయమంటే సబబుగా ఉంటుంది ఆఖరికి స్వంతపనిమీద కూడా ప్రభుత్వ ఖాతాకు ఖర్చు రాసి వెళ్లేవారు సైతం ఉంటే, వారినుండి ఇటువంటి త్యాగం ఆశించి ప్రయోజనం లేదు పోనీ, ఇతరత్రా ప్రభుత్వవ్యయంలో దుబారా తగ్గించి పొదుపుచేస్తారా అంటే అదేమీ ఉండదు పొదుపు సంఘాలను వేస్తే, ఆదాచేసుకోగల మొత్తాలకన్నా, ఆ సంఘాల కయ్యేదే ఎక్కువ లోగడ ఆర్థికమంత్రి అధ్యక్షులుగా ఒక పొదుపు సంఘాన్ని వేశారు కాని ఫలితం ప్రభుత్వాదాయం 111 కోట్లయితే ఖర్చు 113 కోట్లు దాటడం

నిజానికి దుబారా అయ్యే మొత్తాన్ని తగ్గించి చేయగలిగినంత ఆదాచేసినా, ప్రభుత్వ సంస్థలైన ఎలెక్ట్రిసిటీ బోర్డు, బస్సురవాణా లాంటి వాటిమీద సాధించగలంత రాబడి సాధించినా కొత్త పన్నులు వేయాల్సిన అవసరం ఉండకపోవచ్చు కాని ఇవి మన ప్రభుత్వానికి చేతనయ్యే పనులు కావు గాబట్టి, పేద, మధ్యతరగతి ప్రజలు కడుపు మాడ్చుకుని ప్రభుత్వం వేసే కొత్త పన్నులు కట్టడం మినహా మరో గత్యంతరం లేదు

ఇక రాయలసీమ క్షామం సంగతి శాసనసభ సమావేశమైనప్పుడల్లా ఈ సమస్య చర్చకు రావడం, ప్రభుత్వం చేసిన, చేయనున్న పనులు ఏకరువుపెట్టడం పరిపాటి గత ఏభై ఏళ్లలో 100 కోట్లు ఖర్చుపెట్టినా వృధా అయింది. నిరుడు మరో 1½ కోట్లు ఖర్చుపెట్టినట్లు ఆర్థికమంత్రి చెప్పారు గత రెండు ప్రణాళికలలో క్షామనివారణకు ఉద్దేశింపబడిన మధ్యరకం, చిన్నరకం ప్రాజెక్టు లనేకం అనేకకోట్లు ఖర్చుపెట్టి కట్టినా దండుగమారిగా తయారైందని ముఖ్యమంత్రే అంగీకరించారు ఇప్పుడు ప్రభుత్వం తయారుచేసిన 7 కోట్ల 20 లక్షల పథకంలో కూడా చెరువులకు, బావులకు, చిన్న నీటి పనుల్కు ప్రాధాన్య మిచ్చినట్లు తెలుస్తోంది పెద్ద నదులేమీ లేక, వర్షాధారమైన ప్రాంతంలో ఇలాంటివి ఎన్ని చేసినా, వర్షం లేకపోతే కరువు తప్పదు కనుక పంటలు పోయినా ప్రజలు మాడకుండా ఉండాలంటే, ఖనిజసంపద విస్తారంగా కల రాయలసీమను పారిశ్రామికంచేసి, ఇతరత్రా తిండిగింజలు తెప్పించుకోగల తాహతు ప్రజలకు కల్పించాలి పరిశ్రమలు పెంపొందడానికి, పెట్టుబడి, ద్రవ్యం, చౌక విద్యుత్తు, రవాణా సౌకర్యాలు ముఖ్యమని అందరికీ తెలిసినదే క్షామనివారణకు ప్రభుత్వం ఏ బృహత్పథకం వేసినా, పరిశ్రమాభివృద్ధికి స్థానంలేని పథకం నిరుపయోగమవుతుంది. ★


—సత్యమూర్తి
స్నేహం
"రంగధామ్"

ఆర్ట్సు కాలేజీలో 'సైకాలజీ' లెక్చరరు రామకృష్ణగారిని ఎరుగనివాళ్ళు ఆ వూరిలో లేరు ఆయన చాలా పలుకుబడిగల మనిషి అన్ని రంగాలలోనూ, ప్రముఖులైన వ్యక్తులందరితో ఆయనకు పరిచయముంది ముఖ్యంగా డి యస్ పి గా పని చేసిన రంగరాజూ, డి యమ్ ఓ గా రిటైరైన ముత్తుస్వామీ, రామకృష్ణగారిని ఒక్క నిముషం వదిలి వుండేవాళ్ళుకారు ప్రతిరోజూ రాత్రి రామకృష్ణగారి మేడమీదో, రంగరాజుగారి బంగళాలోనో ముత్తుస్వామిగారింట్లోనో అవిచ్ఛిన్నంగా తెల్లవార్లూ పేకాడుతూ, బ్రాందీబుడ్లు ఖాళీ చేస్తూ, విధిగా వీరు ముగ్గురూ మరికొందరు మిత్రులతో కాలం గడిపేవారు

రామకృష్ణగారిలో చాలా ప్రత్యేకత లున్నాయి విద్యార్థులకు ఆయనవద్ద భయమూ, చనువూ రెండూ వుండేవి ప్రతి విద్యార్థీ తను రామకృష్ణగారి ప్రియశిష్యుడనుకొనేవాడు ఆయన అందరితోనూ అలాగే ప్రవర్తించేవాడు ఎవరికైనా ఆ ఊళ్ళో ఒక కష్టసాధ్యమైన పని జరగాలంటే అది ఎవరిని పట్టుకుంటే అవుతుందీ? అన్న ప్రశ్న రాగానే రామకృష్ణగారిపేరు విధిగా తట్టి తీరుతుంది ఎందుకంటే ఆఫీసర్లంతా ఆయన స్నేహితులు ఒక్క ఆఫీసర్లనే మాటేమిటి? ఆ ఊళ్ళో వర్తకులు కానీండి, ప్లీడర్లు కానీండి, డాక్టర్లు కానీండి, మరెవరైనాసరే ఆఖరికి మహిళా సంఘం అధ్యక్షురాలైనాసరే రామకృష్ణగారి పరిచయస్తులై తీరవలసిందే అంతేకాదు ఆ వూళ్ళో ఏ 'పబ్లిక్ ఫంక్షన్'జరిగినా, సినిమా రజతోత్సవం దగ్గర్నుంచి వేదాంత మహాసభల వరకూ రామకృష్ణగా రందులో ప్రముఖపాత్ర వహించి, దానిని జయప్రదంగావించవలసిందే చివరికి బాలానంద సంఘ వార్షికోత్సవమైనాసరే, ఆయన పాల్గొని తీరుతారు చాలా ఉత్సాహంగా ఉపన్యాసమిస్తారు కార్య నిర్వాహకులందరికీ మంచి సలహా లిస్తారు ప్రేక్షకుల అభిమానాన్ని అతి సునాయాసంగా చూరగొంటారు ఇక ఆ 'ఫంక్షనుకు' కావలసిన హంగులూ, కుర్చీలు, టార్పాలీనులూ, ఎలక్ట్రిక్ దీపాలూ, మైకులూ అన్నీ ఎక్కడెక్కడ ఎవరెవరివద్ద దొరుకుతాయో ఆయనకే తెలుసు ఆయన పూనుకోగానే అన్నీ ఇట్టే అమరిపోతాయి ఇక ఇవికాక, ఆడపిల్లలకు పెళ్ళిసంబంధాలు కుదర్చడం దగ్గర్నుంచి, వరద బాధితులకూ, ఇల్లుకాలిపోయిన వాళ్లకూ సహాయనిధి వసూలుచేసే పనివరకూ ఆయన ఇతరులకోసం చెయ్యనిపని వుండదు ఎవరిని ఏ పనికి ఎలా ఒప్పించాలో, ఎవరితో ఏవిధంగా మాట్లాడితే పని జరుగుతుందో రామకృష్ణగారికి తెలిసినట్లు మరెవరికీ తెలియదు ఏడ్చేవాళ్ళని నవ్వించడం, అవసరమైతే నవ్వేవారిని ఏడ్పించడం, కోపంతో వున్నవారిని శాంతపరచడం, శాంతంగా వున్నవారికి కార్యార్థమై కోపం తెప్పించడంలాంటివి, ఆయనకు బాగా చేతనవును ఎదుటివారి మనస్తత్వాన్ని కనిపెట్టి, వారితో ఎలా మాట్లాడాలో ఏవిధంగా వ్యవహరించాలో ఆవిధంగా వ్యవహరించేవా రాయన

అది ఒక ప్రత్యేక కళ అందరికీ అబ్బదు కాని, ప్రజా బాహుళ్యంయొక్క అభిమానాన్ని చూరగొనే వారందరిలోను కొద్దో గొప్పో ఆ కళ వుంటుంది కొందరు రామకృష్ణగారు 'సైకాలజీ' లెక్చరరు కాబట్టి, వివిధ వ్యక్తుల విభిన్న మనస్తత్వాల నర్థం చేసుకొని, అవసరమైన తీరులో అందరితో మెలగగలుగుతున్నారనేవారు కాని అది పూర్తి నిజంకాదు మనస్తత్వ శాస్త్రంగురించి చదవడం వేరు దాన్ని అనుభవంలోకీ, ఆచరణలోకీ తెచ్చుకోవడం వేరు అంతేకాక, మనస్తత్వాలను తెలుసుకోవడ మొకటే కాదు త్యాగబుద్ధీ, పరోపకారం కూడా వుండి, ఎదుటి వ్యక్తిని కొంతవరకూ ప్రేమించగలిగితేనే ఆ వ్యక్తియొక్క అభిమానానికి పాత్రులవటం సంభవిస్తుంది ఎవరికైనా రామకృష్ణగారి ఉపకారాల్ని జీవితాంతం జ్ఞాపకముంచుకునే వ్యక్తులెందరో వున్నారు

రామకృష్ణగారు చనిపోయే సమయానికి, ఆయన వద్ద దమ్మిడీలేదు ఆయన కుటుంబానికి మిగిలిందల్లా ఆయన ఆర్జించిన ఖ్యాతి మాత్రమే ఆయన స్నేహితులంతా పూనుకొని దినవారాలు ఘనంగా జరిపించారు తరువాత కూడా కొన్నాళ్లదాకా రామకృష్ణగారి కుటుంబానికి సాయం చేస్తూ వచ్చారు కాని, అలా ఎన్నాళ్లని సాయం చెయ్యగలరు?

అప్పటికి బి ఏ ఫెయిలయిన కొడుకొకడూ, నలుగురమ్మాయిలూ వున్నారు రామకృష్ణగారికి కొడుకు పేరు రవీంద్రనాథ్, ఆడపిల్లలో పెద్దపిల్ల పెళ్ళీడుది ముసలి నాయనమ్మతోసహా ఏడుగురు వ్యక్తులున్న కుటుంబాన్ని పోషించవలసిన బాధ్యత రవీంద్రనాథ్ మీద పడింది తండ్రిచనిపోతూ, 'నా' అన్నది ఒక పూరి కొంపైనా మిగల్చలేదు అందరితోటి మంచి వుంది కాని, అంతమాత్రాన ఏం లాభం? లోకులందరికీ అనేకఉపకారాలు చేసిపెట్టిన రామకృష్ణగారు తనకి తను ఆవగింజంతైనా చేసుకోలేదు

సాధారణంగా ఇతరులకోసం తమకాలాన్నీ, బుద్ధినీ, ధనాన్నీ వ్యయం చేసేవారికి, తమ గురించీ, తమ కుటుంబంగురించీ ఆలోచించుకోడానికీ, చేసుకోడానికీ తగిన తీరికా, శ్రద్ధా కూడా వుండవు అందుకే దేశంకోసమూ, సంఘంకోసమూ తమ సర్వస్వం సమర్పించి, [illegible] ప్రతిష్ఠల నార్జించిన వారెందరి కుటుంబాలో దారిద్ర్యంతోనూ, లేమితోనూ బాధపడుతూండడం చూస్తుంటాం పైగా ఎక్కడోగాని, వారి సంతానంకూడా వారంత ప్రసిద్ధ వ్యక్తులుగానీ, సమర్థతగలవారుగానీ అవటం కన్పించదు

పెళ్ళినాడు భార్య తెచ్చిన నూరు తులాల బంగారం అతి దర్జాగా ఖర్చు పెట్టెయ్యటమే కాకుండా, చనిపోతూ, సుమారు అయిదువేల రూపాయలు అప్పు కొడుకుకి వప్పజెప్పి మరీ చనిపోయారు రామకృష్ణగారు ఆఖరికి పెళ్లీడు ఆడపిల్ల పెళ్ళిఅయినా చెయ్యకుండానే ఆయన జీవితం ముగిసింది కొడుకు చదువు పూర్తి కాలేదు ఉద్యోగస్తుడు కాలేదు ఆడపిల్ల పెళ్లి కాలేదు ఉండడానికి స్వంతయిల్లైనా లేదు పైగా అప్పు! ఇదీ, ఆయన చనిపోయేసరికి ఆయన ఇంటి పరిస్థితి ఆయన బ్రతికుండగా పూనుకుంటే ఇవన్నీ నిముషాలమీద జరిగే పనులు బోలెడు పెళ్ళిళ్ళు చేయించాడు ఆయన అనేక మందికి ఉద్యోగా లిప్పించాడు కాకిచేత కబురంపితే ఆయనమాట నెవరూ కొట్టెయ్యరు.

ఇప్పుడు అవన్నీ తెగని సమస్యలు!

ముఖ్యంగా రవీంద్రనాథ్ కు, కొరకబడని భయంకర సమస్యలు తండ్రివున్నన్నాళ్ళు ఎంతో దర్జాగా గడిచింది అతని జీవితం డబ్బు అనేది చేతులోకి ఎలా వస్తుందో, అతనికి తెలియదు తండ్రి నడిగి తీసుకోవడమే తప్ప ఇంట్లో ఏముందో, ఏమిలేదో, ఎవరు వస్తున్నారో, ఎవరు వెడుతున్నారో, ఎవరితో ఎలా మాట్లాడాలో, ఎవరు ఏ ఉద్దేశంతో మాట్లాడుతున్నారో ఏమీ తెలియదు రవీంద్రనాథ్ కి అతను వట్టి అమాయకుడు!

"అయితే మీ నాన్నేమీ మిగిల్చిపోలేదూ? చాలా డబ్బు గడించాడే!" అని అడిగే పరామర్శ కొచ్చిన ఒక బంధువుకు, "ఏమీ లేదండీ" అని జవాబిచ్చాడు రవీంద్రనాథ్

"ఆ! బొత్తిగా, మిగల్చలేదంటావా? ఎక్కడో దాచివుంటాడు నీకు తెలియకపోయినా మీ అమ్మకు తెలుసుంటుంది" అని మరొక బంధువు, అతని మాట నమ్మనట్లు ముఖం పెట్టాడు

"అయితే ఆడపిల్ల పెళ్లెలా చేస్తావు?" ఇంకో బంధువు

"ఇంకా చదువుతావా? ఉద్యోగం చేస్తావా?" అని మరొకాయన

"ఏమైనా అప్పుందా?" అని ఒక ఆత్మబంధువు రహస్యంగా

"అబ్బా! అయిదువేలే?" అని ఇద్దరు దగ్గిర బంధువులు ముక్కుమీద వేలుతో—ఇలాటి ప్రశ్నలతో రవీంద్రనాథ్ తలవాచిపోయింది, తండ్రిపోయిన కొత్తరోజుల్లో

అయితే, బంధువులువేసే ఈ ప్రశ్నలవల్లా, మనసును కలచే మాటలవల్లా రవీంద్రనాథ్ కు చాలా విషయాలు బోధపడ్డాయి ఈ కుటుంబ భారమంతా తను వహించాలి పూర్వం తండ్రివున్న స్థానంలో—అంటే కుటుంబ పెద్దగా—తనను ఇప్పుడు నిలబెడుతోంది లోకం మునుపు తను ఏం చేసినా, కుర్ర తరహాక్రింద చలామణీ అయ్యేది ఇప్పుడలాకాదు అన్నిటికీ తను జవాబు చెప్పుకోగలగాలి నలుగురికీ ఇష్టంలేని పని చేస్తే, దానిమీద అనేక విమర్శలూ, ప్రశ్నలూ, వ్యాఖ్యానాలూ వస్తున్నాయి ఇరవై రెండేళ్ల వయస్సులో రవీంద్రనాథ్ వీటన్నింటినీ తట్టుకోవలసివచ్చింది అసలే అతను అమాయకుడు దానికితోడు అకస్మాత్తుగా నెత్తిమీదపడ్డ ఈ కుటుంబ బాధ్యత అతన్ని మరీ ఖంగారు పెట్టేసింది

అదే రామకృష్ణగారైతే, ఏమాత్రం లెక్కచేసేవారు కాదుకదా, అటువంటి కుటుంబాలు మూడిటి బాధ్యత నెత్తిన వేసుకొని నిర్వహించగలడు బంధువులెవరైనా ఆయనవద్దకువచ్చి అడగడానికి వీలుండేదా? నవ్వుతూ, చమత్కారంగా చెప్పే మాటలతో అవతలవాళ్ల నోరు ముయ్యడమే కాకుండా, "ఇదుగో కిష్టుడు బావా, ఎల్లుండి డి యస్ పీ గారింట్లో పెళ్ళుంది ఒక బండిలో అరటాకులూ, అరటికాయలూ, పళ్ళూ, పదివీసెలు నెయ్యీ, రెండు బిందెల పాలూ పంపించు డబ్బెంతైనా ఫరవాలేదు" అని పురమాయించేవాడు దానితో ఆ బంధువు,

55-వ పేజీ చూడండి

సరాగమాల

వి ఎ కె రంగారావు

వస్తున సినిమాలలో డజనుపాటలతోపాటు ఒకటో రెండో డాన్సులు విధిగా ఉంటున్నాయి. అవన్నీ డాన్సులు కాకపోయినా ఆపేరుతో చెలామణీ అవుతున్న అంగసన్యాసాలు.

ఈ అంగవిన్యాసాలు మొదట్లో, అంటే ఇరవై ఏళ్లక్రిందట చక్కగా మంచిపదాలకు శాస్త్రీయమైన అభినయాలుగా వుండేవి. ఇంకా వీటిముందు వచ్చిన సినిమాలలో, అంటే 35—39 మధ్య నాట్యాలు పూర్తిగా (అప్పట్లో) బొంబాయిమార్కు మిడతలగంతులుగానే ఉండేవి.

పదేళ్లతర్వాత వచ్చిన చిత్రాలో ముఖ్యంగా వాహినీవారి సమర్పణలలో ఉన్న జావళీలు వినటానికీ చూడటానికీ చాలా మనోహరంగా ఉండేవి. "పోతన" లోని, "ఇది మంచి సమయమురారా"— "స్వర్గసీమ"లోని "హాయిసఖీ", మొదలైనవి వింటే మరి వదలలేనట్టుగా వుంటాయి. ఆపాటల మాధుర్యానికి చాలావరకు కారకులు సంగీత దర్శకులలైన నాగయ్య, రచయితలైన సముద్రాల. ఆతర్వాత సంవత్సరాలలో ఫక్తుజావళీలన్నా శాస్త్రీయాభినయమన్నా మోజు తగ్గినా అడపాదడపా మంచి నృత్యాలు కనబడుతూనే వుండేవి.

ఇటువంటి శాఖకు చెందిన పాటలు ఇటీవలి చిత్రాలలో కొద్దోగొప్పో ఉన్నవి. "వీరభాస్కరుడు" (జి. ఇ. 32564) చిత్రంలో లీలపాడిన "వలదోయికోపా లిక నిను వలచేది నిజమోయి గోపాలక" అన్నది చక్కటి జావళి. సంగీతకారులు సాలూరి హనుమంతరావు ఆ పాటకుమంచి వరస అమర్చటమే కాకుండా, నృత్యానికి అనువైనటువంటి దరువులు, శబ్దాలు ఆపాటలో ఇమిడ్చారు.

ఇటువంటిదే "జగన్నాటకం" కోసం అశ్వత్థామ తయారుచేసిన "చెలియరో కలగంటినే" అన్న సుశీల పాట. కళ్యాణీరాగంలో కూర్చబడిన ఈపాట మధ్య మధ్య స్వరాలు జతులు వినిపిస్తాయి., "వయ్యారిజడలో నీలాలుదాగిన ముత్యమాణిక్యాల"లాగ. దురదృష్టవశాత్తూ మణిపూసవంటి ఈపాట కొన్నికారణాల వలన చిత్రంలోలేదు. ఈ రికార్డు నెంబరు (జి.ఇ. 35010) దీని రెండవప్రక్క సర్వజన మోహనంగా అశ్వత్థామ మోహనలోచేసిన, "నిలువనీయదోయి ఈ లేలేత వెన్నెలహాయి." ఈపాటలో మోహింపజేసేది సుశీల కిన్నెలకంఠమో, అశ్వత్థామ గాంధర్వప్రతిభో లేక మల్లాది రచనలో "లేలేత వెన్నెలహాయో" తెలియదు. మరొక చిన్న విషయం. ఎన్నో సంవత్సరాలక్రిందట ఘంటసాల మద్రాసుకువచ్చిన కొత్తలో "చెలిరో కలగంటినే" అశ్వత్థామ వరసతోనే రేడియోలో పాడార్ట.

(జావళీల గురించి చెప్పుకున్నప్పుడు భానుమతి) "మల్లీశ్వరిలో" పాడిన, "పిలిచిన బిగువటరా" చెప్పకపోవటానికి అవకాశంలేదు.)

ఈ రికార్డునెంబరు 65021. "చరణదాసి" లో కూడ యిదే కాఫీరాగంలో హనుమంతరావు "మరువకుమా మనోరమణా నీమనసెరిగి మొరసేటి వీణను" అన్న సుశీలపాట ఉన్నది.

ఇటువంటివే వసంతకుమారి కాళహస్తి మహత్మ్యంలో పాడిన "చాలు చాలు," "చూచి-చూచి నామనసెంతో సోలెరా" అన్నపాటలు "కృష్ణలీలలు"లో దక్షిణామూర్తి చేసిన "తాళజాలరా" (జి. ఇ. 32648) అన్నది, "జయభేరి"లో పెండ్యాలచేసిన "నీవెంత నెఱజాణవోరా" అన్నదీను. ఇవన్నీ చక్కని రాగాలలో శాస్త్రోక్తపద్ధతిలో పాడినవే.

కొన్ని సంవత్సరాలక్రిందట విడుదలైన "నలదమయంతి"లో "జాలిచూపవదేలరా" అన్నది కూడ మంచిజావళి. దీనికి సంగీతం బి. గోపాలం. పామర్తి "సతీతులసి"కోసం చేసిన మూడురాగాల మాల (జి. ఇ. 32485) అంత శాస్త్రీయమైనది కాకపోయినా వినటానికి హాయిగా వుంది.

కొద్దినెలలక్రిందట బాలసరస్వతీదేవి పాడిన ఒక బేసిక్ రికార్డు (ఎన్. 96153) విడుదలైనది. "సరగునరారా సమయమిదేరా సరసుడవని నీ సరసజేరితిరా" అనే భద్రరాజు వ్రాసిన జావళీ ఒకప్రక్కరాగం కమాస్. రాగంతో పాడుకోడానికే కాకుండా భావంతో ఆడుకుంటానికి అనువైన పద్ధతిలో వుంది. బాల సరస్వతి కంఠం "మెత్తని మామిడి చిగుళ్ళు మెసవిమత్తెక్కిన కోయిల" కంఠం పోలి మందరంలో మెల్లమెల్లగా శ్రోతలను ముగ్ధులను చేస్తుంది. వెన్నెలవేళల సరసములాడగ అన్న చరణం ఎంత మండుటెండలో విన్నా మంచి వెన్నెలనే తలపిస్తుంది. హనుమంతరావు అమర్చిన వాద్యాను సరణకూడ తేలికగా చెరువులో చిరుకెరటాలపై ఆడుకొని తేలిపోయే సూర్యకిరణాలలాగ ఉంది. దీని రెండవప్రక్క ఎప్పుడో వచ్చిన "రాధిక" చిత్రంలోని సదాశివబ్రహ్మం సాహిత్యం "గోపాలకృష్ణుడు నల్లన" వుంది. సంగీతం కొంచెం పాతఫక్కిలో వున్నా చక్కని సాహిత్యంవలన బాలసరస్వతి పాడటంవలన బాగానే ఉందనిపిస్తుంది.

*　　*　　*

ఈ మధ్యన మద్రాసులో ఒక వింతైన విషయం జరిగింది. అటువంటివి నిర్మాతలకు పరిపాటో లేక పొరపాటో నాకు తెలియలేదు.

రెండేళ్ళక్రిందట చిత్రపరిశ్రమలో వివిధ శాఖలలో కాస్త అనుభవంగడించిన ఒకయువకుడు బోర్డుకట్టి కంపెనీ లేవదీసి ఒక చిత్రం ప్రారంభించాడు. అతనికి పలుకుబడి ఉండటంవలన ఆచిత్రం దరిదాపు పూర్తికావస్తూంది. అది వేరేవిషయం అనుకొండి.

ఈ చిత్రంలో ఒక కొత్త (బొంబాయిలో పెద్ద పెద్ద సంగీత దర్శకులజంటలవద్ద తరిఫీదయి అప్పుడే దిగివచ్చిన) వ్యక్తికి ఆనిర్మాత అవకాశం ఇచ్చాడు.

బొంబాయినుండి వచ్చిన ఆసంగీతకారుడు బొంబాయి బాణీలలోనే (కాపీలుకాదు) వినీ విన వడని వాద్యగోష్ఠి అమర్చిఆరుపాటలు రికార్డుచేశారు. నిర్మాతలూపేరు.ఆరింటిలో ఒకపాట పార్టీ సన్నివేశం కోసం సితారు, అకార్డియన్ ముఖ్యంగా ఉపయోగించి చాలా హాయిగా చేశారు.ఆసన్నివేశంకోసం మంచి సెట్టువేశారు. అదే ఫ్లోరులో రెండవ భాగంలో మరొక చిత్రంకోసం వేసిన సెట్టులో ఒక పియానో వుంది. ఆ పియానోకూడా తెచ్చిపెడితే మనసెట్టు మరింత బాగుంటుందనుకొన్నారు. తెచ్చి పెట్టేరు. పాట చిత్రీకరణకోసం షాట్లు విభజించుకుంటూండగా—అసిస్టెంటుడైరెక్టరుకు తట్టింది, సెట్టు మీద పియానో వుండడమేమిటి హీరో దానిని వాయించకుండా పాట పాడటమేమిటి అని. సితార్ వినిపిస్తున్న పాటతో పియానాతో నస్పించేయమంటారు అని హీరోగారు గోలపెట్టారు. నిర్మాతలు కాస్త అనుభవజ్ఞులుగా, రికార్డు చేసిన పాటలో మ్యూజిక్ మరీ లైట్‌గాఉన్నచోట పియానో మీద చేతులువెయ్యండి అన్నారు. హీరోగారికి కోపంవచ్చి పియానో కనబడే ప్రతిషాట్‌లో దానిని బదబదా బాదేశారు. చిత్రీకరణ పూర్తిఅయినతర్వాత మ్యూజిక్ డైరక్టరును పిలిచి సంగీతం తేలికగాఉన్న చోట పియానోబిట్సుపెట్టి రీరికార్డు చేయమన్నారు. అతడు కాదనిచెబితే వినలేదు. ఆఖరికి అతనికీ కోపంవచ్చి పియానోశబ్దాలు ముద్దలు ముద్దలుగా పెట్టేశాడు.

రేపు చిత్రం విడుదలైన తరువాత చూస్తారుగా మీకే తెలుస్తుంది. ఆసీను ఎంత హాస్యాస్పందంగా తయారైనదో!

అతిస్వరాలు :—

పాటలు రికార్డుచేసేటప్పుడు చాలా తతంగం జరుగుతుంది. ఫైనల్ టేకను (అంటే సినిమాలో ఉపయోగించే పాటను) మ్యూజిక్ డైరెక్టరు, సౌండ్ రికార్డిష్టు, ఒక్కొక్కసారి గాయకులు అరుదుగా అక్కడ వున్న పెద్దమనుషులుకూడా విని ఆమోదించి 'ఓకే'చేస్తారు.

—53వ పేజీ చూడండి

డా॥ గాలి బాలసుందరరావు

జీవకణములు: ప్రోటీనులు

అసంఖ్యాక జీవకణములతో నిర్మించబడిన ధాతువును ఒక గోడతో పోలిస్తే, అందులో జీవ కణములను ఇటుకలతో పోల్చవచ్చును. కాని గోడలో ఇటుకరాళ్లు ఆహారాన్ని తీసుకుని, జీర్ణంచేసుకోలేవు. కొన్ని రాళ్లు శిధిలములయితే కొత్త రాళ్లను సృష్టించలేవు. తన నుంచి, తనవంటి వాటిని సృష్టించగలగడంలోనే జీవికీ, నిర్జీవికీ ఉండే భేదం ఇమిడిఉన్నది.

అనేక అంగముల సంయోగంతో యేర్పడిన దేహంలో ఏ ముఖ్య కార్యక్రమం జరుగుతూ ఉంటుందో ఆ కార్యక్రమమే ప్రతి జీవాణువులోనూ జరుగుతూనే ఉంటుంది.

ప్రోటోప్లాజమును సజీవంగా ఉన్నప్పుడు, పరిశీలించి, దాని రసాయనిక స్వరూపాన్ని నిర్ణయించడానికి వీలులేకపోయినా, ఎలక్ట్రాన్ మైక్రాస్కోప్ వంటి అత్యంతాధునిక సాధనముల సహాయంతో సజీవమయిన జీవకణంలో ఏమేమి జరుగుతున్నదో చూడవచ్చును.

సూర్యరశ్మిప్రభావంచేత ఆకాశంలో ఉండే కొన్ని వాయువులు కలిసి, మొదటి ప్రోటీను కణాలు ఏర్పడి వుంటవనీ, దానిలో జీవశక్తి ఏలాగో ప్రవేశించి ఉంటుందనీ శాస్త్రజ్ఞులు ఊహించారు.

ఏకప్రోటీను కణశరీరి అయిన ఆది జీవి', వృక్షజాతికో, జంతుజాతికో చెందిన జీవులుగా పరిణతి పొందడానికి ముందు, తనవంటి జీవులను ఉత్పత్తిచేసే ఉద్యమంలో తన శరీరంలో ఉండే కణక్రమమును (Molecular structure) మార్చుకుంటూ, ఆ మారిన వాటినుండి అటు వంటివాటినే పునః సృష్టి చేసుకుంటూ పోవడం జరిగివుండాలి. ఈవిధంగా కాలగతితో మారిపోయే జీవులను, 'మ్యూటేషనులు' అంటారు. కాలమన్నది ఉన్నది అని మనం ఊహించడానికి ఆధారము పరిణామమే.

ఈ పరిణామం ఎల్లా జరుగుతున్నది ? "కేటలిస్టులు" అనే పదార్థములను గురించి ఇది వరకే తెలుసుకున్నాము. రసాయనిక వికృతుల గమనవేగమును అధికం చేసే వస్తువులను "కేటలిస్టులు" అంటారు. పొటాస్సియం క్లోరేటుకు, కొంచెం పొటాస్సియం పెర్మాంగనేటు చేర్చి వేడిచేస్తే, ఆ పొటాస్సియం క్లోరేటు నుండి ఆక్సిజన్ శీఘ్రంగా వస్తుంది. కాని ఈ వికృతిలో పొటాస్సియం పెర్మాంగనేటు పాల్గొనదు; మార్పు చెందదు. ఈ క్రియలో ఇది 'కేటలిస్టు'. శరీరంలో ఉండే ఎంజయములన్నీ ఇటువంటి కేటలిస్టులే.

కొన్ని కేటలిస్టులు తమనుండి తమవంటి కేటలిస్టులను శీఘ్రంగా ఉత్పత్తిచేస్తవి. ఇనప ముక్కను గాలిలో ఉంచితే తుప్పు పడుతుంది. తుప్పు, ఇనుము ఆక్సిజన్‌తో చేరి ఏర్పడ్డ సంయుక్త వస్తువు. ఒకమాటు తుప్పుయేర్పడ్డ తరువాత ఆ తుప్పు ప్రభావంతో మరికొంత తుప్పు ఏర్పడుతూ మొత్తం ఇనుపముక్క కాలక్రమాన తుప్పయిపోతుంది. ఈ వికృతి చాలా శీఘ్రంగానూ జరుగుతుంది.ఆదిజీవుల శరీరంలోవుండే న్యూక్లియో ప్రోటీన్ అనే అతిసంక్లిష్టమయిన రసాయనిక వస్తువు; స్వయం వేగకారి అయిన తుప్పువంటి వస్తువు. అది తననుండి తన వంటి వస్తువును శీఘ్రంగా ఉత్పత్తిచేయగల శక్తికలది. అయితే తుప్పులో జీవశక్తి లేదు. దీనిలో వుంటుంది. అంతే భేదం.

సద్యోరసాయనిక పరిణామ సిద్ధాంతమే నిజమయినదయితే, వైరస్ జాతికి చెందిన సూక్ష్మాతి సూక్ష్మమయిన క్రిమి శరీరంలో, ఒకేఒక ప్రోటీను కణం వుండివుండాలి. అటువంటి క్రిమినుండి కాలక్రమాన ఇతర మ్యూటేషనులు ఏర్పడి జీవకోటి యేర్పడి వుండాలి.

ఒకేఒక ప్రోటీను కణంలో జీవి జీవించగలగడం సాధ్యమయినా, ఇటువంటి జీవులు ఒకదానితో నొకటి కలసి గుమిగూడే గుణం కలవై వుండాలి: ఈ కలయికతో వాటి శరీరములలో యేర్పడిన కొత్తరకం న్యూక్లియో ప్రోటీనులు, కొన్ని రసాయనిక వికృతులను వాటి మాతృ కణములకన్నా సమర్థతతో నిర్వహించగలవై వుంటవి. అయినా ఆ మాతృకణములు తమకు విశిష్టమయిన శక్తిని ప్రదర్శిస్తూనే వుంటవి. ఇల్లా ఒకరకం సూక్ష్మ క్రిమిసృష్ట్యదిలో పార్మాలిహైడ్‌నుండి చక్కెరనూ, మరొకరకం ఎమ్మోనియా వాయువునూ దాని నుండి ప్రోటీను కణమునూ నిర్మించగలిగివుంటే అట్టి క్రిముల కలయికవల్ల ఈ రెండుపనులనూ చేయగల నూతన క్రిమి యేర్పడడం సాధ్యం. ఈవిధంగా ఏకకణ శరీరులనుండి బహుకణ శరీరులు ఏర్పడి వుండాలి. అయినా, ఆది క్రిమిజాతులూ ఆది స్థితిలోనే వుత్పత్తి అవుతూ వుండాలి. అందువల్లనే ఏకకాలంలో వైరస్‌నుంచి మానవుడిదాకా, వ్యాపించి వున్న అసంఖ్యాకజీవకోటిని మనం చూడగలుగుతున్నాము. ఈ శ్రేణినే భారతీయతత్వజ్ఞులు పిపీలికాది బ్రహ్మపర్యంతం వుండే జీవరాసులుగా ఊహించారు. మనం మానవులమట్టుకే తెలుసుకున్నాము. మానవుడినుండి పరిణమించగల అధి మానవులను బ్రహ్మస్వరూపులను విజ్ఞానం ఇంకా ఊహించనే లేదంటే, అటువంటి వారి ఉనికి గుర్తించడమెల్లా సాధ్యమవుతుంది?

ఈవిధంగా ఏకప్రోటీనుకణశరీరులు బహుప్రోటీనుకణశరీరులుగా పరిణమిస్తున్నప్పుడు అందులో కొన్ని కణములు ఎంజయములుగా మారి, ఆది క్రిముల శరీరోపరి భాగములలో వుండే పైపొరను ఏర్పరచి వుండాలి. మరికొన్ని కణములు, నూతన జీవులను ఉత్పత్తిచేసే కణములుగా మారి, వాటి కలయికచేత న్యూక్లియస్, న్యూక్లియోలస్‌లవంటి జీవకణాంతర్గత నిర్మితులుగా మారివుండాలి. వాటి ప్రభావంవల్ల, చక్కెరలు, కొవ్వులు, ప్రోటీను ప్రభేదములు ఏర్పడివుండాలి. ఈవిధమయిన శక్తులుగల జీవులే, రికెట్స్యియా అనేజాతి క్రిములు, వాటినుండివృద్ధి, బేక్టీరియా జాతిక్రిమి.రికెట్స్యియా వరకూచలనశక్తిలేదు.బాక్టీరియాలో చలనశక్తి యేర్పడింది. వాటికి పరిసర ప్రదేశములలో కణములను మింగి తనకు కావలసిన వస్తువులను తయారు చేసుకోగల ఆహార సేకరణ శక్తి ఏర్పడింది. ఆ రసాయనిక వికృతులకు కావలసిన ఆక్సిజనును, పరిసర వస్తువులనుండి పీల్చగల శ్వాసశక్తి ఏర్పడింది. అందులో కొన్ని క్రిములు సూర్యరశ్మి ప్రభావంతో ఆ చెట్ల ఆకులలో కనుపించే ఆకుపచ్చని క్లోరోఫిల్ అనే వస్తువును తయారుచేసుకున్నవి. అవే వృక్షజాతికి మాతృక్రిములు. చలనశక్తి కలిగి, అనేక రకముల వస్తుఖండములను తమ శరీరములలోకి లాగుకొని, జీర్ణించుకో గలిగిన ఆది క్రిములనుండి జంతుకోటి ఆవిర్భవించి ఉండాలి. ఇల్లా ఏక జీవకణశరీరు లయిన "ఎమీబా", "పేరమేసియా" వంటి క్రిములు ఏర్పడి ఉంటవి.

బేక్టీరియాకూ జీవకణజీవికీ ఉండే ప్రధాన భేదం, జీవకణజీవి (Cellular organism) దేహంలో జీవవస్తువు గుజ్జుగానూ, గుజ్జు మధ్య విశిష్టలక్షణములుగల న్యూక్లియస్ గానూ విభజన పొందడం. ఈ న్యూక్లియస్ ప్రమేయం లేకుండా జీవకణమునుండి మరొక జీవకణము పుట్టలేదు. బేక్టీరియా దేహమంతా, న్యూక్లియస్‌లో కనుపించే న్యూక్లియో ప్రోటీనులవంటి వస్తువుతోనే తయారయింది. అంటే ఏ ప్రాణిలోనయినా, శరీర కార్యక్రమమునూ, పునరుత్పత్తినీ సాధించే శక్తిగల వస్తువులు న్యూక్లియో ప్రోటీనులే నన్నమాట. న్యూక్లియస్‌ను చుట్టిఉండే గుజ్జు న్యూక్లియో ప్రోటీనుల ప్రభావమువల్ల ఆకర్షించబడి, మార్పు చెందిన శర్కరలూ, కొవ్వులూ ఇతర ప్రోటీనులూ కలిసి యేర్పడ్డ వస్తువులయిఉంటవి.

కాలక్రమాన, ఈ ఏకజీవకణ శరీరులు కూడా కలిసి, బహుజీవకణశరీరులు కావడంతో కొన్ని విశిష్టధర్మములు కల ధాతువులుగానూ, ఆ ధాతువుల కలయికతో అంగములు గానూ, అంగ

—౬౨ వ పేజీ చూడండి

ఈ వారం సినీ విహారం

మధుమూర్తి

కౌసల్యా ప్రొడక్షన్స్ నిర్మాతలు ఎస్. భావ నారాయణ, బాలకృష్ణ రాజాలు తెలుగు, తమిళ భాషలలో ఇప్పటికి 8 రీళ్లు తయారైన "నువ్వా? నేనా?" చిత్రానికి చెందిన సన్నివేశాల చిత్రీకరణను ఈనెల 14 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకూ దక్షిణ భారతంలోని సుందర ప్రదేశమైన కుర్తాలం, పాపనాశంలలో సాగించటానికి వెళ్లారు. రెండు వందల మంది గల ఈ యూనిట్‌తో కాంతారావు, దేవిక, రాజనాల, కన్నాంబ, రాజశ్రీ, బాలకృష్ణ, పేకేటి శివరామ్, బాలాకుమారి, జూనియర్ ఎ. వి. సుబ్బారావు, విలన్‌గా మారిన మాజీ హీరో సత్యనారాయణ,



"శ్రీ వళ్ళీకల్యాణం"లో పద్మిని.

నాటకాలలోను, పరిషత్తు పోటీ నాటకాలలోనూ ప్రశంసలు, పతకాలూ అందుకుని వెండి తెర రంగంలో కొత్త నటిగా చేరిన రాధాకుమారి ఉన్నారు.

* * *

జయంతి పిక్చర్స్ నిర్మాత పి. ఎస్. రెడ్డి, కె. వి. రెడ్డి దర్శకత్వంతో తయారుచేయనున్న "శ్రీ కృష్ణార్జున యుద్ధం" చిత్రం షూటింగుకు లొకేషన్‌లోనే ప్రారంభోత్సవం చేస్తున్నారు. మార్చి 31, ఏప్రిల్ 1 వ తేదీలలో పింగళి నాగేంద్రరావు రచించిన పాటలకు పెండ్యాల బాణీ కుదర్చగా ఘంటసాల, సుశీలలు పాడగా, వాహినీ స్టూడియో చీఫ్ సౌండ్ ఇంజనీర్ ఎ. కృష్ణన్ రికార్డ్ చేశారు. చిత్ర నిర్మాణానికి ప్రారంభోత్సవం ఈ విధంగా జరిగింది. షూటింగుకు ప్రారంభోత్సవం లొకేషన్‌లో సాగుతోంది. మదరాసు రాష్ట్రంలోని సేలంకు సమీపాన ఉన్న అందమైన జలపాతం గల పూరు హొగినక్కల్‌లో ఈనెల 15 వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు కె. వి. రెడ్డి ఈ చిత్రానికి చెందిన ఒక పాట, కొన్ని రసవత్తర సన్నివేశాల చిత్రీకరణ సాగించడానికి యూనిట్‌తో వెళ్లారు. ఎ. నాగేశ్వరరావు, బి. సరోజాదేవి, ధూళిపాళ సీతారామశాస్త్రి అర్జున, సుభద్ర, గయుడుగా నటించే సన్నివేశాలు మాత్రం ఈ హొగినక్కర్‌లో చిత్రీకరించ బడతాయి.

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ నిర్మాత అనుమోలు సుబ్బారావు తమ తాజా చిత్రానికి కావలసిన ఔట్‌డోర్ సన్నివేశాలకు నూరుపాళ్లు తెలుగు సీమనే ఎన్నుకున్నారు. అది సాంఘిక చిత్రగాధ కనుక ఆంధ్రదేశ నగరాల ఛాయతో తెరకు, తెర గాధకు పూర్తి న్యాయం చేకూర్చడానికి ఆయన నడుం కట్టారు. ఈ నెల 22 నుంచి ఆయన యూనిట్ విశాఖపట్నం, భట్లమ్రులకు వెళ్లి అక్కడ కథ కోరిన సన్నివేశాలకు చలనం, సహజత్వం, దర్శకుడు ప్రత్యగాత్మ అందించనున్నాడు. ఈ యూనిట్‌లోని తారాగణం ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి ఉన్నారు.

ఇంక చలనచిత్ర పాకశాలలోని కార్యక్రమం వివరిస్తాను.



"మంచిమనసులు"లో వాసంతి బి. ఏ.

శత్రువుగా మారిన మిత్రుడు

అది యువతీ యువకులు, ముఖ్యంగా ప్రేమికులు కలుసుకుని, ఒకరి హృదయాలను మరొకరు ఇచ్చి పుచ్చుకోడానికి ప్రోత్సహించే ఏకాంత ప్రదేశం. తోట, పూలచెట్లు, చిన్న కొలను, కొంచెం మెరకగా ఉండే కొండ గుర్తులు. అక్కడ ఆరోజు ఆనంద్ ముందుగా వచ్చి కొలను చెంత కూర్చుని దీర్ఘంగా ఆలోచిస్తుండగా కోమలి వచ్చింది. రాగానే ఆతని ఆందోళనను ఇట్టే గ్రహించింది. ఏమిటాలోచిస్తున్నావు అని కుశల ప్రశ్న వేసింది. ఏమీ లేదన్నాడు ఆనంద్. కాని, ఆమె పూరుకోలేదు.

"నాకు తెలుసు. స్నేహితుల మధ్య వచ్చిన కోపాలు ఇంకా తగ్గలేదు కదూ!" అని ఆమె అనునయంగా అడిగింది.

సినిమా బాలట్

6-4-'62 ఆంధ్ర సచిత్రవారపత్రికలో ఫిలిం బాలట్‌కు సంబంధించిన వివరాలు ప్రచురించాము. కావలసిన 'కార్డు' ఈ సంచికతోనే జతపరచాము. సినిమా అభిమానులందరూ దీనిని నింపి అయిదునయాపైసల స్టాంపు అతికించి మాకు పంపాలని కోరాము. బాలట్‌లో పాల్గొనే వారందరూ ఈవిధంగా 'కార్డు'లు పంపి బాలట్ జయప్రదం చెయ్యమని కోరుతున్నాము.

[అచ్చుపొరపాటువల్ల **'అతికించి' అనేమాట 6-4-'62** సంచికలో పడలేదు. దానికి చింతిస్తున్నాము.]

కేశ శృంగారమునకు
తగిన హేర్ ఆయిల్



టాటావారి హేర్ ఆయిల్స్

మన దేశ వనితలు చిన్నప్పటినుండియే కేశ శృంగార నిమిత్తం శిరోజాలకు నూనె రాసుకొని తల దువ్వుకొనుటలో బాగా తరిఫీదై యుంటారు. హేర్ ఆయిల్‌ను శిరోజాల కుదుళ్లంటా రుద్దుట వల్లనే శిరోజాలు సుందరంగా వుంటాయి. అందుచేతనే పుఱ్ఱెయందుగల సహజ మాన్నెలను హెచ్చించే హేర్ ఆయిల్‌ను శ్రద్ధగా ఎన్నుకోవాలి.

టాటావారి హేర్ ఆయిల్స్‌లో ఆరోగ్యవంతమైన శిరోజాలను హొత్తుగా పెంచే శుద్ధమైన, సులభంగా ఇనికిపోయే పోషక సారములు వున్నవి.

టాటావారి కోకొనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళం గలవి, మూడు సైజులలో లభించు చున్నవి.



సినీవిహారం


"పద్మా ! ప్రతాప్ ఏనాటికైనా మంచి మార్గానికి రాడంటావా ?" అని ఆమెను తన ప్రాణస్నేహితుడు, ఇప్పుడు శత్రువుగా మారిన వాడి గురించి చింతిస్తూ అడిగాడు.

"కాస్త ఓపిక పట్టాలి. ఎంత చెడ్డవాడైనా తన తప్పు తెలుసుకున్నతరువాత తప్పకుండా పశ్చాత్తాప పడతాడు" అని చిన్నపిల్ల అయినా పద్మ అతనిని ప్రియురాలిగా ఓదార్చ గలిగింది. అతను ఆమె మాటకు సంతోషించాడు.


ఒక ఏపిల్ పండు (సీమరేగిపండు) ను ఆమె అతని నోటి దగ్గరకు అందిస్తూ "ఇదిగో ! నీకోసం తెచ్చాను తినుకో !" అని కోరింది.

"వద్దు పద్మా వద్దు ! ఈరోజు శుక్రవారం. ప్రతాప్ నేనూ కలిసి భోంచేసే రోజు. అతను ప్రక్కన లేకుండా పచ్చి మంచినీళ్ళు కూడా ముట్టనని ఒట్టు పెట్టుకున్నాను" అని స్నేహ

—51వ పేజీ చూడండి



ప్రసాద్ ఆర్ట్‌పిక్చర్స్‌వారి నూతన చిత్ర ప్రారంభోత్సవంలో దర్శకుడు ప్రత్యగాత్మ, నాగేశ్వరరావు, కృష్ణకుమారి.



"మంచిమనసులు"లో సావిత్రి, నాగేశ్వరరావు.

[illegible]


చిదంబరం మీకు తెలిసే ఉండవచ్చు. ఎప్పుడూ బస్సుస్టాండుల దగ్గర, రైలుస్టేషనులోనూ కనబడుతూ ఉంటాడు. ఆడవాళ్ళంటే, అందులో అందమైనవాళ్ళంటే అతనికి అడ్డమైన అభిమానం .... అందుకని బస్సుల్లో ఎక్కేవాళ్ళనీ, దిగేవాళ్ళనీ చూసి అందులో ఒకర్ని ఎన్నుకుని ఆ అమ్మాయి యింట్లోకో, ఆఫీసులోకో పోయేదాకా అనుసరించి, దిగవిడిచి వస్తాడు. వాడిని గురించి మీకేమైనా చెడు అభిప్రాయా లుంటే వాటన్నిటినీ అవతల పారేస్తే మంచిది. వాడంత మంచివాడు మళ్ళా కావాలంటే వాడి దగ్గరకే రావాలి.


వాడికేం పెళ్ళి, పెటాకులు లేవనుకుంటారేమో ? నిక్షేపంలా పెళ్ళి చేసుకున్నాడు. యథాశక్తి నలుగురు సంతానాన్ని పొందాడు. ఉద్యోగం పురుషలక్షణం కానక్కరలేదని రుజూ గూడా చేశాడు. ఎప్పుడూ ఉద్యోగం చేసిగాని, ప్రయత్నం చేసిగాని ఎరగడు. నాకు స్నేహితుడని చెప్పటం కాదు గాని అతనిది దాగని హృదయం. ఆ విషయం తెలియటానికి చొక్కాకి గుండీలు పెట్టుకోడు. అతనికి దూరదృష్టి గూడా ఉంది. అందుకనే కళ్ళజోడు పెట్టుకుంటాడు. అతని ముందు ఒక విషయంలో ఆడవాళ్ళు గూడా పనికిరారు. నోట్లో నువ్వుగింజ నానదు. ఏదన్నా విషయం తెలిసిందంటే ఎవరికన్నా చెప్పేదాకా తన్నుకుపోతాడు. నోట్లో నువ్వుగింజ ఉన్న ట్లుంటుంది.

ఉద్యోగం చెయ్యకపోయినా ఏ ఆఫీసులో ఎంతమంది ఆడవాళ్ళు ఏయే రకాల పనులు చేస్తున్నారో చెప్పమంటే ఒక క్షణం — అర్థరాత్రి నిద్ర లేవగొట్టి అడిగినా ఠక్కుమని చెప్పేస్తాడు. అతనికి తెలియని ఆడవాళ్ళు లేరు.

ఒకసారి అతను పోతుంటే చెట్టుకింద నిలబడ్డ ఇద్దరు ఆడవాళ్ళు మాటలు ఆపేశారు. 'వీరేనా చిదంబరంగా రంటే' అంటూ అడిగింది. అందులో ఒకతె. చిదంబరం ముఖం మళ్ళించి నోరు కొద్దిగా తెరిచి చిరునవ్వు ఒలకబోసుకున్నాడు.

పెళ్ళిళ్ళ అయితే ఇతన్ని పిలవకుండా పిల్లేదు. వచ్చాడంటే పదిమంది పని చేస్తాడు. అంత పెళ్ళి పందిరిలోనూ చిదంబరంగారి కోసం చూడాలంటే రెండే రెండు స్థలాలు. ఒకటి, అందమైన ఆడవాళ్ళున్నచోటు. రెండు, వంటిల్లు—వంట చేసే చోట్ల ఆడవాళ్ళుండటం, 'మీ రూరుకోండి .... నేను చేస్తాను ....' అని చొరవ చేసుకుని చేతిలో వస్తువు అందుకునే వీలుంటుంది, అది ఒక సరదా.





ఒకరోజు ఆఫీసులో ఫైళ్ళు తిరగేద్దామా, బోర్లేద్దామా అని ఆలోచనలో పడబోయే లోపుగా చిదంబరం ఫిరంగి గుండులా వచ్చి పడ్డాడు. పొద్దున్నే వచ్చాడంటే పెద్ద విశేషమే ఉండాలి. నా పక్కగా స్టూలు లాక్కుని కూర్చున్నాడు.

'ఈ సంగతి మీకు తెలిసిందా .... ?!' అన్నాడు.

'ఏ సంగతి ....'

"అదే .... గోపాలాన్ని పొడిచి చంపారుట ...."

'ఏ గోపాలం .... ?' అదిరిపోయాము. మా అందరికీ తెలిసిన గోపాలం ఒకడే ఉన్నాడు. అయినా వెంటనే నమ్మలేక అడిగాము.

'మనవాడేరా లతాంగి తాలూకు మనిషి .... '

చిదంబరం పెదిమలు కొద్దిగా నవ్వుతున్నాయి. ఆ సందర్భంలో నవ్వుకు ఔచిత్యం కనుపించలేదు. అతని తీరే అంత.

'ఎవరూ .... ఏం జరిగింది .... ఎప్పుడు ...' మా చుట్టూ అప్పుడే అయిదుగురు చేరారు.

లతాంగి వెంటనే గుర్తుకు వచ్చింది.

ఆమె దగ్గరకు వచ్చినవాళ్ళంతా గడ్డిపోచల్లా మాడిపోతారు. సన్నగా, చువ్వలాగా ఉంటుంది.

'కంఠీరవ మధ్య సర్వం ....' అనీ, 'కంఠీరవ సర్వము' అని నామాంతరాలు గూడా ఆమెను గురించి ప్రచారంలోకి వచ్చాయి. ఆ అమ్మాయి కళ్ళే ప్రమాదకరంగా ఉంటాయి. ఆ చూపుల వలలో పడకుండా తిరగాలే గాని, లేకపోతే అందులో నుంచి బయటపడటం కష్టం. గుండ్రంగా, చక్రాల్లాగా, తెల్లటి తెలుపు, సన్నగా పుల్లలాగా కాశ్మీరు శిల్కు చీరెలో కదిలి వస్తుంటే విద్యుల్లత అడుగులు వేస్తున్నట్లు, అదీ తమ గుండెల్లో అడుగిడుతున్నట్లే ఉంటుంది. ఆ తాకిడికి ఎన్ని గుండెలనో రిపేరు చేయవలసి వచ్చింది. గాలి వస్తే కొట్టుకుపోయి ఆకాశం మబ్బుల్లో ఒక మెరుపుతీగెలాగా నిలిచిపోతుందేమో అనిపిస్తుంది. అయితే అటువంటి ప్రమాదమేమీ జరుగలేదంటే అంత పెద్ద గాలి రాకపోవటం గూడా కొంతవరకు కారణం.

చిదంబరం జేబులో నుంచి సిగరెట్టు పెట్టె తీసి అందులో ఒకటే ఉంటే దాన్ని పెదిమల మధ్య బిగించి పెట్టె అవతల పారేసి జేబులో నిప్పెట్టె కోసం వెతుకుతున్నాడు. మా బృందంలో ఒకడు పుల్ల వెలిగించి యిచ్చి 'పొడిచి చంపే టంతవరకు ఎలా వచ్చింది ?' అని అడిగాడు.

ముందర అక్కడికి పోయి చూసివద్దామన్న

47—వ పేజీ చూడండి



వనితా వాణి

విశ్రాంతి

"విశ్రాంతి"ని గురించి విశాఖగారు వ్రాసిన వ్యాసం చదువుతుంటే విసుగు పుట్టింది. ఆరోగ్య మాత్రాందృష్ట్యా విశ్రాంతి అవసరమే అయినప్పటికీ అది అధికమైతే సోమరితనానికి ప్రథమ సోపానమై, కూర్చుంటుంది! పరిమితంగావుంటే ఫలితాన్నిస్తుంది

గుమ్మడవు రమాదేవి (రామచంద్రపురం)

*　　*　　*

మా ప్రక్కింటావిడకు ఒకసారి జ్వరం వచ్చింది. జ్వరంతో కూడ చాకిరీ చేస్తే ఆమె భర్త ఒక్కవాడైన పాపం అని అనలేదు. ఇంక పైగా ఆడవాళ్ళు చేసేదేముంది, వండటమేగా అని వాదిస్తూ ఉంటారు. పాపం. ఆమెకు ఎంత బాధ కలిగి ఉండాలి. ఇటువంటి భర్తలతో కాపురం చెయ్యడం చాలా కష్టం.

బి. జిజియాబాయి (హైదరాబాదు)

*　　*　　*

కొంతమంది మగవారికి ఎప్పుడూ తామే సినిమాకి వెళ్ళాలి, షికార్లకి వెళ్ళాలన్న మాటేకాని, పాపం భార్య రోజంతా కష్టపడి ఉంటుంది, కనీసం వారానికి ఒక్కసారైన, ఎద్దైనా సినిమాకో, షికారుకో తీసుకొని వెళదామని ఉండదు.

చక్రవర్తుల విజయలక్ష్మి (నర్సీపట్నం)

*　　*　　*

"అన్ని వర్గాలవారు వారానికొకసారి విశ్రాంతి తీసికొంటున్నారు. కాని స్త్రీలకు మాత్రము ఇంటి పనులనుంచి విశ్రాంతి దొరకటములేదు. ప్రతి మగవారు తమ—తమ ఇండ్లలోనివారికి వారాని కొకసారి విశ్రాంతి ఇస్తే బాగుంటుంది" అని వారు వ్రాసినారు. కాని, ఇది ఆచరణలో సాధ్యమా? అని పిస్తుంది. చాలీ—చాలని వేతనాలతోను, ఆదాయాలతోను గడిచే మన సంసారములస్థితి వారాని కొకసారి హోటలునుండి తెప్పించుకుతింటే నానాటికి పరిస్థితి తీసికట్టు, నాగంభొట్లుగా తయారు అవుతుంది. విశాఖగారు చెప్పినట్లుగా ధనవంతుల ఇండ్లలో మాత్రం సాధ్యం కావచ్చు. ధనవంతుల ఇండ్లలో ఉన్న స్త్రీలు ఎంతమంది పని చేస్తుంటారు? వాళ్ళకు విశ్రాంతి అనే సమస్యే ఉండదు. ఎక్కడికైనా, ఎప్పుడైనా వెళ్ళడానికి వాళ్ళకు అవకాశాలు కలుగుతాయి.

మన సమాజముయొక్క ఆర్థిక పరిస్థితులు మెరుగు కానిదే విశాఖగారు కోరిన విధముగా సౌకర్యములు కలుగుట అసంభవమనుకుంటాను. ఒకరోజు సినిమాకివెళ్ళి, విహారానికి వెళ్ళినంత మాత్రమున సంతోషము కలుగదు. తమ—తమ పనులు చేసుకొంటూనే సరదాగా జీవితం గడుపుకొనే సంసారాలను చూస్తే ముచ్చటనిపిస్తుంది.

ఎస్. స్వరాజ్యం (సిద్ధిపేట.)

పెళ్ళి అయితే

నాబోటి చదువుకొంటున్న (ప్రస్తుతం) అమ్మాయిలకు ఎంతవరకు చదవాలా అన్న ప్రశ్న పోయింది. ఇప్పటిదాకా యింటిపని చూడకుండా తిరిగిన నాకు ఈ వ్యాసం చాల ఉపయోగపడుతున్నది. లోకంతీరు తెలుసుకొని, హాయిగా చదవగల్గినంతవరకు చదువుకొని, భర్తతో, సాదువుగా చల్లగా ఉండాలనే నా కోరిక. నాలాంటి విద్యార్థినులకు ఈ వ్యాసం చాల ఉపయోగపడుతున్నదంటే అందులో అతిశయోక్తి ఏమున్నది!

పి. సౌజన్యవతి (విస్సన్నపేట)

*　　*　　*

నాకు తెలిసిన ఒకావిడ వున్నది. ఆమె పెద్ద చదువేమీ చదువలేదు. కాని ఒక పనైనా చేతకాదు. ఒక చదువుకొన్నవారినే వేలుఎత్తిచూపుట న్యాయము కాదు.

ఎం. సుజాతా రామిరెడ్డి (కావలి)

*　　*　　*

ఆడపడచులతో సంసారం

వ్యాసం చదివిన తరువాత నా అనుభవాలు కూడా ఒక్కొక్కటే గుర్తుకు వచ్చినవి. ఆడపడుచులను పెట్టిగాని, చేసిగాని, మెప్పించలేము. "ఇంకా ఇవి తక్కువ అయ్యాయి, అవి తక్కువయ్యాయి" అని అంటూనే వుంటారు.

ఎం. ఎస్. విశాలాక్షి (ఏలూరు)

*　　*　　*

పుట్టిల్లుకదా అని అంత అహంభావం కూడదు. తాము పుట్టినట్టునుంచి తిరిగి అత్తగారి యింటికి వెళ్లేటప్పుడు తమ ఆడపడుచులు తమను ఎన్నెన్ని మాటలు అంటారో అవన్నీ మర్చిపోయి కూడా యిక్కడ అధికారం చెలాయిస్తారు. తామూ ఓ యింటి కోడళ్ళమనే జ్ఞాపకం వారికిరాదు. అలా జ్ఞాపకంవచ్చి సర్దుకుపోయినట్లయితే ఉమ్మడి కుటుంబం అంతమంచిది ఇంకొకటి వుండదు అని అనుకుంటున్నాను. అందుకు నేను వారితో ఏకీభవిస్తున్నాను.

కరుణాకరం వెంకట సీతలక్ష్మి (హిమ్‌గిర్‌స్టేషన్)

*　　*　　*

కాలం ఎంతమారినా 'అత్తగారు', 'ఆడపడుచు' అన్న అధికారం రాగానే దాని ప్రభావం కోడళ్ళపై అవకాశాన్నిబట్టి కొద్దో, గొప్పో ప్రసారమవుతూనే ఉంటుంది. పోతే, పూర్వకాలానికీ, ఇప్పటికీ తేడా ఏమిటంటే, పురాతనంవాళ్ళు మోటుగా తిట్టేవారు. ఇప్పటివాళ్ళు కొత్త సంస్కారులు కాబట్టి నేర్పుగా అంటిస్తారు. పూర్వకాలంలో కోడళ్ళను ఎవరు, ఎక్కువగా బాధపెడ్తే అంత గొప్పవారుగా చలామణీ అయేవారు. ఈనాడు, చదువుతున్న పత్రికలవల్లనైతేనేమి, చూస్తున్న సినిమాలవల్లనైతేనేమి, కొడుకు, కోడలు చదువుకున్నవాళ్ళయితేనేమి ఆ ప్రభావం మితంగా ఉంటోంది. అంతే, ఆ పదవీ స్వీకారం చేస్తే మనమూ, మారిపోతామేమో!

కె. వి. రమణీకృష్ణమూర్తి (తాళ్ళూరు)

*　　*　　*

కేవలం ఆడపడుచులని తిట్టిపోయటం, వదినలను సమర్థించడం, ఆడపడుచులనే వ్రేలెత్తి చూపడం వదినల తప్పులు దాచడం, ఏమీ బాగా లేదు.

కుమారి పి. వి. రమణ, సీతారామలక్ష్మి (రాజమండ్రి)

*　　*　　*

ఆడపడుచులతో సంసారం గురించి కళగారు వ్రాసిన వ్యాసం చదువుతుంటే అనుభవము ఉన్నవారిలాగ కనుపిస్తున్నారు.

వి. మూర్తిసీత (బాపట్ల

*　　*　　*

ఇంకో రకము ఆడపడుచులు కూడ ఉన్నారు. వారెలాంటివారంటారా? వారినుండి అన్నదమ్ములకు కూడ విరోధాలు వస్తవి. సమిష్టి కుటుంబాలలో ఇద్దరు, ముగ్గురు కోడళ్లుంటారు. ఇక, ఆ ఇంటిలో ఆడపడుచుకు ఏదో ఒక కోడలిమీద కోపముంటే దానిమీదలేనిపోని చిలవలు పలవలు కలిపి తల్లికి,అన్నదమ్ములకు చెప్పి, వారి అన్యోన్యతను పాడుచేస్తారు. దానితో రాద్ధాంతాలూ వేరు కావడమును. ఇలా వ్రాశానని నా ఆడపడుచు అలా అనుకొనేవారు! నా ఆడపడుచు చాల మంచిది. నన్ను తల్లిలాగ చూచుకొంటుంది. ఎంతో అన్యోన్యంగా ఉంటాము మేము. అది నా అదృష్టమనుకోండి. ఎలా అయినా ఈ ఆడపడుచులు సర్దుకుపోతే మన ఇళ్ళు కళకళలాడుతు ఉంటాయి, అని నా ఉద్దేశము.

మాదిరెడ్డి లక్ష్మి (ప్రత్తిపాడు)

*　　*　　*

సామాన్యంగా మనవాళ్ళు వివాహమునకు ముందే ఆ రాబోయే పెండ్లికుమారునివైపు అత్తగారు బ్రతికి వున్నారా! ఆడబిడ్డలున్నారా అని విచారిస్తారు. వీరి అభిప్రాయంలో వాళ్ళు గయ్యాళివారని ఒకరకమైన ద్వేషం కూర్చుకుంటారు.

సాధారణంగా, మన పెండ్లిండ్లు 14 కి 15 సంవత్సరాలకే జరిగి కాపురానికిపోవటం జరుగుతుంది. ఇంత చిన్నవయస్సులో మనసు ఆలోచించే శక్తి తక్కువ. అయినా సంసారం ఈదటం జరగాలంటే, చాల అనుభవంగాను ఉండాలంటారు. అత్త, ఆడబిడ్డలుగల యింటికివచ్చే ప్రతి కోడలుకు ముందుగా వాళ్ళంటే ద్వేషభావన మనస్సులో వుంటుంది. ఎందుకంటే వాళ్ళకు తెలియకపోయినా, లోకంలోవాళ్ళు అలాంటి మాటలు వినటం జరుగుతుంటుంది. ఈ స్థితిలో కాపురానికివచ్చే ప్రతి స్త్రీకి (అంటే ఎక్కువ మందికి) అత్తగారుగాని, ఆ యింటిలోని ఆడబిడ్డలుగాని ఏదైనా పనులు చెప్పితే దాసిరంపాన పెట్టుతున్నట్లు అనుకుంటారు.

చాలా సంసారాల్లో అత్తగారు ఆడబిడ్డలకు ఆస్తి చాలా దాటుగా పెడుతుందనే అభిప్రాయం వుంటుంది. ఇదే ఒకవిధమైన ఈర్ష్య పెరిగి వుంటుంది. ఎక్కువమంది, కాపురానికి వచ్చిన మొదటి నుంచి ఆ యింటిలో తన మాట చెల్లాలి అనే పట్టుదలతో ఉంటారు.

ఏదైనా యితరులకోసం త్యాగం చెయ్యగలిగిన వారే, మనకు ఇతరులనుంచి ఆదరణ, ఆత్మీయత లభిస్తాయి. అంతేగాని, స్వార్థం చేసు మానుకో కోరు అనుకుంటే ఇతరులనుంచి వచ్చే ఫలితం గూడా అలానే వుంటుంది.

కాబట్టి మన "వనితావాణి" ద్వారా చెప్పేది ఏమంటే మొదలో ముఖ్యంగా, క్రొత్తగా కాపురానికి పోయే ప్రతి స్త్రీలోను సహనం ఉండడం చాల అవసరం. ఇది సామాన్యంగా అక్క చెల్లెండ్రు, అన్న దమ్ములున్నుండే యింటినుంచి వచ్చిన స్త్రీకి ఎక్కువగా ఉంటుంది. మనం మనందరికోంటం సహనభావం కలిగివుంటే, ఎలాంటి అత్తగారైనా, సోదరీమణులు ప్రాణాంత గయ్యాళిగా వుండరని నా అభిప్రాయం.

ఒక సోదరి (విజయవాడ)

* * *

పిచరికివారు సర్దుకుపోతే ఉమ్మడికుటుంబాలు పరవాలేదు. లేకపోతే చాల కష్టం. దూరముగా ఉంటే ప్రేమగా ఉంటారన్నారు. అది నిజమే. అత్త, ఆడ బిడ్డలదాక అవసరములేదు. అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ల విషయంలో కూడ ఈ మాట నిజము. దగ్గరగా ఉన్నప్పుడు వారి మాట లెక్కచేయనివారు దరువుకుంటూ, సెలవులకు వచ్చినవారిని గౌరవిస్తారు.

కుమారి రంగనాయకి (నరసాపురం)

* * *

అత్తకొంపలూ—అగచాట్లూ

మాంజాల భారతిగారు అత్తకొంపల్లో ఉండే కష్టాలను గురించి వ్రాశారు. కాని లాభాలను గురించి వ్రాయలేదు. కొందరు చాలని పద్ధతుల అని పుట్టి కొత్తల్లో కాపురానికి కష్టపెంచేసి గొడవలింతా ఎక్కువచేస్తుంటారు. అదే అత్త ఇళ్ళు అయితే ఇంటి వాళ్ళు కయ్యానికి వస్తారు. కాబట్టి, గొడవలు పడుచేసే వాళ్ళకి అత్త ఇళ్ళే నయం అని నా అభిప్రాయం.

గుండాపురపు చాలా త్రిపురసుందరి (హైదరాబాదు)

* * *

అత్తకొంపలు—అగచాట్లు మీద వ్రాసిన కె. లక్ష్మి మాల (సోంపేట) చెప్పిన మాట చాలా ఆనందదాయకము. అత్త యిళ్ళు స్వంతయిళ్ళలా నాటుకోవాలంటే సోంపేట వంటి పల్లెటూళ్లలో సాధ్యం కాని విజయవాడ, విశాఖపట్నంవంటి పెద్ద పట్నములో మాట ఏమిటి?

కె. మంగతాయారు (కాకినాడ)

* * *

"అత్తకొంపలూ, అగచాట్లూ" అన్న వ్యాసం చాలా బాగుంది. ఈ వ్యాసం చదివి అయినా అలాంటి ఇంటివాళ్ళు మారుతారని ఆశిస్తున్నాను. ఈ వ్యాసం చక్కగా వ్రాసిన భారతిగారికి నా ధన్యవాదములు.

శారద (భీమవరం)

* * *

అత్తకొంపలు — అగచాట్లు వ్యాసం బాగానే ఉంది. కాని కొన్నిసంఘటనలను వాస్తవానికి విరుద్ధంగా వ్రాసారు. ఇల్లుగలవారు అత్త కుండేవారిని హద్దుమీరి తమ అధికార ముక్కుట్లు ప్రవర్తించటం కూడ చాలా తప్పు, నిజము. కొందరు ఇల్లు గలవాళ్ళు తమ యింటిలో ఉన్నవాళ్లు బంధువులనబో ఆదరించకపోవడం చాలాచోట్ల చూస్తున్నాము. అత్త కుండేవారి అగచాట్లు ఇంకా చాలా ఉన్నవి. మేమూ అత్త ఇండ్లలో అగచాట్లు పడినవారమే. అత్తగారు కోడలిని మందలించినట్లుంటుంది పిల్ల ప్రవర్తన.

ఆర్. రమామణి (అలహాబాదు)

* * *

ఈమధ్య మేము ఒక క్రొత్త బాడుగ ఇంటిలో చేరినాము. ఆ ఇల్లుగల ఆమె కొంచము గయ్యాళి. నాకు క్రొత్తవారితో మాట్లాడుటకు బెంకుగా ఉంటుంది. అందువల్ల వెళ్ళగానే ఆమెతో మాట్లాడలేదని మా అత్తగారితో మీ కోడలు పెంకారింత అహంభావం అని గర్వమా ఏమో? నాతో మాట్లాడలేదు అని అన్నదట. ఆ సంగతి వచ్చి నాతో మా అత్తగారు చెప్పారు. నాకు చాలా కష్టము వేసినది.

ఎ. ఎస్. వల్లికుమారి (హైదరాబాదు)

వంటలు

కాలీఫ్లవర్ పచ్చడి

కావలసిన వస్తువులు

కాలీఫ్లవర్	—	8 పలాలు
పచ్చిమిరపకాయలు	—	2-3
పెరుగు	—	¾ కప్పు
ఉప్పు	—	1 చెంచా
ఆవాలు	—	½ చెంచా
నూనె	—	1 చెంచా

కాలీఫ్లవర్ మెత్తబడే వరకు ఉడకనిచ్చి పెరుగులో నాన వెయ్యాలి. తరిగినపిదప ఉప్పు కలిపి పైన చెప్పిన కొలతకి ఆవాలతో 'పోపు' (తిరగమోత) వెయ్యాలి.

బి. సరస్వతి.

రచయిత్రులకు విజ్ఞప్తి

మద్రాసు ఆంధ్రమహిళాసభ వారు వచ్చే సెలలో జరుపుకునే రజతోత్సవాలలో మహిళల సాహిత్య సేవ ప్రదర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఉత్సవాలలో శ్రీయుతులు స్త్రైహూ, రాధాకృష్ణన్‌లు పాల్గొంటారు.

రచయిత్రులు తమ పుస్తకాలను ఆంధ్రమహిళాసభ రజతోత్సవ సంఘం, 12-ఎ వారెన్ రోడ్, మద్రాసు-4 కు పంపవచ్చు.

వ ని త లూ - వ స్త్రా లూ

డి. కా మే శ్వ రి

ఈ రోజుల్లో ఎన్నెన్నిరకాల చీరలు వస్తున్నాయో, అంతకుమించి స్త్రీలకి బట్టలమీద మోజు విపరీతంగా పెరిగిపోతూంది.

ప్రతి స్త్రీకి ఈ రోజుల్లో నగలమీద మోజు పోయిందనే చెప్పవచ్చు. ఉన్నవారు, లేనివారు అందరూ బట్టలకే విపరీతంగా ఖర్చుచేస్తున్నారు. కాని కొంతమంది ఆ పెట్టిన డబ్బు సరిగా ఖర్చు పెట్టరు. కంటికి కనిపించిందల్లా కొనకుండా, ఎవరో కట్టుకుంటే బావుందని అన్నీ కొనకుండా, మన తాహతునిబట్టి, ఏ వేళలప్పుడు కట్టుకుందికి ఉపయోగిస్తాయో ఆలోచించి కొనుక్కోవాలి. ఉదా:— వంటవేళ, పనివేళ వాయిల్స్, వల్పటి చీరలు ఆగుతాయా? పనివేళ కట్టుకుందికి గుంటూరు, కందుకూరు నేతచీరలు ఎనభై నెంబరువి మొదలయినవి ఏం పనికొస్తాయి? అవి అయితే రోజు తడుపుకి, పాడుపుకి ఆగి, ఒక ఏడాది పైన మన్నుతాయి. అలాంటివి ఒక నాలుగు కొంటే సరిపోతుంది. తర్వాత సాయంత్రం పని ముగిసింతర్వాత కట్టుకోవడానికి వీలుగా, మిల్లుచీరలు, లేక వాయిల్స్ ఉపయోగించవచ్చు. ఇప్పుడు వాయిల్‌లు, ఇంకా రకరకాల బార్డర్లతోటి మంచి మంచి డిజైన్లు వస్తున్నవి. పదిహేను రూపాయలకు దొరుకుతాయి. వాటి బార్డరుకి సరిపోయే రంగులలో జాకట్టుగుడ్డలు వస్తున్నాయి. అలాంటివి సాయంత్రం కట్టుకుంటే అట్టే మాయవు కనక, తరుచు తడపనక్కరలేదు. అంచేత రంగులు పోవు.

ఇంక బైటికి వెళ్ళేటప్పుడు కట్టుకోడానికి వీలుగా కంచి, ధర్మవరం, వెంకటగిరి, హేండులూమ్స్‌లో రక రకాల చీరలు వస్తున్నవి. ఈ రోజులలో జార్జెట్లు, క్రేపులు ఫేషన్ పూర్తిగా పోయిందనే చెప్పవచ్చు. కంచి పట్టులో ఏభై రూపాయల నుంచి దొరుకుతున్నాయి. ఈ పట్టు మెత్తగాఉండి, తడిపినా బాగా మన్నుతుంది. వీటిల్లో విలువుగడి చీరలు, గళ్ళచీరలు ఫేన్సీగా బాగుంటాయి. మనం జాకట్టుగుడ్డలకి చింపించే పట్టుగుడ్డలే ఇప్పుడు చీరలుగా వాడుతున్నారు. ఆ గుడ్డ చీర పన్నాలోవుండి, మనకు ఎన్ని గజాలు కావాలో చింపించుకుని, అయిదు రూపాయలు ఇస్తే కొట్టువాడే బార్డరుకి పోగులు తీసి ముళ్ళుకట్టి ఇస్తాడు. చీరలు నిరాడంబరంగా వుండి, బజారుకి, సినిమాకి, ఎవరింటికైనా వెళ్ళినప్పుడు కట్టుకోడానికి చాలా బావుంటాయి. గీతలువున్న చీరలు అరవై, అరవై అయిదు రూపాయలలోపలవుండి, ఫేన్సీగా వుంటాయి. వాటికి సరిపోయే జాకట్టుగుడ్డలు కూడ కంచిపట్టులోనే దొరుకుతాయి. గజం తొమ్మిది రూపాయలు వుంటుంది. రూ. 90—100 పెడితే జరీవున్న పట్టుచీరలు వస్తాయి. అలాంటివి పెళ్ళిళ్ళు, పేరంటాలు అయినప్పుడు వాడవచ్చు.

వెంకటగిరి చీరలలో కూడ పన్నెండునుంచి అరవై రూపాయల ధరలకు దొరుకుతాయి జరీనిబట్టి. కాని రు 12 చీరలు చూడడానికి బాగున్నా తడిపే సరికి జారు పడడం, పొడుగు చాలకపోవడం, జరీ మాడడం అవుతాయి. పాతిక పెడితే మంచి జరీవి వస్తాయిగాని, అవయినా రోజూ తడిపితే ఆగవు. అప్పు డప్పుడు ఒక గంటా, రెండు గంటలు కట్టుకుని విప్పేస్తే, అలా మూడు, నాలుగుసార్లు కట్టుకున్నాక సబ్బుతో ఉతికితే బాగుంటాయి. ఇవికాక బెనారస్, కాశ్మీరుసిల్కు, హేండులూమ్స్‌లో రక రకాల చీరలు వస్తున్నాయి. మన డబ్బునిబట్టి ఎన్ని అయినా కొనుక్కోవచ్చు.

ఇంక చీరల సంగతి అయింది. ఎలాంటివారు, ఎప్పుడు ఎలాటివి కట్టుకుంటే బావుంటుందో చూద్దాం. కాలేజికి వెళ్ళే పిల్లలు సిల్కులు కడితే ఎబ్బెట్టుగా వుంటుంది. వారు వాయిల్స్, మిల్లుచీరలు, హేండులూమ్స్ కట్టుకుంటే మగపిల్లల ఆక్షేపణలకి గురి కానక్కరలేదు. ఉద్యోగాలు చేసే స్త్రీలుకూడా ఇవి, ఇంకా వెంకటగిరి, పట్టులో జరీలేకుండా సింపిల్‌గా వున్నవి కట్టుకుంటే అట్టే ఆడంబరంగా వుండదు.

ఆమధ్య ఒకావిడని చూశాను. సుమారు ఏభై అయిదు సంవత్సరాలు వుంటుంది. చాలాగావుండి, జుట్టు మూడు వంతులు తెల్లపడింది. ఆవిడ 'పేటెక్ వరికల్లే', జార్జెట్టు చీర, తింగుముడి వేసింది. ఆవిడ తనకు ఎంతో బాగుందనుకోవచ్చుగాని, చూసేవారికి ఎంత ఎబ్బెట్టుగావుందో తెలుసుకోలేదు. అలా వయసు మళ్ళినవారు కంచో, ధర్మవరమో పట్టుచీర కట్టుకుంటే ఎంత మర్యాదగా వుంటుంది. కాశ్మీ కాపురపు వారు అయితే కాశ్మీరు సిల్కు కట్టుకున్నా బాగానే వుంటుంది. ఉత్తరహిందూస్థానంలో అయితే అంతా చిన్న, పెద్ద జార్జెట్టులు, నైలానులు, జాకెట్టు చేతులు 'లోనెక్' చేతులు వాడినా, అక్కడ అలవాటు గనక ఎవరూ విపరీతంగా చూడరు. అదే దక్షిణ హిందూదేశంలో అయితే అంతా వింతగా చూస్తారు. చెప్పుకోవాలంటే మనలో తమిళులని చూడండి. ఎంత పెద్ద ఉద్యోగస్థుల భార్యలు, బి.ఏ.లు, ఎం. ఏ. లు చదివినవారుకూడ పట్టుచీర కట్టుకుని, తెల్ల కోజా వేసికొని ఎంత సింపుల్‌గా వుంటారో. అంచేత వయస్సునిబట్టి, చాపు, వస్త్రం, సమయానిబట్టి మనం బట్టలు కట్టుకోవడం నేర్చుకోవాలి. అలా అయితే కొనుక్కున్న బట్టలకి, మనకు కూడ రాణింపు వుంటుంది. ★



"అవును కానీ నువ్వు ఇంతడబ్బు ఎలా కూడబెట్టగలిగావ్ అమ్మడూ ?"

"ఆ ఏముంది, అప్పుడప్పుడు మా ఆయన్ని పుట్టింటికి వెళ్ళిపోతానని బెదిరించేదాన్ని. ఆయన వెంటనే "తొందరగా వెళ్ళు" అంటూ రైలు ఖర్చులకి డబ్బిచ్చేవారు. డబ్బు తీసుకోగానే ప్రయాణం మానేసేదాన్ని."

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి


సావిత్రి సౌందర్య రహస్యం...

'లక్స్ వల్ల నా చర్మసౌందర్యం అతి మనోహరం!'



'రంగులు ఎంతో సుందరం-సబ్బు ఎంతో కోమలం!' అన్నది సావిత్రి

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి — LTS 109-X52 TL



ధన్యుడు

చెల్లింపకయే సుంకంబులు పురపాలక
సంఘాలకు, సైకిలెక్కి చక్కగబోవన్
సుంకం బడిగెదరను భీతిని పుర
గొందులబడి పోవువాడు ధన్యుడు సుమతీ!

జి.యస్.యస్. మూర్తి (ఇందుకూరుపేట)

* * *

నగ్నసత్యం

పంచిరూకల జీతపు
టోంభా తరగతికి జేరు ఉద్యోగైనన్
ఎంచంగ కాఫీడబ్బుల
లంచమ్మును వీడునటర-లంబోదరుడా!

రేటుకడ సున్న వానికి
మూటిగ నొక బేడనిచ్చి చొరవగ దూరా*
సైటున ఆటే ఫిలుమును
రైటుగ గాంచంగబోదువు-లంబోదరుడా!

ఎండాకులాగ ఎండుచు
తిండానికి నోచుకోని భిక్షుకుడైనన్
నిండైన చిన్నదానికి
లండన్‌దొర ప్రేమజూపు-లంబోదరుడా!

సత్యం చాటి చెప్పేటప్పుడు దుష్టసంధులు వాడినా ఆక్షేపణ లేదురా భక్తా!" అన్నారుస్వామి లంబోదరులవారు... ...

శ్రీవి రామమోహనశాస్త్రి (దొండపాడు)

* * *

విసురవేమా!

కోట కాటికల్లు తవ్వేడైనను చాలు
కడివెడైననేమి పట్టి పిండిపాలు
ఘూటు దాటుచుట్టు ఒక్కటైనను చాలు
దురభ్యాసరామ, విసురవేమా!

ఎం. రామస్వామి (ఏలూరు)


సన్మానం

పట్టభద్రుడైన గోపాలరావు ఒకకంపెనీ సేల్స్‌మన్‌గాచేరి నెల రోజులు లైనుమీదకు వెళ్ళి వచ్చాడు. "ఈ ఉద్యోగానికి నేను తగనండీ! మనసరుకులుఒక్కడూ కావాలనకపోగా, ప్రతివెధవా నన్ను అవమానించేవాడే" అతడు సేల్స్ మేనేజర్ దగ్గర మొరపెట్టుకున్నాడు.

"బలేవాడివే! నేనూ 30 వళ్లు సేల్స్‌మన్‌గా తిరిగాను. నేను తీసుకువెళ్ళిన శాంపుల్స్ కిటికీ లోంచి బయట పారేసేవారు; నన్ను మెట్లమీదనుంచి క్రిందకు త్రోసేసేవారు; టెలిఫోన్ ఆపరేటర్లు, బంట్రోతులు నా పుట్టుపూర్వోత్తరాలు ఆరాతీసేవారు. కాని అవమానమా? ఎన్నడూ జరుగలేదు" ధైర్యం చెప్పాడు సేల్స్‌మేనేజర్.

వి. వి. ఆర్, (మదనపల్లి)

★





జరిగిన కథ

హాంబుర్గ్ నగరనివాసి ప్రొఫెసర్ లిడెన్ బ్రోక్ ఒక పాత గ్రంథం సంపాదిస్తాడు. దానిలో ఒక త్వక్పత్రం దొరుకుతుంది.

'ఆర్నె సాక్నుస్సెమ్' అనే ప్రాచీన శాస్త్రజ్ఞుడు, ఐస్‌లాండ్‌లో ఆరిపోయిన ఒక అగ్నిపర్వతం ముఖద్వారంలోనుంచి భూగర్భంలోనికివెళ్లినట్లు అందులో వ్రాసి ఉంటుంది. తమ్ముడు కొడుకు ఆక్సెల్‌తో కలిసి ప్రొ॥ లిడెన్‌బ్రోక్ అక్కడికి ప్రయాణం కడతాడు. వారు హాన్స్ అనే గైడ్ ను కుదుర్చుకుంటారు. స్కార్టారిస్ శిఖరం దిగువన వారికి మూడు రంధ్రాలు కనిపిస్తాయి. మధ్య రంధ్రంగుండా లోనికి దిగుతారు. కొంత దూరం వెళ్లేసరికి వారికి రెండుదార్లు కనిపిస్తాయి. తూర్పువైపు సొరంగం లోంచి పోగాపోగా ఆదారి ఒకచోట ఆగిపోతుంది. వెనక్కువచ్చి రెండవ సొరంగంలో ప్రయాణం కొనసాగిస్తారు. కొంత దూరంవెళ్లినతరువాత వారికి సముద్రం కనిపిస్తుంది. హాన్స్ తయారుచేసిన చిన్న తెప్పలో ఆ సముద్రం అవలి ఒడ్డుకు బయలుదేరుతారు. ఇంతలో పెద్ద తుపాను చెలరేగుతుంది. తెప్పతీరానికి కొట్టుకుని వచ్చి, రాళ్ళను ఢీకొని ముక్కలవుతుంది. లిడెన్‌బ్రోక్ మళ్లీ ప్రయాణానికి ఏర్పాట్లు చేయిస్తాడు. ఈలోగా కొత్త ప్రదేశాన్ని పరిశోధించేందుకు ఆక్సెల్‌ను వెంటపెట్టుకు బయలుదేరుతాడు. వారికి ఒకచోట మనిషి పుర్రె, ఇంకా ముందు వెళ్లాక ఫాసిల్ శవం కనిపిస్తాయి. ఆపైన పెద్ద అరణ్యం ఎదురవుతుంది. అక్కడ వారు రాక్షస మృగాలను, 12 అడుగుల ఎత్తు మనిషినీ చూస్తారు. పరిశోధన ముగించుకుని తిరిగి సముద్రతీరం చేరుకుంటారు. ఆక్సెల్‌కు తుప్పుపట్టిన బాకు ఒకటి కనిపిస్తుంది. లిడెన్‌బ్రోక్ దాన్ని పరిశీలించి అది ఆర్నెసాక్నుస్సెమ్‌దని నిర్ణయిస్తాడు.

40

ఈ ప్రయాణం మొదలుపెట్టినప్పటినుంచి నేను చూసిన వింతలు ఇన్నీ అన్నీ కావు. ఇక నాకు ఏ విషయమూ ఆశ్చర్యం కలుగజెయ్యదనుకున్నాను. సంభ్రమంతో మొహం మొత్తిపోయి ఉంటుందనుకున్నాను. అయినా ఈ రెండు అక్షరాలు చూసేసరికి ఆశ్చర్యంతో మతిపోయినట్లయినది. ఆ మహా రససిద్ధుని 'చేవ్రాలు' చూడటమేకాక, అది చెక్కటానికి ఉపయోగించిన కత్తినే చేతిలో పట్టుకుని ఉన్నాను. ఆ యాత్రికుని ప్రయాణంపట్ల సందేహాలు వెలిబుచ్చటం శుద్ధ వంచన అవుతుంది.

ఈ ఆలోచనలు నా తలలో సుడిగుళ్ళు తిరుగుతూ ఉండగా ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారు ఆర్నిసాక్నుస్సెమ్ గురించి చెప్తూ తన్మయుడయి పోయాడు:

"అద్భుత మేధావి!" అని అరిచాడు. "భూమి పెచ్చులోనుంచి మనుష్యులు వెళ్లతగిన మార్గా

—44వ పేజీ చూడండి

పదుపుల్రావు


వెంగళ్రావుగారు ఇవేళ కులాసాగా ఉంటున్నారా నిన్న డాక్టరుగారు ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ అర్థమయిందా ఆ ఇదికి—
అసలెలాగయినా డాక్టర్లు వాళ్ళు వ్రాసేది కాస్త అర్థమయ్యే లాగ వ్రాయాలంటా



— గంజాం పురుషోత్తమాచార్యులు

లోపలికి పీక్కుపోయిన జాలిగొలిపే కళ్ళు, మాసిపోయి, అక్కడక్కడా చినిగిన బనియను, తైలసంస్కారంలేక ఎండిపోయిన జుట్టు, మాసిన గడ్డం, ముడుతలుపడి చిక్కి, శల్యమైపోయిన శరీరము, అక్కడక్కడా అతుకులువేసి కట్టిన పంచె, ఎండిన పెదవులతో, "అయ్యా!" "అయ్యా!" అంటున్న ఆ వ్యక్తి కళ్ళు మూసినా, తెరిచినా కన బడుతూ, తనకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నాడు.

చేతులు రెండూ ముఖానికి అడ్డం పెట్టుకొని, కుర్చీలో కూర్చొనివున్నాను. ఆ మధ్యాహ్నం కాలేజీకి వెళ్ళేటప్పుడు జరిగిన సంఘటన మరిచిపోదామన్నా, మరపురాకుండా వుంది. ఆ ఆలోచనంతో మనస్సు క్షోభించిపోతోంది—ఏంటో యింత చిన్న విషయం గూడ తన కెంతో బాధ కలిగిస్తోంది. పాపం ఆ వ్యక్తి ఎవరో, ఏంపని చేస్తుంటాడో, చాలా బీదవాడులాగున్నాడు! లేకపోతే......బస్సులో ఒలికి పోయిన పంచదారును మళ్ళీ ఆ డబ్బాలోకి ఎత్తు

—42 వ పేజీ చూడండి


డాక్టర్ రాజు
బొమ్మల కథ
దేవిక 20
డాక్టర్ రాజు హఠాత్తుగా ఊరు వదలి వెళ్ళిపోయారుట....
అదీ ఒక విధంగా మంచిదే లెండి
డాక్టర్ రావ్ గారితో ఏదో సినిమాకు వెళ్లాను
మీరేమిటి సినిమా చూడటమే లేదే! డాక్టర్ రాజు గురించే ఆలోచన! అంతేనా!
లేదు! చూస్తూనే ఉన్నా
కాని నేను నిజంగా చూడటంలేదు....
మరెప్పుడైనా ఇంకోసారి సినిమాకు వెళ్లాలి...
దానికేముంది. ఆలాగే వెళ్దాం!
రేపు కలుసుకుంటాను రమా...
అలాగే డాక్టర్‌గారూ
ఆ రాత్రి నాకు నిద్రపట్టలేదు, నా మనస్సు డాక్టర్ రాజు గురించి ఆలోచనల్తో నిండిపోయింది.
డాక్టర్ రాజుని ఎలా మర్చిపోగలను! నాకర్తవ్యమేమిటి?



దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

13-4-1962 శుక్రవారము మొదలు
19-4-1962 గురువారము వరకు

మేషం !

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

మీరు ఒంటరిగా ఉన్నామనుకున్నా, మీ మిత్రులు మిమ్ములను ప్రోత్సహిస్తారు. దైవానుగ్రహంవల్ల సంఘంలో మీమాట చెలామణీ అవుతుంది. నూతన ధనాదాయ మార్గాలు కలిసి వస్తవి. అలంకార వస్తువులు కొంటారు. నూతనంగా ఉత్సాహకరమైన సమయం. బంధువుల నిమిత్తం మీరు చేయు ప్రయత్నాలు, ప్రసంగాలు ఒక నిర్ణయానికి వస్తవి. ఆదాయభంగాన్ని సూచించే వార్తలు తెలుస్తవి. అయితే యదార్థంగా అపకారం జరిగే అవకాశాలులేవు. బాహ్య సంబంధమైన పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి. అత్యుష్ణంవల్ల శిరస్సుకు సంబంధించిన అవయవాలలో బాధ కలుగుతుంది. విశేషంగా పెట్టుబడి పెట్టవలసిన వ్యాపారాలలో తొందరపడి ప్రవేశించవద్దు. 15, 16 తేదులలో కార్యానుకూలత. అధికారుల స్నేహం.

* * *

వృషభం !

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ప్రతి విషయంలోనూ ముందువెనుకలు ఆలోచించుకుంటూ పోవలసిన సమయం. చిన్న చిన్న తగాదాలు వస్తూ ఉంటవి. డబ్బు ఖర్చు అవుతుంది.

గ్రహస్థితి

మేషంలో శుక్రుడు, కర్కాటకంలో రాహువు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, మీనంలో అంగారకుడు, మీన, మేషాలలో సూర్య, బుధులు, కర్కాటక, సింహ, కన్య, తులలలో చంద్రుడు.

అయితే తగినంత ఉపయోగంకాని, రాణింపుకాని కనపించవు. దూరపు ప్రయాణాలు కొనసాగుతవి. బంధువులవద్దనుంచి ఆదరాభిమానాలతో కూడిన వార్తలు తెలుస్తవి. స్వంత వృత్తి, ఉద్యోగాలలో మనోనిగ్రహంతోబాటు, సాహసం కూడా అవసరమవుతవి. కుటుంబ విషయాలలో నిదానంగా అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఆదాయం బాగుంటుంది. వ్యవహారరంగంలో మరొకరి జోక్యానికి అవకాశం లేకుండా చూసుకొనండి. 18, 19 తేదులలో చేసిన పనినే చేయవలసి రావటం, ముఖ్యమైన వస్తువులు పోగొట్టుకొనటం.

* * *

మిథునం !

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ధన విషయంలో ప్రోత్సాహకరమైన కాలం. అయితే, దేహ శ్రమ అధికంగా ఉంటుంది. ఆలోచించే సమయంలో కనుపించిన ఉత్సాహం కార్యరంగంలో ప్రవేశించగానే తగ్గిపోతూ ఉంటుంది. కుటుంబంలో సుఖ సంతోషాలు లభిస్తవి. తగిన ప్రోత్సాహము, సలహా ఈయగల మనుష్యులు లభిస్తారు. వారం రెండవభాగంలో మాటనేర్పుతో మిమ్ములను చల్లగా బుట్టలో వేసుకొనటానికి ప్రయత్నించేవారు తటస్థపడతారు. గౌరవం నిమిత్తం కార్యభారాన్ని పంచుకుంటారు. బంధువులరాక పోకలు అధికంగా ఉంటవి. వ్యాపార, వ్యవహార కార్యక్రమాలలో మితంగా మాట్లాడవలసిన సమయం. 16, 17 తేదులలో ఆదుర్దా—వృత్తిలో ఆటంకం.

* * *

కర్కాటకం !

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష)

ఇంతకుముందుకన్నా మీ పరిస్థితి అన్ని విధాలా మెరుగు అవుతుంది. మిమ్ములను హేళనం చేసినవారే అండగా నిలుస్తారు. మీ డబ్బును ముందు ముందు కలిసివచ్చే కార్యక్రమాలలో వినియోగిస్తారు. దక్షిణ దిక్కునుంచి వచ్చే వార్తలు మీ అభిప్రాయానికి విరుద్ధంగా కనుపించవచ్చు. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. వృత్తిలో అధికారము, హోదా బాగుంటవి. మీ మనస్సులోని అభిప్రాయాన్ని సమయానుకూలంగాఉపయోగించుకొనగలుగుతారు. వినోద కార్యక్రమాలకు ఆటంకాలు వస్తవి. మీ క్రింద పనిచేసే వ్యక్తులతో కలహ ప్రసంగాలకు అవకాశం లేకుండా చూచుకొనండి. 15, 16 తేదులలో ధనాదాయము, శుభ, పుణ్య కార్యాలలో పాల్గొంటారు.

* * *

సింహం !

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

యోగదాయకమైన కాలం. ప్రత్యర్థులు చల్లగా తప్పుకుంటారు మనోధైర్యం బాగుంటుంది పది మందిలో మీరుచేసే పనులకు, మీ మాటకు ప్రత్యేకత అనేది లభిస్తుంది. ధనాదాయం మందంగా ఉంటుంది. అయినా ప్రస్తుతం ఏ విషయంలోను ఇబ్బంది పడవలసిన అవసరం ఉండదు వృత్తి, వ్యాపారాలలో చిన్న చిన్న ప్రతిబంధకాలు వచ్చినా, చివరకు అనుకున్న దానికంటే విశేషంగా ఫలితం పొంద గలుగుతారు ఎన్ని ఆలోచనలు మారినా క్రియలో మార్పులు రావు. అప్పు తీసుకొన్నవారు ఎగవేతకు

మార్గాలు వెతుకుతారు. జట్టా వ్యాపారంవంటి పనులలో ఆశ పెట్టుకోవద్దు. 13, 14 తేదులలో అపవాదులు, మానసికంగా కంగారు, వృధా ఖర్చులు.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1, 2 పా.)

మీ చుట్టూఉండే మనుష్యులను చల్లగా తప్పించుకుని మీ బాధ్యతలను నెరవేర్చుకొనటం మంచిది. మీ దినసరి కార్యక్రమాలకు ఆటంకంవచ్చే అవకాశాలున్నవి. ఆదాయము, దానితోపాటు పెరిగే ఖర్చులు వీటివల్ల పెద్ద చిక్కు ఏమీ లేకుండా జాగ్రత్తపడగలుగుతారు. బంధువులవల్ల వచ్చే చిమ్మురాలు నిరుత్సాహాన్ని కలిగిస్తవి. అందుకుతోడు మీ ఆరోగ్యం కూడా కొద్దిగా దెబ్బతినే సూచన ఉన్నవి. ఎవరైనా ఒక విషయంచెప్పితే ఇష్టం లేకపోయినా, వినటానికి అలవాటుపడండి. ఉత్తర దిక్కునుంచి శుభవార్తలు వింటారు. సంచారశ్రమ అధికం అవుతుంది. ఈ సమయంలో వ్యవహారాలు అనుకూలించినా సంతోషము, సుఖము అంతగా ఉండవు.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఒకటి రెండు సందర్భాలలో గొప్ప ఫలితాన్ని పొందగలుగుతారు. ప్రతికార్యక్రమంలోను అదేవిధంగా ఉంటుందని అనుకోవద్దు. ప్రయాణాలు అనుకూలిస్తవి. ప్రతిపక్షంలో చిక్కులేకపోయినా, శత్రువులవల్ల అపకారం జరుగుతుందనే ఆందోళన తప్పదు. విశ్రాంతి లేకుండా ఏదో ఒక పని చేస్తూ, ఉంటారు. బంధువులకు సంబంధించిన వ్యవహారాలలో జోక్యం కలుగజేసుకొనవలసి వస్తుంది. వృత్తి, వ్యవహారరంగాలలో కార్యసాధనకు ప్రయత్నించతగిన సమయం. ఇంతకుముందు దూరంగా పోయిన మిత్రులు ప్రస్తుతం దగ్గరకు చేరతారు. నౌకరులతో కలహాలు వస్తవి. ఎవ్వరినీ నమ్మలేకపోతారు. శుభ కార్య ప్రయత్నాలు పూర్తిగా నెరవేరకపోవచ్చు.

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

బుద్ధిబలంతో అన్ని వ్యవహారాలు చక్కపరచుకోగలుగుతారు. విరోధివర్గంలోనివారుమిమ్ములను అనుసరిస్తారు. అవసరాలకు తగినంతధనం సకాలంలో లభిస్తూ ఉంటుంది. మీ సంకల్పం స్థిరంగా నిలవడంవల్ల పర్యవసానంలో సంతృప్తికరమైన ఫలితాన్ని పొందగలుగుతారు. కుటుంబంలోని వారి ఆరోగ్య కారణాలు కొంతవరకు మిమ్ములను నిరుత్సాహపరుస్తవి. విద్యా, వినోద గోష్ఠులలో ప్రోత్సాహం లభిస్తుంది. వారం రెండవ భాగంలో చిన్న చిన్న మాట పట్టింపులువచ్చి, మనసుకు చికాకు కలుగుతుంది. నిజం తెలుసుకోకుండా తొందరపడతగిన సమయం కాదు. బంధుమిత్రులు మీ మాటకు అనుకూలిస్తారు. 15, 16 తేదులలో గౌరవప్రాప్తి. అధికారులవల్ల కార్యానుకూలత, ప్రయాణ సూచన.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

వృత్తి, ఉద్యోగాలలో క్రమక్రమంగా ఉన్నత స్థితిని అందుకోగల సమయం. ఇతరులకు చెప్పిన మాటను సకాలంలో నెరవేర్చుకోగలుగుతారు. రావలసిన డబ్బు చేతికి రాకముందే ఖర్చుకు మార్గాలు కనుపిస్తూ ఉంటవి. ఆహారవిహారాలతో వచ్చే మార్పులు మీ సుఖాన్ని భంగం చేస్తవి. ఎవరు ఏమాట చెప్పినా నిజమేనని నమ్మి, మరొకరితో నిస్సందేహంగా అనతగిన సమయంకాదు. పుణ్యక్షేత్రాలకు ప్రయాణం చేయవలసివస్తుంది. ధనంగాని, ముఖ్యమైన కాగితాలుగాని మీ అజాగ్రత్తవల్ల పోయే అవకాశాలున్నవి. ఏ వ్యవహారంలోనూ తగవులకు ముడిపెట్టవద్దు. అందినవరకు ముందు గ్రహించి మిగత ఫలితానికి పాటుపడటం మంచిది. 18, 19 తేదులలో శ్రమకరమైన పనులు, కష్టవార్త.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా., శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.)

ఒకవిధంగా ప్రస్తుతం మీకు పరీక్షా సమయం అని చెప్పాలి. ఏ వ్యవహారమూ మొదట్లో కనపించినంత సులభం మాత్రంకాదు. నిబ్బరంతో మార్గం వెతుక్కొనవలసిన బాధ్యత మీపైన పడుతుంది. ఎప్పటికప్పుడు ఏదోవిధంగా ధనం వస్తూ ఉంటుంది. ఇతరులవద్దనుంచి ఎదురు చూస్తున్న సమాధానాలు మరొకవైపున వినియోగం అవుతూవుంటుంది. "పాము చావదు, బడితె విరగదు" అనే ధోరణిలో వస్తవి. మీ వృత్తి, వ్యాపారాలు క్రమంగా మెరుగు అవుతవి. అయితే తాపత్రయంతో తిరగవలసిన సమయంకాదు.మీకుఅనుభవంలేని పనులలో ప్రస్తుతం ప్రవేశించవద్దు. బంధు మిత్రులను గౌరవించే సందర్భాలలో మీ శక్తిని మించకుండా చూచుకొనండి. 13, 14 తేదులలో ఇతరులకు సమాధానం చెప్పవలసిన బాధ్యత, పనులు తెమలకపోవటం—పొరపాట్లు చేయటం.

* * *

ఈ వారము ధరలు

బంగారు ధరలో ముఖ్యమైన మార్పులు ఏమీ ఉండవు. వారం రెండవ భాగంలో కొద్ది మందీ వస్తుంది. వెండిధరలో తేజీ వచ్చి క్రమంగా తగ్గుతుంది. నూవులధర తగ్గి పెరుగుతుంది. నూవులనూనెధర స్థిమితంగా ఉంటుంది. ప్రత్తిధర పెరుగుదలలో ఉంటుంది. నూలుధరలో కూడా గిరాకీని ఎదురు చూడవచ్చు. వేరుశనగ గింజలు—నూనె ధరలలో వారం రెండవభాగంలో మందీ వస్తుంది. మిర్చి ధరలో గిరాకీ తగులుతుంది.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా., శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

పట్టుదలతో వ్యవహరించగలుగుతారు. ముఖ్యమవుతుందనుకొనే సంబంధం తొలగిపోతుంది. ఆదాయం ముందుకన్నా మేలుగా ఉంటుంది. కారణం లేకుండానే స్నేహితులుగాని, వృత్తిలో పోటీవారుగాని మిమ్ములను శ్రమ పెట్టటానికి చూస్తారు. అభివృద్ధి ప్రయత్నాలతోగాని, గొప్ప గొప్ప వ్యాపారాలమీదగాని మీ ధనాన్ని వినియోగించటానికి అవకాశాలున్నవి. ప్రయాణాలు కలిసి వస్తవి. అధికారులతో ప్రసంగించే సందర్భాలలో పొరపాట్లు రాకుండా చూచుకొనండి. దేహశ్రమ అధికమవుతుంది. పిల్లల ఆరోగ్యం సరిగా యుండదు. 17, 18 తేదులలో ఆదాయం పెరుగుదల, పనులలో విముగుతం.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా., ఉ. భాద్ర, రేవతి.)

పదిమందిలో పేరు సంపాదించుకొనటానికి మంచి సమయం. ఏ వ్యవహారంలోనైనా చురుకుగా ముందుకు సాగటానికి అవకాశాలు కనుపిస్తూ ఉంటవి. అయితే ప్రధాన సమస్య ధనం. అందువల్ల మీరే వాయిదా వేసుకొంటూ పోవలసివస్తుంది. దైవానుగ్రహంవల్ల ఏదీ ఆగిపోదు. తప్పనిసరి పరిస్థితి ఏర్పడినప్పుడు ఏదోవిధంగా ఆ అవసరాన్ని నెరవేర్చుకుంటారు. కుటుంబంలో ఒక ప్రక్క సుఖ, సంతోషాలు కనుపిస్తున్నా, మరొకప్రక్క అభిప్రాయభేదాలతో చికాకు కలుగుతూ ఉంటుంది. ఈ సమయంలో మీకు సలహా చెప్పవలసినవారు నిర్ణయంగా చెప్పకపోవటంవల్ల ఆలోచించవలసిన బాధ్యత మీపైన పడుతుంది. ఆయుధ, యంత్ర కార్యాలలో జాగ్రత్తగా ఉండండి. 15, 16, 17 తేదులలో అనారోగ్య బాధలు, అంతస్తుకు భంగం వస్తుందనే భయం. ★

కథ కాని కథ

స్వభావోక్తి

(మొదటి బహుమతి)

ఆ రోజున మా తెలుగు స్పెషలు క్లాసు జరుగుతోంది. మా తెలుగు "లెక్చరరు" 'అలంకారాలు' గురించి చెపుతున్నారు. ఆయన అనువైన ఉదాహరణ ఇస్తూ, మంచి రసవత్తరంగా చెపుతున్నారు. ఇంతలో ఏమనుకున్నాడో మరి మా శ్యామ్ గాడు లేచి నిలబడి "నా ముఖం కోతి వలె ఉన్నది." అన్నది ఉపమాలంకారం కదాండి?, అన్నాడు.

మా లెక్చరరు వెంటనే "అబ్బే అది స్వభావోక్తిలా ఉందిరా" అన్నాడు. ఆ తరవాతేమిజరిగిందో చెప్పనక్కరలే దనుకుంటాను.

ఎం. మన్‌మోహన్ షహా (హైదాబాదు)

* * *

అలవాటూ - పొరపాటూ

(రెండవ బహుమతి)

ఒకరోజు మాబాటనీ ఉపాధ్యాయిని మాక్లాసులో అటెండెన్స తీసుకుంటూవుంది. మా రంగారావు నంబరు వచ్చింది. వాడు కిటికీగుండా లేడీస్ వెయిటింగ్ రూమువైపు చూస్తూండటం గమనించి, నేను చిన్నగా మోచేత్తో ఒక్క పోటు పొడిచాను. వాడులికిపడి లేచి అలవాటుపడ్డ కంఠంతో "ప్రెజంట్... సార్!" అని అరచాడు. అంతే! క్లాసంతాగొల్లుమంది. ఉపాధ్యాయిని చిరునవ్వుతో "నాయనా! నన్ను 'సార్'అన్నా పరవాలేదు, కాని మీ ప్రొఫెసరుగారి క్లాసులో మాత్రం 'ప్రెజంట్ మేడమ్'అని అనబోకేం!" అంది. మరొక్కసారి క్లాసంతా గొల్లుమంది.

ఎం. ప్రసాదరెడ్డి (తిరుపతి)

* * *

బాబు కోరిక

(రెండవ బహుమతి)

మా అన్నగారి పెద్దకొడుకుకు నాలుగు సంవత్సరాల వయస్సు. వాడ్ని చాలా గారాబంగా పెంచుతున్నాము. వాడ్ని స్కూలుకు పంపకుండా ఇంటిదగ్గర ప్రయివేటు చెప్పిస్తున్నాము. వాడికి పాఠాల మీద ఇష్టములేకపోతే, కథలు చెప్పమంటే కథలు చెప్పాలి. ఇలాగయితే బాగాలేదని, మాష్టరుగార్కి మా పెద్ద అన్నగారు ఒక చిన్న సలహా యిచ్చారు. బాబూ నీకు స్వీట్సు అవీ, యివీ, ఇస్తామని చెప్పండి అని చెప్పారు. ఈసలహాను వెంటనే అమలుపర్చాలని ఆరోజుసాయంత్రం పాఠాలు చెబుతూ "చూడు బాబు త్యాగరాజ! నీవు చాలామంచి వాడవు. బాగాపాఠాలు చదువుతున్నావు. నీకు స్వీట్సు యివ్వాలనుకుంటున్నాను. మరి నీకు స్వీట్సు కావాలా, పండ్లుకావాలా, లేకపోతే బిస్కట్లు కావాలా" అని అడిగారు మాస్టారు. వాడు తలవంచుకొని మెదలకుండా కూర్చున్నాడు.


"చూడుబాబు నీకు ఏమికావాలో చెప్పు, అది తప్పకుండా యిస్తా" అన్నారు.

వాడు మెల్లగా "సెలవు"కావాలి అని అన్నాడు.

కె. ప్రభుదాస్ (నల్గొండ)

★

కవరుపైన "కథకానికథ శీర్షిక"కు అని స్పష్టంగా వ్రాయాలి.



తెల్లవారింది

సింగరాజు రామచంద్రమూర్తి

తలుపు తీసిన మీనాక్షి బయట నిలబడివున్న మనిషిని చూసి తెల్లబోయింది. ఒక్కక్షణం పాటు తను చూస్తున్నది యదార్థమేనా అన్న సందిగ్ధావస్థలో పడిపోయింది. తేరుకునే లోగానే—

"ఏమిటి మీనాక్షి—నా రాక అంత ఆశ్చర్యం కలిగించుతోందా నీకు? లోపలికి రమ్మనయినా అనకుండా బయటే నిలబడి మరీ తెల్లబోతు న్నావు?" అన్నాడు సుందరం నవ్వుతూ.

చూస్తున్నది వాస్తవాన్నే అన్న నమ్మకం వచ్చింది మీనాక్షికి—కాని ఇంకా విస్మయం మాత్రం వదల్లేదు. "రా బావా!" అంది అలాగే చూస్తూ!

ఫక్కున నవ్వేశాడు సుందరం. "బాగుం దమ్మాయ్ నీ ఆతిథ్యం! గుమ్మంలో అడ్డంగా నిల బడి—అందులోనూ సామాన్యమైనదానివా, బంతి భూలరథంతాంటిదానివి—'రా బావా' అని కనీసం తప్పుకో వయినా తప్పుకోకపోతే ఏమిటి నీ ఉద్దేశ్యం బెదిరి వెనక్కి పోవాలనా! అవన్నీ మనదగ్గర కుదరవని తెలుసుగా—తప్పుకో" అంటూ ఆమె పక్కనుంచి లోపలికి పోయి కుర్చీలో కూర్చుని "హమ్మయ్య" అన్నాడు.

మీనాక్షి సిగ్గుపడి పోయింది. తను మరీ అంతగా బయటపడిపోయినందుకు!

లోపలికి వచ్చి "నిజం చెప్పాలంటే బావా, నా కిప్పటికీ ఆశ్చర్యం వదల్లేదు తెలుసా" అంది నవ్వుతూ అతనికి దగ్గరగా నిలబడి.

"ఒకసారి ముట్టుకు చూడరాదూ పోనీ—ఓహో గృహిణివిగా మర్చిపోయాలే."

మీనాక్షి బుగ్గలు ఎరుపెక్కాయి.

"మంచినీళ్ళు పట్టుకొస్తా నాగు" అంటూ లోపలికి పోబోయింది.

"మీనా, మీనా—మనకి కావలసింది నీళ్ళు కాదు, అందులో కాస్త కాఫీ పొడి కొంచెం పాలు వేసిన కషాయం! కొంచెం ఆలస్య మయినా సరే, దాని తయారీకి ప్రయత్నించు. నేనుకూడా వచ్చి వంటింట్లోనే కూర్చుంటాను. దగ్గరుంటే త్వరగా అవుతుందని నా ఆశ" అని లేచి నిల బడ్డాడు.

అసలు సుందరం రాకే మీనాక్షికి ఆశ్చర్యంగా ఉంది. దానికి తోడు అతను మామూలుగానే మాట్లాడటం మరీ వింతగా ఉంది ఆమెకి!

"ఊం, మాటమాటకి ఆలోచనలో పడి పోతావేం మీనాక్షి—పద, తాపీగా నీ సందేహాల్ని తీరుస్తాగా" అన్నాడు.

ముందు ఆమె, వెనక అతను వంటింట్లోకి నడిచారు. పీట ఒకటి వేసి "కూర్చో బావా, అయిదు నిముషాల్లో చేసేస్తాను" అంటూ కుంప టిలో బొగ్గులు వేసుకునేందుకు దొడ్లోకి వెళ్లింది.

తాపీగా కూర్చుని సిగరెట్టు తీసి వెలిగించు కుని చుట్టూ కలియచూశాడు. పొందికగల 'గృహిణి చేయి' ప్రతి అంగుళంలోనూ కనబడు తోంది ఆ గదిలో. వంటిల్లు చిన్నదే అయినా తీర్చి దిద్దినట్టు సినిమాలో లాగా అందంగా మనస్సుకి హాయిగా అమర్చబడి ఉంది.... బరు వుగా నిట్టూర్చాడు సుందరం.

"నీకు పుణ్య ముంటుంది గాని సిగరెట్టు కాల్చకు బాబూ, ఇంటినిండా దుమ్ము పడు తుంది—పైగా దేము డున్నాడు ఈ గదిలో" అంది లోపలికి వస్తూ మీనాక్షి.

"నాకు దేముడంటే నమ్మకం పోయింది మీనాక్షి—పైగా ఆయనకి ఏమి అయిష్టమో ఆ సమయే చేయు బుద్ధవుతోంది. దుమ్ము పడుతుం దంటావ్—ఒప్పుకున్నాను. కాని నాకోసం ఆమాత్రం ఓర్చుకోలేవూ?"

మీనాక్షి నవ్వి "దేముడు నీకు అంత పగ టెందుకయాడు బావా?" అంది.

సరిగా ఆ ప్రశ్న వేస్తే బాగుండును అను కుంటున్నవాడిలా గబుక్కున అన్నాడు సుందరం—

"నాకు మరీచికలు చూపించి నన్ను తప్పు దారిన నడిపించాడు" నన్ను మోసం చేశాడు. జీవితంలో నష్టపోయేట్టు చేశాడు."

మీనాక్షి మాట్లాడలేకపోయింది. ఒక ప్రశ్న ఆమెకి నోటిదాకా వచ్చింది. "మనం చేజేతులా చేసుకున్నదానికి దేముణ్ణి అని ఏం లాభం? అని" కాని, మాట్లాడలేదు.

ఒక్క క్షణం ఆలోచించి "మీ ఆయన సిగ రెట్టు తాగడా మీనా?" అనడిగాడు సుందరం.



"తాగుతారు గాని దేముడి గదిలో మాత్రం
."

"ఏలాగా చెప్పేవాళ్ళు నాకూ ఉంటే నేనూ
వాడిని కాదేమో !"

తొందరపడిపోయింది మీనాక్షి. "ఇంతకీ నువ్వు
ఎంతనుంచి వస్తున్నట్లు ?" అంది మాట
మారుస్తూ.

"ఊఁ, అన్నట్లు అన్నీ చెబుతానన్నాగదూ !
ఎక్కడనుంచి మొదలుపెట మంటావు ? .... సి
ల్లి జరిగినంతవరకు తెలిసిందే కదా— తరువా
త చెప్పమంటావా ?"

మీనాక్షి తల వంచుకుంది. కాసేపు సుందరం
గా ఆమెనే చూస్తుండిపోయాడు. ఆ నిశ్శ
బ్దాన్ని భంగపరుస్తూ .....

"మీ—నా" అన్న పిలుపు వినబడింది బయట
నుంచి.

సుందరం తెల్లబోయి మీనాక్షివంక చూశాడు.
మీనాక్షి సిగ్గుపడుతూ "ఆయనే!" అని లేచి
నిల్చుంది.

"రాణిగారు తలుపులన్నీ తీసి వంటింటిలో
ఉండిపోయారు. దీనికి ...."

అతనింకా ఏమో అనబోతుండగానే మీనాక్షి
నవ్వుతూ "మా బావ వచ్చాడు—అదే సుందరం
బావ, మా మేనత్త కొడుకు" అంది.

ఆయన ఒక్కక్షణం ఆగి "ఓహో, ఐతే—
వెళ్ళిపోయారా అప్పుడే" అన్నాడు ఆశ్చర్యంగా.

తెల్లవారింది

మనసులో అతనితోడి పరిచయాన్ని కోరక పోయినా మీనాక్షి వివాహమాడిన అతను ఎలా ఉంటాడో చూద్దామన్న ఉత్కంఠతో సుందరం వంటింట్లోంచి బయటికి వచ్చి—

"నమస్కారమండి" అన్నాడు భాస్కరంవంక చూస్తూ.

"చాలా సంతోషమయిందండీ, మమ్మల్ని గుర్తుంచుకుని మీరు రావడం. మీరు మా మారేజీకి కూడా రాలేదు కదూ" అన్నాడు భాస్కరం సుందరంతో కరస్పర్శ చేస్తూ.

"కాళ్లు కడుక్కుని రండి, ఇద్దరికీ కాఫీ ఇస్తాను" అని లోపలికి వెళ్లిపోయింది మీనాక్షి.

"రాలేదండి" అని ఆపేశాడు—ఎందుకు రాలేదో చెప్పలేక.

"పోనీలెండి, ఇప్పటికయినా నాకు మీ దర్శనం ఇచ్చారు అంతే చాలు. మీ మాట ఎప్పుడూ చెబుతుంటుంది మా మీనాక్షి" అన్నాడు.

సుందరానికి అవ్యక్తానందం కలిగింది ఆమాటకి.

"మీరు కొన్నాళ్లు వైజాగ్‌లో పనిచేశారుట కదూ—మా ఫ్రండొకడు చెప్పాడులెండి!"

గతుక్కుమన్నాడు సుందరం—తెగిన తీగలని ఎవరో స్పృశించినట్లయింది.

"అక్కడ రిజైను చేసి కొన్నాళ్లకి ఢిల్లీ లాబరేటరీలో చేరారని మా మీనాక్షి చెప్పింది. కాబట్టి నన్ను గురించి మీకు తెలియకపోయినా మిమ్మల్ని గురించి వినిఉండడంవలన మీరు నాకు సుపరిచితులే!" నవ్వాడు భాస్కరం.

"కాఫీ అయిందన్రాబాబూ—ఎక్కడో ప్లాటుఫారంమీద పరిచయమయి, రైళ్లల్లో విడిపోయేవాళ్లలాగా అలా నిలబడే మాట్లాడతారేమండి. లోపలికి రండి" వంటింట్లోంచే కేకేసింది మీనాక్షి.

"చూశారూ సుందరంగారూ, వాళ్ల అన్నయ్యవాళ్లు వస్తే నేను ఎంతసేపు మాట్లాడినా పట్టించుకోదు—వాళ్లవాళ్లే కాబట్టి. ఇప్పుడు మనం మాట్లాడుతుంటే మీరూ, నేనూ ఏకమై తనమీద ఏం చెప్పుకుంటామోనని భయం దానికి!"

"చెప్పుకోండి — మీ ఇద్దరికీ బయట మంచాలు వేస్తాను, తెల్లవార్లూ చెప్పుకోండి. కాని చెప్పే ముందుమాత్రం ఒక్క విషయం గుర్తుంచుకోండి — చిన్నప్పటినుంచి కూడా మా బావ నా పార్టీయే!"

ఇద్దరూ నవ్వేశారు. కాని సుందరానికి మాత్రం మీనాక్షిమాటలు చాలా ఆశ్చర్యం కలిగించాయి. అసలు అతను వచ్చేప్పుడు రకరకాల అనుమానాలతో వచ్చి తలుపు తట్టాడు. మీనాక్షి గుమ్మంలోనే నిలబెట్టి "నేను అక్కరలేదు అన్న వాడికి నా యింట్లో ఏకేంపని?" అని దులిపేస్తుందేమోనని కూడా భయపడ్డాడు. మీనాక్షి తనతో మాట్లాడదనే నిశ్చయంతోనే కనీసం ఒక్కసారి చూసిపోదామన్న కోరిక చంపుకోలేక వచ్చాడతను. అటువంటిది ఆమెపట్ల తను ఊహించినవన్నీ అపోహలే అని తేలిపోయేందుకు ఆట్టేసేపు పట్టలేదు.

భాస్కరంతోపాటు మళ్లీ వంటింటిలోకి వెళ్లి కూర్చున్నాడు సుందరం. భాస్కరం కుంపటికి దగ్గరగా మీనాక్షిని ఆనుకుని కూర్చోవడం ఎందుకో అతనికి కష్టం కలిగించింది.

"ఏం బావా, మీ ఢిల్లీలో టీ తప్ప కాఫీ దొరకదటగా!" అంది మీనాక్షి కాఫీ కప్పు అందిస్తూ.

"ఎవరు చెప్పారు?"

"ఇదుగో ఈయనే!" అంది మొగుడ్ని బుజంతో పొడిచి.

సుందరానికి అవకాశం లభించినట్లయింది. భాస్కరం చెప్పినదాన్ని తీవ్రంగా ఖండించి తన విజ్ఞానం మీనాక్షికి ఎరుకపరుద్దామనిపించింది —

మాజీ బ్రిటిష్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ తండ్రి రాన్‌ఢాల్ఫ్ చర్చిల్ చాలా మర్యాదస్థుడని పేరు పొందారు.

ఒకరోజున క్లబ్‌లో ఆయన కొక చాదస్తుడు తారసిల్లాడు. అతడుకొండవీటి చాంతాడు లాంటి కథ ఏదో చెప్పుకుపోతున్నాడు. కొంతసేపు విన్నతరువాత రాన్‌డాల్ఫ్‌కు విసుగు కలిగింది. ఏదో వంక చెప్పి చల్లగా అక్కడినుంచి బయటపడి "ఆయన ఉపన్యాసం ను వ్వు పూర్తిగా విను. నాకు పనుంది." అని క్లబ్ బంట్రోతుకు చెప్పి ఆయన వెళ్ళిపోయాడు.

ఎస్. జి. జ్ఞానం (మద్రాసు)

"నాన్సెన్స్! ఢిల్లీ అంతా గొడ్డుపోయిం దనుకున్నారా ఏమిటి? అక్కడ మన దక్షిణదేశంవాళ్లు ఎంతమంది ఉన్నారో తెలుసా? ఒక పేట నిండా ఇంచుమించు మనవైపువాళ్లే! అరవ సోదరులు పెట్టిన మద్రాసీ హోటళ్లు ఉన్నాయి. అక్కడ ఇంచుమించుగా మనవైపు హోటళ్లలో దొరికే భోజనం దొరుకుతుంది. అటువంటప్పుడు కాఫీ దొరక్కపోవడమా—ఇన్సల్ట్!" అన్నాడు తీవ్రంగా.

నిజానికి అతను కొత్తల్లో కాఫీ దొరక్క 'టీ' కి అలవాటు మార్చుకోలేక పడిన పాట్లు అతను మర్చిపోలేదు. కాని మీనాక్షిమీద ఒక అభిప్రాయం కలిగించిన భాస్కరంది తప్పని చూపించడమే ఉద్దేశ్యంగా మాట్లాడేశాడు.

"మరి మీరు అలా అన్నారేం?" అంది చిలిపిగా నవ్వుతూ మీనాక్షి.

భాస్కరం తెల్లముఖం వేసి "నేనేమయినా వెళ్లానా ఏడిశానా—ఎవరో ఇలాగే చెప్పడం వరకే!" అన్నాడు పట్టుబడిన దొంగలా.

అప్పుడు సిగ్గుపడ్డాడు సుందరం తన ఆవేశానికి!

"తాజ్ మహల్ చూశావా బావా?"

దీనిమీద ఇంతక్రితమయితే అరగంట ఉపన్యసించేవాడే గాని "ఆఁ వెళ్లాను" అని మాత్రం అని ఊరుకున్నాడు.

భాస్కరం నవ్వి "బాగానే ఉంది—నిన్ను కృష్ణా బ్యారేజి చూశావా అంటే ఎంత అందంగా ఉందో ఢిల్లీలో ఉన్నాయన్ని ఆగ్రా పోయావా అనడం అంత లక్షణంగా ఉంది" అన్నాడు.

"అలా అనుకుంటారు కానీండి ఈ ఊళ్లో బ్యారేజీని ఒక్కసారికన్న ఎక్కువ చూడని వాళ్లని నేను చూపించగలను. అలాగే నేను ఆగ్రా వెళ్లింది రెండుసార్లే.

"ఇంకా ఏవి ఊళ్ళు చూశావు బావా? ఉత్సాహంగా అడిగింది మీనాక్షి.

చిన్నతనం నుంచి ఆమెకి ఒక్కటే కోరిక— జీవితమంతా రైలుపెట్టెలో గడుపుతూ, ప్లాటుఫారం హోటళ్లలో తింటూ దేశమంతా తిరగాలని. సుందరం అంటుండేవాడు తను రైళ్లల్లో ఉద్యోగంచేసి అలా తిప్పుతానని .... ఎవరయినా ఊళ్లు చూసి వస్తే ప్రవరాఖ్యుడు ఋషి పుంగవుడ్ని అడిగినట్టు ఇద్దరూ కలిసి ప్రశ్నలువేసి సవిస్తరంగా చెప్పేదాకా ప్రాణం తీసేవాళ్ళు.

ఆ విషయం తెలిసి ఉండటంచేత సుందరం తాపీగా సిగరెట్టు వెలిగించి తన యాత్రానుభవాల్ని చెప్పుకొచ్చాడు. వైజాగు, ఢిల్లీ, సిమ్లా నైనిటాల్, డార్జిలింగ్, కలకత్తా—ఈ వరస చెప్పుతోంటే మంత్రముగ్ధలా వింటోంది మీనాక్షి. ఆమె ఉత్కంఠ గమనించినకొద్దీ ఇంకా కళ్లకి కట్టినట్లు అన్నీ వర్ణించాడు.

"ఎంత అదృష్టవంతుడివి బావా—మేమూ, ఉన్నాం కూపస్థమండూకాల్లా!" అవన్నీ తల్చుకుంటూ ఉస్సురని నిట్టూరుస్తూ అంది మీనాక్షి.

"సరిగా ఆరునెలలపాటు తిన్న ఊళ్లో ఉండకుండా తిరిగానండి. అంతక్రితం యూనివర్శిటీలో ఉండగా దాచిన మూడువేలు హారతి కర్పూరంలా హరించిపోయింది. అప్పుడు వెళ్లి ఢిల్లీలో ఉద్యోగంలో చేరాను."

"అసలు ఆర్నెల్లు అలా ఉద్యోగం మానేసి ఎందుకు తిరిగారు—సరదాగానేనా!" అనడిగాడు భాస్కరం ఉండుండి.

మాట్లాడుతున్నవాడల్లా సుందరం గబుక్కున ఆపేశాడు. మీనాక్షి తల వంచేసుకుంది.

భాస్కరం లేచి నిలబడి "నే నిప్పుడే అలా వెళ్లి కొబ్బరిపుల్లలు వేయించుకుని వస్తాను" అన్నాడు.

సుందరం కూడా "నేను కాసేపు పడుకుంటాను. వంటవగానే నిద్రలేపు మీనాక్షి! రెండు రోజులుగా నిద్ర లేదు, కడుపునిండా తిండి లేదు.

వినుండిరోయ్ కూరలు గబ్రటా మరి కాఫీని పట్టుకు రండి — మీ అతిథేయుడు ఆవురావురు మంటు న్నాడు'' అని నవ్వేశాడు.

మీనాక్షి మాట్లాడకుండా బియ్యంచేట ముం దేసుకుంది.

పడుకుని సిగరెట్టు పొగలోకి చూస్తూ అను కున్నాడు సుందరం — ''అవును, అర్నెల్లు ఎందు కలా తిరిగారు అంటే ఏమని చెప్పను—మీనాక్షి మాత్రం ఏమని చెప్పగలిగింది ? .... అంతలో అతనికి భాస్కరం మీనాక్షికి దగ్గరగా కూర్చున్న దృశ్యం గుర్తుకొచ్చింది. ''అరవింద తన జీవితం లోకి తొంగిచూడకపోతే ఆ అదృష్టవంతుడు తనయేవాడు ! మీనాక్షి తన సొమ్మయేది ! ....

.... అవును, మీమా పుట్టిననాడు తన్ని వెంట బెట్టుకుని వెళ్ళిన అమ్మతో ''నీ కోడలు పుట్టిందే అమ్మాయ్ — ఒరేయ్ సుందరం నీ పెళ్ళాంరా'' అంటూ ఎత్తుకొచ్చి చూపించింది అమ్మమ్మ. అప్పట్లో 'భార్య' అన్నదానికి అర్థం తెలియక పోయినా తెలిసే వయస్సు వచ్చేప్పటికి ఇంటా బయటా కూడా మీనాక్షి తన భార్యగా చలామణి అయిపోయింది.

ఉన్నది ఒక్క ఊరిలోనే కాబట్టి చనువుకి లోటులేదు. ముద్దబంతి పువ్వులా ఉండే మీనాక్షి తనకంటికి ఎప్పుడూ నిండుగా, అందంగా కన బడేది. అందరూ కలిసి తనకి ఆమె మీద హక్కులు దత్తపరచినట్లుగా మీనాక్షికి ఆజ్ఞలు జారీచేసేవాడు. ఎప్పుడయినా ఆమె తనమాట వినకపోతే కొట్టేసేవాడు కూడా ! ఆమె తిరగ బడి కొట్టబోతే అమ్మమ్మ వాళ్ళు ''తప్పు, తప్పు —వాడే రేపు నీ మొగుడు. వాడేమన్నా అంటే మాకు చెప్పాలిగాని, బావని ఏమీ అనకూడ దమ్మా !'' అని దాన్నే మందలించేవాళ్ళు.

మీనాక్షి సిగ్గుతో తలవంచుకుంటే తను విగర్వంగా నవ్వేశేవాడు —— చాలా మధురంగా గడిచిపోయాయి ఆ రోజులు. మీనాక్షితోపాటు తొక్కుడుబిళ్ళలు, గచ్చకాయలు, చింతపిక్కలు ఆడి అన్యాయంచేసి ఓడించి చెవులు పట్టుకుని గుంజీలు తీయించేవాడు. పాఠాలు చెప్పే వంకతో గోడకుర్చీ వేయించేవాడు. ''చూడమ్మా బావ ?'' అంటూనే తన్ని అంటుకుని తిరిగేది. ''అతనే మున్నా నీకూ యిష్టమే — మధ్య మధ్య అలా అరుస్తా వెందుకు ? అంత కష్టమయినదానివి అతనితో తిరగటం మానేయరాదూ ?'' అనేది వాళ్ళమ్మ నవ్వుతూ.

పెద్దదయినతరువాత తన కంట పడేది కాదు. దొంగచూపులు చూసేది. ఎవ్వరూ చూడ నప్పుడు ఏ భావిదగ్గరో తను పట్టుకోవడం చేతికి చిక్కినట్లే చిక్కి 'అమ్మా' అని అరిచి వదిలించుకుని పారిపోయేది !

అమ్మ 'మూడు రోజుల శలవు' పెట్టినప్పు డల్లా ''ఒరేయ్ సుందరం వెళ్ళి మీనాక్షిని పిలు చుకు రారా అనేది''. నిజానికి ఆ కారణంకోసం తను వెళ్ళాళ్ళ ఎదురుచూసేవాడు.

ఇప్పటినుంచే నా కూతురుకి కోడంట్రికం తప్ప టన్నమాట ! దాన్నే అడిగి తీసుకెళ్ళవయ్యా అల్లుడు గారు'' అని నవ్వేది అత్తయ్య.

అయినవాడుని తను లోపలికి వెళితే మరి ఎక్కడా కనబడేది కాదు. ఏ దొడ్డిదారినో అప్పుడే పరుగెత్తికెళ్ళిపోయేది. ఇక ఆ మూడు రోజులు వాళ్ళవంటిల్లు ఒక కురుక్షేత్రంగా తయారయేది. అలమారాల్లో సర్ది పెట్టుకున్నవన్నీ వంటింటినిండా పరిచేసి తిరగమూత వేయడానికి చేతికందినవన్నీ అందులోవేసి కలియబెట్టేసేది.

''అమ్మాయి మీనాక్షి, ఎలాగూ ఈ కూరని బొగ్గుల్లాగా వేయించావు కాబట్టి సాయంత్రం దీనికే కాస్త కిరోసనాయిలు కూడా తగిలించి కాల్చు కాయరాదూ'' అన్నా రొకసారి నాన్న గారు. పెనంలో వేసిన కూరని చూసి నవ్వుతూ.

తనమటుకు తను ఆ మూడు రోజులు మహా హడావుడిగా ఉండేవాడు. చిన్నతనంలో అయితే వంటింట్లోనే కూర్చుని మీనాక్షిని ఏడిపిస్తూండే వాడు. కాని పెద్దయాక నలుగురి ఎదటా అంత చొరవగా లోపలికి వెళ్ళేందుకు సిగ్గేసి కాలు కాలిన పిల్లిలా వంటింటి చుట్టూ తిరిగేవాడు.

''అమ్మా! నేనంటే నీకు ఇష్టమేనా!'' కుర్రాడు తల్లిని గోముగా అడిగాడు.

''నా బంగారు తండ్రివి కదూ! నీవు నాకు లక్షలుతో సమానం'' తల్లి అమాయకంగా అన్నది.

''అయితే ముందు నాకో రూపాయి ఇవ్వు చూద్దాం!'' అందిన అవకాశం జారవిడుచు కోరా దనుకున్నాడు బిడ్డను.

కోనంకి రామచంద్రయ్య (మద్రాసు)

అథవా లోపలికి వెళితే పొయ్యిమీదివి అలాగే ఉంచి దొడ్లోకి పారిపోతుండేది మీనాక్షి !

''ఓసి నీ సిగ్గు వట్టుబండలు కాను—మొన్నటి దాకా వాడివెంట తిరిగిన దానివి — అయినా ఇంకెన్నాళ్ళలే !'' నవ్వుకునేది అమ్మ.

ఈ రకంగా గడిచిపోయింది ఇంటరుదాకా తన చదువు.

అప్పట్లోనే ఒకసారి పెండ్లిమాట కదిపాడు మావయ్య నాన్నగారితో. కాని, నాన్నగారు దేని కప్పుడు ప్రాధాన్యం యివ్వాలో అన్ని తూచి చేసే మనిషి కావడాన—

''చూడవోయ్ మోహనమూర్తి, వాడికీ — దానికి ఏనాడో అనుకున్నదే కదా ! అందరం ఒప్పు కున్నదేను ! అటువంటప్పుడు తొందరపడటం ఎందుకు ? దూరంగా ఉన్నప్పుడు పరస్పరం ఆక ర్షణ పెరుగుతుందిగాని తగ్గదయ్యా ! .... వాడి చదువు పూర్తిగానియి. ఇంటర్ ఫస్టుక్లాసులో పాసయ్యాడా, ఇంజనీరింగు ప్రయత్నిద్దాం. అది కాకపోతే ఆనర్సుకి వెడతాడు. ''పెళ్ళివలన చదువు

సాగనివాడవని నా సిద్ధాంతం. ఇప్పుడు దానికి వయస్సు మించిపోయింది లేదు — దానికీ తొందర లేదు. ఇలాగే సరదాగా గడిచిపోనీయి చదువయే దాకా'' అని నవ్వి ''ఇందులో కొంత స్వార్థం కూడా ఉందోయ్ మోహనమూర్తి ! ఇప్పుడు వాడికి, దానికి పెళ్ళిచేసేకా మనకి — ఒక్క అర్నెల్లు మనదగ్గర ఉంచినట్టే ఉంచి ''వాడు పోతాంతో అన్నం బొత్తిగా సహించటంలేదు, 'డిసెంట్రీ వచ్చేటట్టుంది' అని డాక్టరు అంటు న్నాడు'' అని అయిదారు ఉత్తరాలు పెడతాడు, మీరే ఊహించుకోండి అన్నట్టుగా. దానివలన మనం కాపరం పెట్టించక తప్పదు. అప్పుడు మీ అక్కయ్య పెట్టే 'మూడు రోజుల శలవు' అంతా ఈ ముసలాడు చేయి కాల్చుకోక తప్పదు'' అన్నారు.

మావయ్య నవ్వేసి ''నేనం లేనూ బావగారూ'' అన్నాడు.

''ఉన్నారయ్యా, కాని, కోడలుపిల్ల చేసినంత రుచిగా ఉండదుగా మా చెల్లెలు వంట.''

అందరూ నవ్వేశారు.

ఫలితంగా చదువు పూర్తయేదాకా అమాట తలపెట్టకూడదని తీర్మానం అయిపోయింది. అది అప్పట్లో జరిగిపోయింటే బాగుండునని తను అనుకున్నాడు కాని బయటికి అనగలిగిన ధైర్యం లేకపోయింది.

సిగరెట్టు కొత్తది తీసి వెలిగించాడు.

ఇంజనీరింగు సీటు రాకపోవడంతో ఆనర్సులో చేరాడు. తనకిమాత్రం కొత్త ఊరు వెడు తున్నానని కాని, కొత్త వాతావరణం అనుభవించ బోతున్నానని కాని లేశమంతయినా సంతోషం కలుగ లేదు.

ఆత్మీయులకి దూరంగా విసిరేసినట్టు ప్రతికే కన్న ఉన్న ఊళ్లో దొరికినది చదువుతూ ఉండి పోవాలని ఉంది. కాని, నాన్నగారి మాటకి ఎదురు చెప్పలేక రైలెక్కాడు తను.

ఊరు వదిలి హాస్టలుకు చేరుకున్న రోజున మళ్ళీ శలవలు ఎప్పుడో చూసుకుని తను ఎన్ని రోజులలో ఇంటికి వెళ్ళవచ్చో లెక్కకట్టి కాగితం మీద వేసుకునేవాడు. అక్కడనుంచి రోజుకొకటి చొప్పున కొట్టేస్తుండేవాడు. అంటే ఎప్పటి కప్పుడు సరిగ్గా ఎన్నిరోజు లుందీ తెలియాలన్న మాట ! చదువుకునేప్పుడు చదువుకున్నా మొత్తా నికి ముళ్లమీద ఉన్నట్టు గడిపేవాడు.

ఇక ఇంటికి బయలుదేరేరోజు పెద్ద పండుగ లాగా కనబడేది. అప్పుడు తన్ని తానే ప్రశ్నించు కునేవాడు. ''మనసులోని ఈ ఆత్రుత అంతా కేవలం తలిదండ్రుల్ని చూపేందుకేనా'' అని .... సమాధానంగా నవ్వేసుకునేవాడు.

తీరా ఇంతా కష్టపడి ఇంటికి చేరుకుంటే ఆ 'మహాతల్లి' ఒక పట్టాన కనబడేది కాదు. గంట గంటకీ పని ఉన్నవాడిలా వాళ్ళ ఇంటికి వెళ్ళినా బయటపడేదికాదు. చిన్నతనంలోలాగా ''మీనాక్షి ఏదత్తయ్యా'' అని అడగగలిగిన ధైర్యం తనకిమాత్రం ఏదీ ? చివరికి ఏ దేవాలయంముందో లేక ఊరి భావిదగ్గరో

తెల్లవారింది

దర్శనం అయేది. అటు ఇటు చూసి ''ఉండు నీపని చెబుతా'' నన్నట్లు తన చెవి మెలిపెట్టుకుని చూపించేవాడు.

''ఆఁ, ఏడిశావు లేవోయ్'' అన్నట్లు నవ్వి చిన్నగా ఎక్కిరించి వెళ్లిపోయేది!

అలా ప్రతి కలవలకి మొదటిసారి చూపులు గగనమయిపోయి మురిపించేది. తరువాత మాత్రం ''అత్తయ్యా, పత్రికలు ఏమయినా ఉన్నాయా ?'' అంటూ తయారయేది. తనవెంట పత్రికలు వస్తాయని తెలుసుకనుక.

ఒకసారి ఇంట్లో ఎవరూ లేనప్పుడు వచ్చి ''అత్తయ్యా'' అని పిలిచింది. గదిలో ఉన్న తనకి గబుక్కున ఒక ఆలోచన వచ్చి ''ఇటు రావే అమ్మాయ్'' అన్నాడు సాధ్యమయినంతవరకు తల్లి గొంతు అనుకరిస్తూ.

నిజమనుకున్నట్టుంది, మెల్లిగా దిక్కులు వెతుక్కుంటూ వచ్చింది. గదిలోకి రానిచ్చి అమాంతంగా పట్టుకుని ''ఎన్నాళ్ళ దాక్కుంటావు ? నీ దర్శనం కోసం నేను దేవాలయాల దగ్గర నిలబడాలా ? ఆమాత్రం గుర్తుండనక్కరలా — నీవు అక్కడ అంతమంది స్నేహితుల్ని వదిలి వచ్చింది. నీ కోసమే పాపం'' అని అన్నాడు.

''నిజంగావా !'' అంది తలెత్తి కళ్ళు పెద్దవి చేసుకుని తన కళ్ళలోకి చూస్తూ.

తాను ఆ ప్రశ్నకి ఆశ్చర్యపోయి ''మరి అబద్ధం అనుకున్నావా—ఇదుగో ఒట్టు'' అని ఆమె అరచేయి గిల్లాడు.

సిగ్గుపడి తలవంచుకుని ''ని జం గా నేను అదృష్టవంతురాల్ని బావా'' అంది.

''ఆఁ, ఏమదృష్టమో — ఈ చదువుకోనిపిల్లని నేను చేసుకుంటానా ఏమిటి ?'' అన్నాడు తను నవ్వుతూ.

''నేనూ చదువుకున్నాను లేవోయ్, రేపు హిందీ రాష్ట్రకి వెడుతున్నాను. పైగా అనర్పు చదువుతున్నాగా !''

''మ్కూలు ఫైనలా !''

''ఇంతేనా తెలిసింది—నేను చదువుతే ఒకటేనా, నువ్వు చదువుతే ఒకటేనా'' అని నవ్వి పారిపోయింది.

తను ముగ్ధుడయిపోయాడు.

ఇలా ఆనందంగా గడిచిపోతున్న రోజుల్లో తనకి అరవిందతో పరిచయమయింది—

అసలు కాలేజీలో ఉన్నా మీనాక్షిమీదే ధ్యాస ఉండటాన తను ఆడపిల్లలవంక ఆట్టే చూసేవాడు కాదు. స్నేహితులు ''ఆ అమ్మాయి బాగుంటుంది, ఈ అమ్మాయి ముక్కు బాగుంటుంది'' అని ఊహా చెప్పుకుంటున్నా ఆట్టే పట్టించుకునేవాడు కాదు. అటువంటిది తను ఫైనలియరులో ఉండగా ఒకరోజు లాబరేటరీ నుంచి వస్తుంటే—

''సుందరంగారూ'' అన్న మృదువయిన పిలుపు వినబడటంతో ఒక్కసారి ఆగిపోయి వెనక్కి తిరిగి చూశాడు ఎవరా అని.

కాశ్మీర్ బొకె టాల్క్‌తో గంటలుతరబడి సువాసనగా తాజాగావుండండి




అత్యద్భుతమైన, నాణ్యమైన కాశ్మీర్ బుకె కాన్కలు ఒక సౌందర్య టాల్క్...ఒక బేబీ పౌడరు

పూల గుచ్ఛంలోనికి చొబ్బినట్టుగావుంటుంది, కాశ్మీర్ బుకె టాల్క్ యొక్క చల్లని, పూలరేకు వంటి మెత్తదనాన్ని అనుభవిస్తే. వొళ్లు అంతా రాసుకొనండి, నవ వసంతపు ఘుమఘుమలతో రాజిల్లుతారు.



శిశువును సంతోషంగా సౌఖ్యంగా వుంచండి! కాశ్మీర్ బుకె ప్రతి యితర ప్రత్యేక బేబీ పౌడరువలె మెత్తగా, నున్నితంగా వుంటుంది. మీ ఇద్దరూ ఉపయోగించదగిన ఒకే పౌడరు అందు బాటులో వుండటం ఎంత మేలు!



కాశ్మీర్ బొకె

పురుషులు వాంఛించే సువాసనగల టాల్కం పౌడరు

CB-B-19 TEL.

"నేను మీకు జూనియర్‌ని, ఈ ఏడే జాయిన్ అయ్యాను. నాపేరు అరవింద. మిమ్మల్నొక సాయం అడగాలని పిలిచాను" అంది.

మరో ఆడపిల్లను అంతదగ్గరగా చూడటం గాని, మాట్లాడటం కాని అతను ఎరగడు. మొదటగా అతన్ని ఆకర్షించింది ఆమె అందం. సహజంగా ఉన్న సౌందర్యానికి సరయిన వేష ధారణతో ఒంపులు పూర్తిగా దిద్దుకున్న ఆమె శరీరం మరింత ఆకర్షణీయంగా కనబడుతోంది. రెండవది ఆమెపేరు—'అరవింద'.

మళ్లీ ఆ అమ్మాయే నవ్వి "మీ రికార్డులు నా కివ్వాలండి — పరీక్షలవగానే!" అంది.

అప్పటికిగాని తనిందాకనుంచి ఆమెవంక అదే పనిగా చూస్తున్నాడన్న విషయం గుర్తుకురాలేదు. తెప్పరిల్లి.

"ఓహో—నా రికార్డా! అవేమంత బాగుండవండి" అన్నాడు తంగారుగా.

అరవింద మాత్రం చలించలేదు. "భలేవారే, నాకై నేను వచ్చానా మీ ఉద్దేశం! ఫోర్తియురు స్టూడెంట్సు ఇందాక లాబ్‌లో అనుకుంటున్నారు మీరికార్డులు బాగుంటాయని—మిమ్మల్ని అడగాల నీను. వాళ్ళకన్న నేను ముందు చొరవ తీసుకున్నాను. ఫస్టురు కదూ!'.

అది కోరడంకాదు—ఆజ్ఞాపించడం!

"అలాగే—అంతగా మీరు కావాలంటే కాదన గలనా?'

"థాంక్స్" విండుగా అందంగా చేతులు జోడించింది.

ముత్యాలహారం మెడలో వేసినంత ఆనంద మయింది తనకి!

ఆ రోజు ఎన్నిసార్లు వద్దనుకున్నా ఆమెరూపం, మాట పదేపదే గుర్తుకురాసాగాయి. తన్ని తనే తిట్టుకున్నాడు — మీనాక్షికి అన్యాయం జరుగుతోందని! "ఆఁ, ఊరికే జ్ఞాపకంవచ్చిన ఆడవాళ్లంతా మనవాళ్లయిపోతే ఇంకా లేనిదేముంది? అయినా అందంగా ఉన్న గులాబీని చూసి ఆనందిస్తున్నాం. అలాగే అందాన్ని గౌరవిస్తాము అంతవరకే!" అని తన్ని తను సమాధాన పరుచుకున్నాడు.

ఆనాళ హాస్టలులో అందరూ తన్ని అభినందించే వారే! "మనవాడిని అరవింద రికార్డు అడిగింది గురూ, ఎలాగయినా యూనివర్సిటీ ఫస్టు రావలసిన వాడని పసిగట్టేసింది దన్నమాట! అదృష్టవంతుడివి బ్రదర్, కాఫీలు సరికించు అందరికీ" అన్నారు.

మొదట వాళ్లమాటలకి అసహ్యంవేసినా తన మనస్సులోమాత్రం అవ్యక్తానందం పొందాడు.

"ఎవ్వరినీ లక్ష్యపెట్టనిది నిన్ను ప్రత్యేకించి పుస్తకాలిమ్మని అడిగిందంటే ఏమిటోయ్ భగవాన్లూ! మాబోంట్లు ఆ అమ్మాయి కటాక్షవీక్షణాలకోసం ఎన్నాళ్ళుగా ఎదురుచూస్తున్నామో తెలుసా?" అని వాళ్లన్నప్పుడు తనకి తెలియకుండానే తను గర్వపడ్డాడు "అయితే అంత అపురూపమున్న మాట ఆమెచిరునవ్వు!" అని.

ఆ పరిచయం అంతటితో ఆగకూడదని భగవంతుడ్ని ప్రార్థించాడు. భగవంతుడు తనమొర విన్నాడు కూడా!

తెల్లవారింది

ఆమెతోటి పరిచయం ఆ మరుసటి సంవత్సరం స్నేహంగా మారింది. ఆనర్సులో ఫస్టుక్లాసు, రాంకు రావడంవలన తను ప్రొఫెసరుదగ్గర ఎమ్మెస్సీకి రిసెర్చిలో జేరాడు. అరవింద రెండో సంవత్సరం ఆనర్సులోకి రావడం జరిగాయి. ఆసంవత్సరంలో మొదట లాబరేటరి దగ్గర, వరండాల్లో చిరునవ్వులు బీచిలో "నమస్తే ఎందాకా" లుగా రూపొంది ఆతరువాత కలిసి బీచికి వెళ్ళడంగా మారింది.

అనుక్షణం తను మీనాక్షికి ఏదో అన్యాయం చేస్తున్నానని అనుకుంటూనే అరవిందతో పరిచయం పెంచుకున్నాడు. చివరికి ఆ సంవత్సరం ఎమ్మెస్సీ పూర్తయేసరికి తన మనస్సుని ఒకచోట కేంద్రీకరింపకపోతే ఈ ఆకర్షణలోపడి కొట్టుకుపోతానని భయపడ్డాడు కూడా! అందుకే ఇంటికివెళ్ళిన వెంటనే ముహూర్తం పెట్టించేయమని అడిగేద్దామనుకున్నాడు. కాని భగవంతుడు కూడా దానికి ఒప్పుకోలేదు.


అమ్మమ్మ పోవడంతో సంవత్సరందాకా పెళ్ళిళ్లేదని తీర్మానించారు.

ఇటువంటి సాకులకోసమే ఎదురుచూస్తున్న అతను మనసులో తృప్తిగా నిట్టూర్చాడు. "నీ ప్రయత్నలోపం లేదు. ఈక్షణంలో కట్టుకుంటే మీనాక్షి మెడలో తాళికట్టేసేవాడిని కాని ఈఅవాంతరం వచ్చింది. కాబట్టి దేవుడికికూడా మాఇద్దరి వివాహం ఇష్టంలేదన్నమాట! "అని తీర్మానించుకొని సంతృప్తిపడ్డాడు. వెంటనే ఆమనస్సు అరవింద మీదికి పోయింది. ఎంతో ప్రయత్నంమీద అరికట్టున్న తన మనస్సుని అరవింద పూర్తిగా ఆక్రమించుకుంది.

ఇద్దరిని పోల్చుకున్నాడు. మీనాక్షిలో మామూలు అందం మాత్రమే ఉంటే అరవిందకి ఆకర్షణ, విద్య ఇవన్నీ తోడయాయి. తను చదువుకున్నవాడు. అదృష్టం బాగుంటే ఫారిన్ పోవడంకూడా ఖాయం. కాబట్టి తన భార్యకూడా బాగా చదువుకున్నదై ఉండాలి. ఇందులో మీనాక్షిని అన్యాయం చేయడం అన్న ప్రసక్తేలేదు. అంతగా ఉంటే తనకన్న అన్నివిధాలా ఎక్కువ ఆస్తిపాస్తులున్న వాడిని తనే వెతికి తెస్తాడు ఆమెకి!" తర్కించుకుని ఒకనిర్ణయానికి వచ్చాడు.

అక్కడినుంచి మరింత స్వేచ్ఛగా అరవిందతో తిరగసాగాడు. ఆమె ఫైనలియరులో ఉండగా తను డాక్టరేటుకి రిసెర్చిచేస్తూ డిమాన్‌స్ట్రేటరుగా పనిచేస్తున్నాడు అక్కడే. రోజూ ఇద్దరూ కలిసి షికార్లకి, సినిమాలకి పోతూండేవారు. యూనివర్సిటీ అంతా తమిద్దరి విషయం నిశ్చయమైపోయినట్టే తీర్మానించుకుని కలిసి తిరుగుతున్నా ఆట్టే పట్టించుకునే వారు కాదు. కాకపోతే అరవిందతో కలిసి తను ఉండగా తను మిత్రుల కండ్లలో ప్రస్ఫుటంగా కనబడే ఈర్ష్యకి మాత్రం తన నవ్వుకునేవాడు! అరవింద అంత అందమయినది! తను ఏనాడో మహాపుణ్యం చేసుకుంటే ఇంతటి అందం లభిస్తోందని మురిశాడు!


అరవిందకి పెద్దపరీక్షలు ఇంకొక నెల ఉన్నాయనగా ఇంటి దగ్గరనుంచి తనకి వైరొచ్చింది—బయలుదేరి రమ్మని. దాని అంతరార్థం ఊహించేందుకు తన కాట్టేసేపు పట్టలేదు కూడా! "ఏముంది, నేను మీనాక్షిని చేసుకోలేనని, అరవిందే నా సర్వస్వం అని చెప్పి తిరుగుబండి ఎక్కేస్తాను. నాన్నగారు కోప్పడతారు! .... ప్చ్, ఏం చేదాం—ఎంత కాకపోయినా ఇంకో రెండు మూడేళ్లలో డాక్టరేట్ కాబోతున్నవాడిని ఇంత భయం దేనికి?"




మెక్లీన్స్


పళ్లను అతితెల్లగాజేయును అని ఋజువు చూచుకోండి

1 దానిని తడమండి:
జిగటగా అంటుచున్న పొర తగులు చున్నదా? సహజ తెలుపును అది దాచివేయుచున్నది. ఇప్పుడు బ్రష్‌తో తోమండి. మెక్లీన్స ఆహారము ఎట్లు పూర్తిగా తొలిగించి వేయుచున్నదో చూడండి.



2 దానిని రుచి చూడండి:
మీరు సరిగ్గా చవిచూచునట్టి జలదరించే పరిశుభ్రత గల రుచి; మెక్లీన్స్‌లో వున్న మూడు చురుకైన పదార్థములు పని చేయుచున్న సమటకు నిదర్శనం ... మీ పళ్లను భద్ర పరచుచున్నవి, కాపాడుచున్నవి, తెల్లగా చేయుచున్నవి.





3 దానిని చూడండి:
మీ చిరునవ్వుం తెలుపును చూచుటలో మీ కళ్లే మిరిమిట్లు గొలుపును! మెక్లీన్స్ టూత్‌పేస్టు మీ పళ్లను ఇంతకు ముందుకంటె ఎక్కువ అతి తెల్లగా చేయును. దీనిని మీరే ఋజువు చూచుకోండి!

తెల్లదైనా లేక క్లోరోఫిల్‌తో

గూడినదైనా నేడే మెక్లీన్స్‌ను వాడనారంభించండి, ఇప్పుడు ధారాళంగా లభించుచున్నది

HMTP/UP/4/61-TEL

క్లైమషుకాగా నవ్వి "నా పరీక్షల టైముకి వస్తారు కదూ!" అని దీనంగా అడిగిన అర వింద తో "ఎల్లుండి సాయంత్రం బీచిలో నీతో ఉండనూ" అని చెప్పి బైలెక్కాడు. అనుకున్నట్టు గానే విషయం కదిపారు నాన్నగారు—

"మీ అమ్మమ్మ పోయి సంవత్సరం పూర్తి కావ స్తోంది. కాబట్టి రేపు వేసవికాలంలో ముహూర్తం పెట్టించేస్తున్నాను. నీతో ఉరికే చెబుదామని పిలిపించాను" అన్నారు.

ఎంతగా మాటలు వల్లెవేసుకున్నా ఆయన ముందు మాట్లాడటం తన కెప్పటికీ పెద్ద పరీక్షవంటిదే! కాని తప్పదు జీవితసమస్య — "నాకీ పెళ్లి వద్దు" అన్నాడు గొణుక్కుంటు న్నట్టు.

ఇంట్లో హాహాకారాలు చెలరేగాయి. ఏదో కలలోనైనా ఊహించనిది జరిగినట్టు ఎక్కడివా ళ్లక్కడ స్రూన్నడిపోయారు. కాని నాన్నగారు మాత్రం ఈ సమాధానం ముందే ఊహించిన వారిలా—"ఈ వ్యవహారం కొంత వినబట్టే ఇలా నిన్ను పిలిపించాను—తాడో పేడో తేలుద్దామని! ఏమిటిరా మీనాక్షిలో లోపం—బంగారంలాంటి పిల్ల! మొదటినుంచీ నువ్వే తన సర్వస్వం అని నమ్మిందే. ఇప్పుడు నువ్వు కాదంటే దాని జీవితం ఏమయిపోవాలి? ఊరు, వాడా అందరికీ తెలుసాయె మీరిద్దరూ కలిసి తిరగడం — ఇప్పుడు దా న్నెవడు చేసుకుంటాడు? పెడవ్వేషాలు వేయకు" అన్నారు గట్టిగా.

తనకి కూడా మొండిధైర్యం వచ్చింది.

"నేను చదువుకున్న పిల్లని చేసుకోవా లను కుంటున్నాను" అన్నాడు.

"అవునవును. అక్కడెవతినో పట్నావుటగా కులం, గోత్రం లేనిదాన్ని — దానితో ఊరేగు. ఇదుగో చెబుతున్నాను విను. పెద్దవాళ్ల మాటని కాదన్నవా డెవడూ బాగుపడడు. మీనాక్షికి ఏం లోపం చూపించగలవురా? అందం తక్కువా? తక్కువంటే నీకు కళ్ళు లేవన్నమాట. స్కూలు ఫైనలుదాకా చదువుకుంది. సంసారులకి అంత కన్న చదువెందుకు? మనసు తెలిసిన పిల్ల! అయినా క్రితం సంవత్సరందాకా లేని లోపం మీనాక్షిలో నీకేం కనబడిందోయ్? నేను వేరే చెప్పేదేముంది. నామాట కాదనినవాడు నాకు కొడుకు కాదు. నేనయినా నిన్ను కానిపని చేయ మనటంలేదు. ఇన్నాళ్ళు నువ్వు ఒప్పుకున్నదాన్ని చేసుకోమంటున్నాను. ఇక వెళ్ళు" అని ఆయనే వెళ్ళిపోయాడు.

అమ్మ, మావయ్య—అంతా తన్ని నానా మాటలూ అన్నారు. ఏడ్చారు. నానా రభస అయింది. ఎరుగున్నవాళ్ళచేత చెప్పించారు.— కాని వారందరినీ చూస్తుంటే జాలి కలుగకపోగా "ఈ సన్నివేశాన్ని ఎదుర్కో గలిగాను. ఇక నాకు భయం లేదు. అరవింద నాది" అని సంతోషపడ్డాడు కూడా.

"బావని తప్ప ఇంకెవరినీ చేసుకోను" అని వయసొచ్చిన పిల్ల అలా తెగేసి చెబుతుంటే ఇప్పుడు నువ్వు కాదంటే దాన్నింకెవరు చేసు కుంటారు?" అన్నాడు మావయ్య.

తెల్లవారింది

తను మాట్లాడలేదు.

రాత్రి పడుకునున్నప్పుడు తన పాదాల మీదుగా వెచ్చగా ఏదో పడినట్లయి గబుక్కున మెలకువ వచ్చింది. లేచి చూశాడు.

మీనాక్షి!

"నువ్వా?" అన్నాడు ఆశ్చర్యంగా.

"అవును బావా — ఈ పాదాలదగ్గర నాకు చోటిస్తావని ఇన్నాళ్ళు కలలు కన్నాను. ఇప్పుడు.." అని ఆపేసింది.

ఆ చీకట్లోనే కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరగడం

అందరికంటే సంతోషంగా ఉండేవా రెవరు? అన్న ప్రశ్నకు సమాధానం కోరుతూ ఒక పత్రికపోటీ నిర్వహించింది. బహుమతిపొందిన సమాధానాలు ఇవి:

1) తృప్తికరంగా తన పని పూర్తిచేసుకుని ఈలవేస్తున్న కళాకారుడు.

2) ఇసుకతో ఇళ్లుకడుతున్న బాలుడు.

3) రోజంతా చాకిరీ చేసి, సాయంత్రం పాపాయికి నీళ్లు పోస్తున్న తల్లి.

4) ప్రమాదకరమైన ఆపరేషన్ చేసి రోగిని రక్షించి వచ్చిన డాక్టరు.

సి. తిరుమలేశ్వరరావు (ఒంగోలు)

గమనించాడు కాని చలించలేదు—తను ఈ ఆవేశా లకి లొంగిపోకూడదు అనుకుని గుండె దిటవు పరుచుకున్నాడు.

"నువ్వు పొద్దున అన్నమాటలు నిజమేనా బావా?" అంది జాలిగా.

"అవును మీనాక్షి, కలిసి చిన్నతనంనుంచి తిరిగాం—అందువలన నువ్వే నా భార్యవి అన్న దృష్టితో చూశాను ఇన్నాళ్ళు. కాని, నీకన్న అన్ని విధాల అధికమయినవ్యక్తి నాకు లభ్యమయిన ప్పుడు ఇది నా తప్పంటావా?" అనడిగాడు.

"కాదు బావా—ఎన్నటికీ కాదు. నువ్వు సుఖంగా ఉండటమే నాకు కావలసింది" అంది.

ఆమాటలకి సంతోషించాడేగాని దాని వెనక పిరాంటి వ్యధ ఉన్నదీ గ్రహించేందుకు అతనికి భయం వేసింది.

"చూడు మీనాక్షీ, నీకెప్పుడూ నాకన్న అన్ని విధాలా మంచివాడిని చూసే బాధ్యత నాదే! సరేనా?"

పేలవంగా నవ్వి "కృతజ్ఞురాలిని బావా, ఈ మాటలు నీ నోటవెంట విందామని వచ్చాను. సెలవు" అని చీకట్లోకి జారిపోయింది.

కొండంత బరువు దింపినంత ఆనంద మయింది తనకి. అరవిందకి తనకి మధ్య ఇక నెటువంటి అడ్డంకులు లేవు.

మర్నాడే ప్రయాణమై వైజాగ్ వచ్చాడు. తన్ని చూడగానే—

"రక్షించారు — నా పరీక్షలయేదాకా రారేమో నని భయపడుతున్నాను" అంది అరవింద నవ్వుతూ.

బెదిరిన లేడిలాంటి ఆమె చూపులకి తన్మయు డయిపోయాడు. జరిగినదంతా చెప్పేద్దా మను కున్నాడుగాని పరీక్షలముందు ఆమెను 'డిస్టర్బ్' చేయకూడదని మానేశాడు.

ఆమెతోబాటు రాత్రింబవళ్ళు మేలుకుని పాఠాలు మారిపోశాడు.

"మీరు చాలా శ్రమపడుతున్నారు" అనేది మధ్య మధ్య అరవింద.

తను నవ్వుకునేవాడు. ఈ శ్రమ ఎవరికోసం? తనకోసమే! ఫలానా అతని భార్య ఫస్టుక్లాసు ఆనర్సు అంటే ఎంత గర్వకారణం!

లాబరేటరీలో తను డిమాన్స్ట్రేటరు గాబట్టి ప్రాక్టికల్స్ నాలుగు పరీక్షలకి అనుక్షణం ఆమె పక్కనే ఉండి చక్కని ఫలితాలు తెప్పించాడు.

ప్రొఫెసరుకి కూడా తనంటే అభిమానం — తను రిసెర్చి చేస్తున్నది కూడా ఆయన దగ్గరే! అందుకనే పరీక్షలయాక తన్ని పిలిచి "వ్వాట్ మిస్టర్ సుందర్, మీ అరవిందకి క్లాసు తెప్పి స్తున్నారే!" అన్నాడు నవ్వుతూ.

తను కూడా నవ్వి "నాదేముంది సార్, మీవంటి వారి దయ ఉంటే క్లాసు ఎంతసేపు" అన్నాడు— —'ఆ దయ' ఉంచమన్నట్టుగా.

అరవిందకి యూనివర్సిటీ సెకండు వచ్చింది! ఆనాడు తాను ఎంతో ఆనందించాడు. ఊరెళ్లిన అరవింద ఎప్పుడు వస్తుందా తన మనస్సులోనిది చెప్పేసి ఆ కాస్త అయిందనిపించుకుందామని ఎదురుచూశాడు.

వస్తూనే అంది అరవింద. "మీ సహాయానికి కృతజ్ఞురాలిని. మిస్టర్ సుందర్—బెంగుళూరులో సీటొచ్చింది. అక్కడికి వెళ్లిపోతున్నాను" అని.

తను తెల్లబోయాడు. అంతలోనే సర్దుకుని తన మనస్సులోని విషయాన్ని బయటపెట్టి "మనిద్దరి పెళ్లి ఎప్పుడెప్పుడని అంతా అడుగు తున్నారు అరవిందా — నేను నీకోసం ఎదురు చూస్తున్నాను" అన్నాడు.

"క్షమించండి సుందరంగారూ—మీతో చను వుగా తిరిగి అందరికీ అటువంటి అభిప్రాయం కలిగించినందుకు చాలా బాధపడుతున్నాను."

అదిరిపడ్డాడు తను "అంటే?" అన్నాడు.

(సశేషం)

అపోహ

26-వ పేజీ తరువాయి

కుంటాడా?......తను...... తనను......ఏం చేసినా పాపం......లేదు......అతను, "అయ్యా.......... అయ్యా......జాగ్రత్త! అంటూ తనవైపు చూస్తుండగానే తను కిటికీవెంబడి సీట్లోంచిలేచి, అప్పటికే ఇవతలికి రాబోతున్నాడు. అలా వస్తూండగానే అక్కడ పెట్టివున్న అతని డబ్బాను చూసి, దానిమీద కాలు పడకుండా కాలు యిలా పైకెత్తి అవతలికి వెళ్ళబోయాడు. కాని, తన ప్యాంటు చివర అవతలి గంజిపెట్టివుందేమో, డబ్బాపైన కట్టివున్న తీగకు గట్టిగా పట్టుకొని, దానిని నిర్దాక్షిణ్యంగా తోసివేసింది. అతను కింద ఒలికిపోతున్న సాంబారును చూచి, గబుక్కున వంగి, దాన్ని ఎత్తుకుంటున్నాడు. తను అలాగే నిశ్చేష్టుడై నిలబడివున్నాడు......

అతను తలఎత్తి, తనవైపు ఒక్కసారి చూశాడు. అబ్బ......ఆచూపు......ఆచూపు......తన హృదయాన్ని కదలించివేసింది......తన కళ్ళు చెమ్మగిల్లాయి. వళ్ళంతా చెమటలు పోశాయి. కాళ్ళూ, చేతులు గగుర్పొడిచాయి. బస్సులోని వాళ్ళంతా పోతే పోయిందిలే! ఇంకేం ఎత్తుకుంటావు. అసలా డబ్బాలో పోసికొనిరావటం ఏంటి. ఇంత రద్దీగా వున్న బస్సులో ఎక్కితే పోదూ మరి అంటూ, అతన్ని సాధించటం మొదలుపెట్టారు....కఠిన హృదయులు......

తనకు చాలా బాధ అనిపించింది. తనచేయి అప్రయత్నంగా జేబులో కెళ్ళింది. పెళపెళలాడే రూపాయినోటు చేయికి తగిలింది. దానిని పైకి తీయబోయాడు.

ఇంతలో కండక్టరు 'మీరు దిగండిసార్! టైం అయిపోతోంది' అన్నాడు. తను మారు మాటాడకుండా భారంగా అడుగులు వేసుకుంటూ దిగిపోయాడు. జేబులో రూపాయినోటు జేబులోనే వుండిపోయింది. గబగబా కాలేజీ దోవ పట్టాడు. తన మనస్సంతా వాడిమీదే వుంది. పరధ్యానంగా క్లాసులో లెక్చరరు పాఠం బిగిన్ చేసినా, ఆయన అనుమతి కెదురు చూడకుండా నేరుగా క్లాసులో కెళ్ళాడు. లెక్చరరు బోర్డుమీద ఏదో వ్రాస్తూండటంవల్ల తనను గమనించలేదు. స్టూడెంట్స్ మాత్రం తనవైపు అదోవిధంగా చూచారు. తను నెమ్మదిగావెళ్ళి, సెకండు బెంచిలో కూర్చున్నాడు. స్టూడెంట్సు గుసగుసలతో హాలంతా ప్రతి ధ్వనిస్తోంది. లెక్చరరు 'సైలెన్స్' అంటూ డస్టర్‌తో టేబిల్‌మీద కొట్టాడు. ఆ క్లాసు ఎలాగో గడిచి పోయింది.

కాలేజి వదిలిపెట్టగానే, యాంత్రికంగాయింటికి వచ్చేశాడు. తన గదిలో పుస్తకాలుపెట్టి మామూలు పనులన్నీ పరధ్యానంగానే చేసుకుపోయాడు.

అసలా బస్సులో ఒక్కరు కూడ తన వాక్కుమాటైనా అనలేదు. అందరూ యింకా అతన్నే ఆడిపోశారు. వాళ్ళు తన వొక్కడే విలదీసి, గట్టిగా నాలుగు చివాట్లు పెట్టినట్లయితే తన కిప్పుడీ మనస్తాపం వుండేదిగాదు......

తలెత్తి చూశాడు. ఎదురుగా ఆ ఏడు వర్ణాల విషన్‌లో కొన్న బుద్ధభగవానుని విగ్రహం కనిపించింది. తెల్లగా, ప్రశాంతంగా, బుద్ధభగవానుడు కూర్చొని వున్నాడు. బుద్ధ భగవానుడు...... అహింసాజ్యోతి......"అహింసా పరమోధర్మః" అని దేశదేశాలకూ చాటిచెప్పినమహనీయుడు. అహింస....హింస అంటే ప్రాణుల్ని చంపటమేకాదు. ఏ ప్రాణికయినా శారీరకంగాగాని, మానసికంగాగాని కష్టపెట్టటం కూడ హింసే అవుతుంది. ఇప్పుడు తను చేసింది అక్షరాల హింసే. ముమ్మాటికీ హింసే. అతనిని, అతని కుటుంబాన్ని కష్టపెట్టాడు. వారి నోటిదగ్గర ఆహారాన్ని నిర్దాక్షిణ్యంగా త్రోసివేశాడు. ఈ బుద్ధభగవానుడు జన్మించిన పవిత్ర భారతదేశంలో పుట్టిన తను యింత దుర్మార్గమైన పని చేశాడు. తన కా మహానుభావుని ఎదురుగా కూర్చొండే అర్హత కూడ లేదు. అనుకుంటూ కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు......

....

ఈ పాపానికి ప్రాయశ్చిత్తం లేదా?...... ఈ మనస్సంక్షోభానికి నిష్కృతి లేదా?...... లేదు......లేదు......లేదు....నువ్విలా కొంతకాలం ఈ శిక్ష ననుభవించవలసిందే.....అనుభవించవలసిందే అని దిక్కులన్నీ ప్రతిధ్వనించాయి. రామ్మూర్తి చెవులు మూసికొని వణికిపోతూ, కింద కూలబడ్డాడు. ఏ మూలనుండో "వుంది" ప్రాయశ్చిత్తం వుంది, లేకేం! అన్నది ఒక కంఠం. ఎక్కడవుంది..... లేదు......అని మిగతా కంఠాలన్నీ ఎదురు వాదన ప్రారంభించాయి. "రామ్మూర్తి! భయపడకు! నువ్వు! రోజూ అదే రూటులో వెళ్ళుతుంటావుకదా రేపు నడచివెళ్ళు. బజారులో ఎక్కడైనా ఆ వ్యక్తి కనిపించవచ్చు. అతని దగ్గరికివెళ్ళి క్షమార్పణ చెప్పుకాని ఒకటో రెండో రూపాయ లిచ్చెయ్.... ఆ వ్యక్తి కనిపిస్తాడని నమ్మకమేంటి? అని మిగతా కంఠాలన్నీ ఒక్కసారే ప్రశ్నించాయి. 'నమ్మకమే ముంది. సామాన్యంగా కనిపించవచ్చు. రేపు కాకపోతే ఎల్లుండి కనిపిస్తాడు. అతడు కనిపించేవరకూ ప్రయత్నించు రామ్మూర్తీ ప్రయత్నించు.....మరొక కంఠం వికటాట్టహాసం చేస్తూ, అతను కనిపించే లోపల నువ్వు శిక్ష అనుభవించటమే పూర్తి అవుతుంది. ఆ మాటలను మధ్యలోనే త్రుంచివేస్తూ, "ప్రయత్నం చెయ్, ప్రయత్నం చెయ్" అంటూ మొదటి కంఠం పెంపు తీసికొంది. మిగతా కంఠాలన్నీ ఒక్కసారి వికటాట్టహాసం చేశాయి.

రామ్మూర్తి పరితాపం యింకా ఎక్కువైంది. ఆ రాత్రంతా అలాగే ఆలోచించుకుంటూ, ఎప్పుడో వేకువజామున కొద్దిగా కన్ను కురికాడు. మరు రోజు ఏడుగంటలకు కాని లేవలేదు.

రోజూటికంటే త్వరగా భోజనంచేసి నడిచే కాలేజీకి బయలుదేరాడు. కాని, దోవలో అతను కనపడలేదు.

* * *

సారెం వదిరోజులు గడిచిపోయాయి. ఆరోజు 7—సి. బస్సులో కాలేజీకి వెడుతున్నాడు. కాని కూడ ఛౌరస్తా మీదుగా బస్సు పోతోంది. దూరంగా ఒక వ్యక్తి కనపడ్డాడు. తను అతన్ని చూడగానే గుర్తు పట్టగలిగాడు. గబగబా బస్సు ఫుట్‌బోర్డు మీద నిలుచున్నాడు. సమయుంచూసి మెల్లగాక్రిందకి దిగేశాడు. త్వర త్వరగా కాచిగూడ చౌరస్తా వైపు అడుగులు వేశాడు. మధ్యలోవున్న జనంలో నిలబడి నాలుగు వైపులా పరికించాడు. సరోజినిరోడ్డు వైపుకు గబగబా వెళ్ళాడు. కొంతదూరం వెళ్ళేసరికి ముందున వ్యక్తి చాలా త్వర త్వరగా ఏవేవో గొందుల్లో, నుంచి వెళుతున్నాడు. తన కా ప్రాంతాలన్నీ పూర్తి కొత్తగా వున్నాయి. తను గూడ అతన్ని అనుస రించే వెళుతున్నాడు. త్వరగా నడిచినా అతన్ని అందుకోలేకపోతున్నాడు. పిలుద్దామంటే పేరు తెలియదాయె! పిలిచినా అతనికేమని చెప్పటం వింటాడికదా? ఏదో ఒకటి చెప్పొచ్చులే అని ఆలో చించుకుంటూ, ముందుకు చూచేసరికి తను చాలా వెనుకబడిపోయాడనే సంగతి జ్ఞప్తికివచ్చి, త్వరగా అడుగులు వేయసాగాడు.

ఆ ముందరి వ్యక్తి ఒక పూరిపాక దగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు. తనుగూడా ఆ పాకను సమీపిస్తూ, అక్కడవున్న కుండలూ, అవీ చూసి అది కల్లు, సారాయి మొదలైనవి అమ్మే దుకాణమై వుంటుం దని గ్రహించాడు.

ఇంతలో ఆ వ్యక్తి ఒక ముంతను తీసికొని పోతుండగా దుకాణదారుడు అతని చేతిలో ముంతను పీక్కున్నాడు. ఆ వ్యక్తి దుకాణదారుని రెండ చెళ్ళు మనిపించాడు. అలా కొంతసేపటికి ఇద్దరూ పెద్దగా అరుచుకుంటూ, కొట్లాడుకోసాగారు. తను అలాగే నిశ్చేష్టుడై చూస్తూ, నిలబడిపోయాడు.

వీళ్ళ అరుపులు విని, లోపల గుడిసెలో వున్నారు కాబోలు కొంతమంది గబగబా బయటికి వచ్చారు. వాళ్ళంతా తూలుతూ వున్నారు. కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి. వాళ్ళందరూ కలసి దుకాణదారుని, అతనిని, కొంతసరిచి, అసలు విషయం అడిగారు. వాళ్ళు కొంత ఉర్దూలోనూ, కొంత తెలుగులోనూ చెప్పారు. నేను మాత్రం మీకంతా తెలుగులోనే చెప్పేస్తాను.

ఆ దుకాణదారునివద్ద యితను రోజూ త్రాగుతూ వుంటాడనీ, యిప్పటికే చాలా అప్పు పడ్డాడనీ, లేవు లేవని రోజులు గడుపుతున్నాడనీ ఈరోజు యివ్వకపోతే సారాయి యివ్వననేసరికి తనమీద తగవు కొస్తున్నాడనీ, ఆ దుకాణదారుడు వివరిం చాడు. తనకు దూరపు బంధువైనందున, తలకు మించి అప్పులు చేయకుండా యింక డబ్బు వుంటే త్రాగు, లేకపోతే వూరుకో. యిప్పటివరకూ చేసిన అప్పు తీర్చకపోయినా ఫర్వాలే''దని చాలా రోజు ల్నించి చెపుతున్నా, వినక రోజూవచ్చి గోలచేసి త్రాగి పోతున్నాడని చెప్పాడు.

అక్కడ వాళ్ళంతా కలిసి, అతనిని తిట్టసా గారు. కొంతసేపటికి అతను వారికి కూడా ఎదురు తిరగటంవల్ల వాళ్ళు తన్నబోయేసరికి దుకాణదారుడు, వాళ్ళను వారించాడు.

ఇంతలో ఎదురుగావున్న గుడిసెలోనుంచి ఒక స్త్రీ ఏడుస్తూవచ్చి, తన భర్త నేమీ చెయ్యవద్దని వాళ్ళను బ్రతిమాలుకొంది.

అతను ఆమె దగ్గరికివెళ్ళి, "ఈ కల్లుకొట్ల ఏడుపులు కట్టిపెట్టి, తాళా లిట్టెయ్య" అన్నాడు.

"ఎందుకు మల్ల తాగటానికేగా. నా జేబ్లో అసలు పైసలే లేవు."

"ఎందుకులేవు? నిన్న మీ అయ్యొచ్చాడుగా. ఇయ్యలే?"

"……………………"

"ఇయ్యనే ఇయ్య"

"నేను ఇయ్యను."

"ఇయ్యవా?" అంటూ గబగబా వెళ్ళి, ఆమె గొంతు పట్టుకున్నాడు. పక్కనున్నవాళ్ళంతా కలిసి అతని చేతులు తప్పించి, యివతలికి లాగుతున్నారు. భార్యను ఏవో బండబూతులు తిట్టుకుంటూ తిడుతున్నాడు.

ఆరోజు బస్సులో……అతనేనా?……ఇతను! ఇత నికి ద్రోహం చేశాననేనా తన్నిన్నాళ్ళు బాధపడింది? అవును. అతనే ఇతను. తన కళ్ళు తనను మోసం చేయలేవు. తనా రోజు రూపాయి నోటివ్వివుంటే ఆ రూపాయి నోటుకూడా ఏ కల్లు దుకాణదారునికో ముట్టివుండేది. తనివ్వకపోవటమే మంచిదయింది.

అతని చేతులను అంతా కలిసి గట్టిగా పట్టు కొన్నారు. భార్య ఎదురుగా నిల్చొనివుంది. ఆమె కళ్ళు తుడుచుకొంటూ, "ఎవరెవరిళ్ళకాడనో తిరుగు తుంటాదయ్యా! నిన్న పొద్దుగాలనుంచి యింటికే రాలేదు." అంటోంది.

"నోరు ముయ్యే. నీ కా యింకటేసుగాడిఎంట సినిమా కెళ్ళలే. వాడు పచ్చపూల రెయిక కొనిస్తే తొడుక్కోలే, దొంగముండా!" అంటూ తన ఎడం కాలితో ఆమెను గట్టిగా తన్నాడు. ఆమె కుప్పలాగా నేలమీద పడింది.

తనింక అక్కడ నిలవలేకపోయాడు. గబగబా దగ్గరగా అగుపించిన దోవలగుండా బయలుదేరాడు. అంతవరకూ ఆమెమీద కొంత జాలి గలిగిందికాని, చివరలో అతనన్న మాటలవల్ల ఆ జాలి గూడ హరించిపోయింది. ఇప్పుడు తన మనస్సు తేలిక పడింది. అతనినోటిదగ్గర ఆహారాన్ని పోగొట్టి, తగిన ప్రతిఫలాన్నివ్వలేకపోయాననే బాధ యిప్పుడు కలగటంలేదు……అనుకుంటూండగానే బస్సుస్టాపు దగ్గర నిలబడివున్న బస్సు కనిపించింది. గబగబా రోడ్డు క్రాస్‌చేసి, అప్పుడే కదిలిన బస్సులో ఎక్కా డు. బస్సులో ఎక్కువ మంది ప్రయాణీకులు లేకపోవటంవల్ల హాయిగ్గా తేలిగ్గా వున్నట్టు ట్రంకు రోడ్డుమీద దొర్లిపోతోంది. ★

నీ వువ్వు చూడకుండా పోలేదు. చూడు ఆతా క్రాంక్రాంతం నీ అడుగులు తొక్కిన దారినే నీతోటి మానవులు అనుసరిస్తున్నారు! ఈ అద్భుతాల అవలోకనానికి నీ కళ్ళకేకాక ఇతర నేత్రాలకు కైతం అవకాశం ఏర్పాటుచేశావు! వరుసగా దొక్కిన నీ పేరు యాత్రికుడికి—అతనికి తగినంత ధైర్యం ఉంటే — లక్ష్యానికి మార్గదర్శిగా ఉంటోంది. నీ పేరే భూగోళకేంద్రంలో నీ స్వహస్తంతో చెక్కి కనిపిస్తుంది. వరే! నేనూ ఈ గ్రానైట్ ఇతిహాసంమీద నా సంతకం పెడ్తాను! ఈ సముద్రతీరం వద్ద నువ్వు కనిపెట్టిన ఈ అంతరీపానికి సాక్నుస్సెమ్ అంతరీపమని పేరుపెడ్తున్నాను!"

ఈ మాటలు — పోనీ, ఇంచుమించు ఈ మాటలే — వింటూఉంటే నాకూ ఉత్సాహం కలిగినది. అంతా మరిచిపోయాను, ఇంతవరకూ మా ప్రయాణంలోని ప్రమాదాలు, ఇక తిరుగు ప్రయాణంలో మమ్మల్ని ఎదుర్కొనపోయేవి— అన్నీ. ఒకరు చేసిన పని మేముమాత్రం ఎందుకు సాధించకూడదు అనుకున్నాను. మానవ ప్రయత్నానికి లొంగనిది ఏదయినా నాకూ సాధ్యం అనిపించినది.

"పద పోదాం! పద పోదాం!" అని అరిచాను.

ముందుకి ఉరికాను, కాని ప్రొఫెసర్‌గారు వారించాడు: తొందరమనిషి ఆయనే, కంగారు పడక శాంతించమని అడిగాడు.

"మొదట హాన్స్‌వద్దకు వెడదాం" అన్నాడు. "తెప్ప ఇక్కడికి తీసుకువద్దాం."

ఆయన ఆజ్ఞ ఉచితంగా ఉన్నదని గ్రహించి, ఇష్టంలేకపోయినా, శిరసావహించాను. ఆరాత్రి తీరం వెంబడే శీఘ్రంగా నడిచి వెళ్లాను.

"పెదనాన్నా, ఇంతవరకూ మన అదృష్టం బాగా కలిసివచ్చిందని ఒప్పుకుంటావా?" అని అడిగాను నడుస్తూనే.

"అంతేనంటావా, ఆక్సెల్?"

"ఆ! తుపానుకూడా సరియైన దారిమీదనే నడిపింది. ఆటే తుపాను! మళ్లీ ఈ తీరానికే తిరిగి తీసుకువచ్చింది; లేకపోతే అవతలి ఒడ్డుకి వెళ్లిపోయి ఉండేవాళ్లం! అప్పుడు మనగతి ఏమయ్యేది? సాక్నుస్సెమ్ పేరు కనిపించేదేకాదు! ఎక్కడో సముద్రతీరంమీద దిగబడిపోయి ఎటూ వెళ్లలేకపోయేవారం!"

"అవును ఆక్సెల్ విధి మనవైపే ఉంది! దక్షిణదిక్కు ప్రయాణం చెయ్యబోయి ఉత్తరం వైపు వెళ్లిపోయాము. సాక్నుస్సెమ్ అంతరీపం చేరుకున్నాము. అయినా ఈ విచిత్రసంఘటన అర్థం నాకు తెలియటంలేదని ఒప్పుకోవాలి."

"తెలియకపోతేనేం? ఉపయోగపడటమే ముఖ్యం!"

"అవుననుకో అబ్బాయ్, కాని ...."

"కాని, మనం వెళ్లేది ఉత్తరం వైపు. రష్యా, స్వీడెన్, సైబీరియాలకింద ప్రయాణం చేస్తున్నాం. నా కదే చాలు!"

"అవును ఆక్సెల్ నువ్వు చెప్పింది బాగానే ఉంది. అంతా మనమేలు కొరకే. ఈ సముద్రం

భూగర్భంలోనికి సాహసయాత్ర

24-వ పేజీ తరువాయి

మనల్ని అడ్డంగా తీసుకుపోయేది కనుక పనికి వచ్చేది కాదు. కిందకి దిగాలి. ఇంకా కిందకి! భూగోళకేంద్రం చేరుకొనడానికి మనమింకా నాలుగువేల అయిదువందల మైళ్ళు మాత్రమే ప్రయాణం చెయ్యాలి!"

"ఇంతేనా!" అని అరిచాను. "దానిని గురించి మాట్లాడటమే అనవసరం! పోదాం పద!"

ఈ 'సాహస సంభాషణ' జరుగుతూ ఉండగానే మా వేటగానిని కలుసుకున్నాము. బయలుదేరటానికి అంతా సిద్ధంగా ఉన్నది. మా సామానంతా తెప్పమీద ఉన్నది. మా, మా స్థానాల్ని

"నీ చిన్నప్పుడు తాతయ్య నిన్ను కొట్టేవాడేనా?" చంద్రం తండ్రి నడిగాడు.

"కొట్టటమా! డొక్క చీరేసేవాడు."

"తాతయ్యతండ్రి తాతయ్యను కొట్టేవాడేనా?"

"ఆ. కొట్టేవాడే"

"మన వంశంలో ఈ రాడీశనం తప్పదన్నమాట!" చంద్రం నిట్టూర్చాడు.

జె. సుందరరావు (తెనాలి)

ఆక్రమించుకున్నాము. తెరచాప ఎత్తేసి, హన్స్ తెప్పతీరం వెంబడే సాక్నుస్సెమ్ అంతరీపం వద్దకు తీసుకుపోయాడు.

గాలి అనుకూలంగా లేక ఎన్నోచోట్ల, తెప్ప మా చేతికర్రలతో ముందుకు తోయవలసివచ్చినది. నీటిమీదకు పొడుచుకునివచ్చిన రాళ్ల చుట్టి వెళ్లవలసివచ్చినది. కాని, మూడుగంటల తర్వాత మాకు అనుకూలంగా ఉన్న చోటు చేరుకున్నాము.

నేను ముందుగా నేలమీదకు ఉరికాను. నా తర్వాత మా పెదనాన్న, ఆయనవెంట మా అయిస్‌లాండర్ దూకారు. నా ఉత్సాహావేశాలు ఈ ప్రయాణంవల్ల చల్లబడలేదు సరికదా మా 'పడవ' తగలబెట్టేసినట్లయితే వెనుదిరిగేందుకు అవకాశం ఉండదనికూడా అన్నాను. మా పెదనాన్న ఒప్పుకోలేదు. ఆయన చాలా నిలకడగా ఉన్నాడు.

"పోనీ, కాలం వృథాచెయ్యక ముందుకు పోదాం" అన్నాను.

"ఉండు, ముందు మన పరిసరాలు పరిశీలించి, తాటి విచ్చెనలు బయటకు తియ్యాలేమో చూద్దాం!"

మా పెదనాన్న తనచేతిలోని విద్యుద్దీపం 'వెలిగించి' మాముందు ఇరవై అడుగుల రాతిగోడకి ఉన్న ద్వారంవైపు నడిచాడు. మేము ఆయనవెంట నడిచాము.

ద్వారం ఇంచుమించు వలయాకారంలో ఉన్నది. వ్యాసం సుమారు అయిదు అడుగులు కలిగి ఉన్నది. లోపల సొరంగం చీకటిగా కనిపించినది. నేలమట్టంగా ఉన్నది కనుక తేలికగానే లోపలికి ప్రవేశించాము.

ఆరు అంగలు ముందుకు వేశామోలేదో మాకు ఎదురుగా ఉన్న ఒక పెద్ద రాతిబండ అడ్డువచ్చి ఆగిపోయాము.

"దిక్కుమాలినరాయి!" అని కోపంగా అరిచాను, ఈ అవరోధం చూసి.

అన్నివైపులా వెతికిచూశాము కాని లాభం లేకపోయినది. ఎటూ దారిలేదు. దారి చీలిపోలేదుకూడా. నేను నిరాశతో నిండిపోయాను. ఈ అడ్డంకి నిజం అని అంగీకరించలేకపోయాను. వంగి రాతిబండక్రింద ద్వారం ఏమయినా ఉన్నదేమో అని చూశాను. లేదు. పైనా అంతే. హాన్స్ దీపం తీసుకుని గోడ వెతికిచూశాడు. దారి ఏదీ కనిపించలేదు. అవతలకు వెళ్లే ఉపాయం దొరకలేదు.

క్రింద కూర్చున్నాను: మా పెదనాన్న ఇటూ అటూ నడిచాడు.

"సాక్నుస్సెమ్ ఏం చేశాడు?" అని అడిగాను.

"అవును," అన్నాడు మా పెదనాన్న. "అతనూ ఈ రాతితలుపుముందే ఆగిపోయాడా?"

"లేదు, లేదు!" అన్నాను ఆవేశంగా. "ఇటీవల ఏదైనా భూకంపం వచ్చి ఈ బండ అడ్డుపడి ఉంటుంది. సాక్నుస్సెమ్ యాత్ర జరిపి ఎన్నో సంవత్సరాలయిందికదా! ఈ దారి వెంబడే ఒకప్పుడు లావాపారి ఉండాలి. పైన గ్రానైట్ కప్పు ఎలా గీతలు పడిపోయిఉందో చూడు. ఈ అడ్డంకి సాక్నుస్సెమ్ ఎదుర్కొనలేదు. మనం దానిని దాటలేకపోతే భూగోళకేంద్రం చేరుకునేందుకు తగము!"

ఇలా వాగుకుంటూ పోయాను. ప్రొఫెసర్‌గారి పిచ్చి నాకు పట్టుకుంది. పరిశోధన ఆకర్షణ నన్ను ఆవహిస్తున్నది. గతం మర్చిపోయాను. భవిష్యత్తు లెక్కచెయ్యలేదు. నన్ను మింగివేసిన గోళం యొక్క పైభాగాల సంగతే నాకు అనవసరమయిపోయినది — నగరాలు, పల్లెలు, హంబర్గ్, కీనిగ్‌స్ట్రాస్, బహుశ నేను భూగర్భాంతరాళాలలో తప్పిపోయాననుకుంటున్న మా గ్రౌబెన్; ఇవన్నీ ఈశామె.

"సరే" అన్నాడు మా పెదనాన్న. "దారి చేసుకుందాం. పారలతో ఈరాతిని పగలగొట్టేద్దాం!"

"పారలు చాలవు!" అని అరిచాను.

“అయితే—”

“తుపాకిమందు వాడేద్దాం! తునాతునకలుగా పేల్చివేద్దాం!”

“అవును, తుపాకిమందు సరిపోతుంది.”

“రాతిముక్క కొంచెం తొలగించటమేకదా!”

“హాన్స్, కానీ!” అని అరిచాడు మా పెద నాన్న.

అయిస్‌లాండర్ తెప్పవద్దకు వెళ్ళి కావలసిన పరికరాలతో తిరిగివచ్చాడు. తుపాకిమందు కూరేందుకు గూడు త్రవ్వడం చాలా కష్టమయి ఊరుకున్నది. ఏభై పవున్ల మందు పట్టే గూడు త్రవ్వాలి!

నా ఉద్రేకం అధికమయిపోయినది. హాన్స్ పనిచేసుకుంటూ ఉండగా గుడ్డచుట్టలో మందు నింపి వత్తి తయారుచేస్తూవుంటే మా పెద నాన్నకి సహాయపడ్డాను.

“వెళ్ళిపోతాం!” అన్నాను.

“వెళ్ళిపోతాం!” అన్నాడు మా పెదనాన్న కూడా.

రాత్రి పన్నెండుగంట అయ్యేసరికి మా పని పూర్తి అయినది. తుపాకిమందు గూటిలో కూరాము. వత్తి సొరంగం అవతలకు తీసుకుని వెళ్లాము.

ఈ ఏర్పాటు ఒక నిప్పురవ్వకి అంటుకునేది కాదు.

“రేపు” అన్నాడు ప్రొఫెసర్‌గారు.

ఇంకా ఆరుగంటలు ఆగాలి, అనుకున్నాను!

41

మరునటిదినం గురువారం, ఆగస్టు 27 మా పాతాళయాత్రలో ఒక ముఖ్యమయిన తేదీ. దాని విషయం జ్ఞాపకంతెచ్చుకుంటే నా గుండెదడ ఇప్పటికీ ఎక్కువ అవుతుంది. ఇక్కడ మా తర్కం, విచక్షణ, తెలివి తేటలూ, ఏవీ పని చెయ్యలేకపోయాయి. పాతాళలోకపు సంఘటనలలో చిక్కుకుని నిస్సహాయులమయిపోయాము.

ఆరుగంటలకు లేచాము. గ్రానైట్ అవరోధం ఛేదించేందుకు తుపాకిమందు పేల్చేసమయం సమీపిస్తున్నది.

వత్తి వెలిగించే గౌరవం నాకు దక్కనీయమని వేడుకున్నాను. అంటుకున్నతర్వాత తెప్పమీది నా సహచరులను చేరుకోవాలని నిశ్చయించుకున్నాము. తెప్పమీద సామాను దించలేదు. మందు పేలినప్పుడు మాకేమీ ప్రమాదం రాకుండా సముద్రంమీద కొంతదూరం వెళ్ళాలనుకున్నాము—ఈ పేలుడు శక్తి మరీ అధికం అవవచ్చు.

మా లెక్కల ప్రకారం వత్తిపూర్తిగా కాల టానికి పది నిముషాలు పడుతుంది. అంటే, తెప్ప మీదకు తిరిగి వెళ్ళిపోయేందుకు సరిపోయే వ్యవధి ఉన్నదన్నమాట.

నా పాత్ర నిర్వహించటానికి సిద్ధంగా ఉన్నాను కాని, లోపల భయంగానే ఉన్నది.

శీఘ్రంగా భోజనం ముగించి మా పెదనాన్నా, వేటగాడూ తెప్పమీదకు ఎక్కి కూర్చోగా నేను ఒడ్డుపైనే ఉండిపోయాను. వత్తి వెలిగించేందుకు ఒక లాంతరు ఇచ్చారు.

“పని ముగించుకుని తొందరగా వెనక్కి తిరిగి రావోయ్” అన్నాడు మా పెదనాన్న.

“భయపడకు పెదనాన్నా. అలాగే చేస్తాను.”

ద్వారంవద్దకు వెళ్లాను. లాంతరు తెరిచి వత్తి మొన పట్టుకున్నాను.

ప్రొఫెసర్‌గారు చేతిలో క్రోనోమీటర్ పట్టు కుని ఉన్నారు.

“సిద్ధంగా ఉన్నావా?” అని కేకవేశాడు.

“సిద్ధంగా ఉన్నా.”

“సరే అబ్బాయ్, అంటించు!”

వత్తి త్వర త్వరగా ‘దివ్వకళిక’తో అంటించి, అది చిటపటలాడటం ప్రారంభించగానే సముద్రతీరం పైపుకి పరుగుతీశాను.

ఒక్క తోపుతో హాన్స్ తెప్ప నీటిలోనికి పంపించి వేశాడు. సుమారు నూట ఇరవై అడుగుల అవత లకు వెళ్లాము.

ప్రొఫెసర్‌గారు క్రోనోమీటర్ మీదనుంచి దృష్టి మరల్చలేదు.

“అయిదే అయిదు నిముషాలు” అన్నాడు. “ఇప్పుడు నాలుగు. ఇప్పుడు మూడు.”

నా నాడివేగం నూటఇరవై దాటింది.

“మీరు నాకు రు. 20 అప్పు ఇస్తానని చెప్పి, రు. 10మాత్రమే ఇచ్చారనుకోండి. అప్పు ఏమవు తుంది?” అని ఒక ఇల్లాలు భర్తను ప్రశ్నించి తనకు తనే సమాధానం చెప్పింది. “మీకు నేను రు. 10 బాకీ ఉంటాను; నాకు మీరు రు. 10 బాకీ ఉంటారు; అప్పుడు ఎవరికి ఎవరూ బాకీ తీర్చాల్సిన అవసరం ఉండదు. అంతేగా!”

ఈ లెక్క బోధపడక అతడు తెల్లమొహం వేశాడు.

కె. సూర్యనారాయణ (ఒంగోలు)

“ఇప్పుడు రెండు. ఒకటి......! గ్రానైట్ అవరోధమా! తప్పుకో!” ఆపైన ఏమి జరిగి నది? ప్రేలుడుశబ్దం. వినలేదనుకుంటాను. కాని నా కళ్ల ఎదుట కొండ ఆకారం అకస్మాత్తుగా మారి పోయినది; తెరవతెరిచి విడిపోయినది. సముద్రతీరం పొడుగునా ఒక అగాధం తెరుచుకున్నది. సముద్రం ఉన్మాదంతో పెద్ద అలగా పొంగి తెప్పను గాలి లోకి ఎత్తివేసినది.

మేము ముగ్గురం పడిపోయాము. ఒక సెకండు లోపలే వెలుగుపోయి కారు చీకటి ఆవరించినది. నా క్రింద ఆధారం ఏమీ ఉన్నదీ తెలియలేదు — నా కాళ్ల క్రింద అనికాదు, మా తెప్పక్రిందనే. అది నేరుగా పడిపోతున్న దనుకున్నాను. నిజానికి అది అలా పడటంలేదు. మా పెదనాన్నతో మాట్లాడుదా మనుకున్నాను కాని — నీటి హోరుమీద నా మాటలు ఆయనకు వినిపించి ఉండవు.

చీకటి, శబ్దం, ఉరుకు ఇవన్నీ జరుగుతున్న ఏమిటో నాకు తెలియకుండా చెయ్యలేదు.

మేము కూర్చున్న రాతికిందుగా ఒక పెద్ద పళ్ళెం ఉన్నది. ప్రేలుడువల్ల ఇందులో ఒక భూకంపంవంటిది ఏర్పడినది. ఈభూకంపం మూలంగా ఏర్పడిన చీలికలోనికి సముద్రం ప్రవహిస్తున్నది. దానితోబాటు మేము కొట్టుకుపోతున్నాము.

మాపని అయిపోయినది.

ఒక గంట, రెండు గంటలు—ఎంత అని చెప్ప గలను!—ఇలా గడిచినది. తెప్పమీదనుంచి జారిపడి పోకుండా త్రాళ్ళు, ఒకరొకరి చేతులు పట్టుకుని కూర్చున్నాము. అది గోడలకు తగిలినప్పుడల్లా తీవ్రంగా అదిరిపోయేది. కాని ఈ కుదుపులు అంత అధికంగా లేకపోవటంతో మేము తేలి వెడుతున్న మార్గం విశాలమయినదని ఊహించాను. ఇది సాక్నుస్సెమ్ దారి అనటానికి సందేహంలేదు. కాని మా అజాగ్రత్తవల్ల మాతోబాటు ఒక సము ద్రం కూడా వస్తున్నది.

ఈ ఊహలు నా మెదడులో చూచాయగా మెది లాయని మీరు అర్థంచేసుకోవాలి. మా గమనం ఇంచుమించు పతనంగా ఉన్నది. మా ముఖాలకు తగులుతున్న గాలినిబట్టి మా వేగం అతి వేగమయిన “ఎక్స్‌ప్రెస్” బండి వేగం మించినది. ఈ పరిస్థితు లలో దీపం వెలిగించటం అసాధ్యమయిన పని. మందు పేలినప్పుడేమో విద్యుద్దీపం పోయినది.

అందుకనే, నా దగ్గర ఒక దీపం వెలగగానే చూసి ఆశ్చర్యపడిపోయాను. ప్రశాంతమయిన హాన్స్ ముఖం కనిపించినది. మా వేటగాడు ఎలాగో చాక చక్యంగా లాంతరు వెలిగించాడు. దాని వత్తి ఆరిపోత టానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ భయంకర నిశీ థంలో పల్చని వెలుగు ప్రసరించినది.

మార్గం విశాలంగా ఉన్నదని సరిగ్గా ఊహిం చాను. రెండుగోడలూ ఒకేసారి కనిపించే వెలుగు లేదు. మమ్మల్ని నెట్టుకుపోతున్న నీరు చాలా నిలు వుగా ప్రవహిస్తున్నది. దాని పైభాగం చూస్తూ ఉంటే అతివేగంగా ఎగిరిపోతూ, ద్రవరూపంలో ఉన్న బాణాల గుంపువలె ఉన్నది. ఇంతకన్నా సరి యైన ఉపమానము చెప్పలేను. సుడిగుండాలలో చిక్కు కుని తెప్ప గుండ్రంగా తిరిగిపోతూ ఉండేది. గోడలు సమీపించినప్పుడు లాంతరు ఎత్తిపట్టి, పొడుచు కుని వస్తున్న రాళ్లు మసకగా మా కళ్లముందు జరిగిపోవటంచూసి మా వేగం అందనా వేసేవాడిని. మావేగం గంటకి డెబ్భై మైళ్లు ఉంటుందను కున్నాను.

తెరచాప స్తంభం విరిగిపోయినది. దాని ప్రక్కనే వంగి కూర్చునివున్న నేనూ, మా పెదనాన్నా ఒకరి ముఖాల నొకరు నిస్సహాయంగా చూసుకున్నాము. ఊపిరిసలిపేందుకని గాలికి ఎదురుగా కాకుండా వెనుదిరిగి కూర్చున్నాము.

గంటలు గడిచిపోతున్నాయి. మాస్థితి మారలేదు కాని క్రొత్త చిక్కు ఒకటి కనిపెట్టాము.

మా సామాను సర్దబోయి, వాటిలో చాలావరకూ అదృశ్యం అవటం గ్రహించాను. సముద్రం మొదటి అఘాతానికే ఇది జరిగి ఉంటుంది! ఇక మాకు మిగిలి నది ఏమిటో తెలుకొనేందుకని లాంతరు చేతబట్టి పరిశోధనలు ప్రారంభించాను. దిక్సూచి, క్రోనో మీటర్‌తప్ప తక్కిన శాస్త్ర పరికరాలు పోయాయి. నిచ్చెనలు, త్రాళ్ళు వీటిలో ఒక ముక్క మాత్రం తెరచాప స్తంభానికి చుట్టుకుని మిగిలినది. పారలు, సువాళ్ళు, సుత్తులు—అన్నీ అదృశ్యమయిపోయాయి.

భూగర్భంలోనికి సాహసయాత్ర

అంతేకాక — ఇది మరీ పెద్దనష్టం! — ఆహారం ఒకరోజుకి సరిపోయేది మాత్రమే ఉన్నది.

తెప్పకొయ్యల మధ్య సందులలో వెతికి చూశాను. పెమ్మికాంసం ముక్క ఒకటి, కొన్ని బిస్కెట్లు ఇవే మిగిలాయి. పిచ్చిగా చుట్టూ చూశాను. మాకు కలిగిన ఈ నష్టం ఏమిటో గ్రహించలేక పోయాను. అయినా, మాకు కలిగిన నిజమయిన ప్రమాదం ఏమిటి? సంవత్సరాలకు సరిపోయే ఆహారం ఉంటేమాత్రం ఈ అగాధంలోనుంచి ఏవిధంగా తప్పించుకొనడం? మృత్యువు ఇన్ని రకాలుగా మాకు ఎదురయినప్పుడు ఆకలిబాధ అంటే భయం దేనికి? తిండిలేక మరణించేందుకు వ్యవధి ఉంటుందా?

కాని, ఆశ విచిత్రంగా ఉంటుంది. ఇప్పటి అపాయాలు మరచి ముందు మేము ఎదుర్కొనే ప్రమాదాలను గురించి ఆలోచించడం మొదలు పెట్టాను. హఠాత్తుగా ఇవి భయంకరం అని పించాయి. ఎలాగో ఈ ప్రవాహంయొక్క బీభత్సంలోనుంచి బయటపడిపోతామేమో? ఎక్కడయినా భూమిమీదకు వెళ్ళేదారి ఉన్నదేమో? ఎలా? నాకు తెలియదు. ఎక్కడ? ఫరవాలేదు. వెయ్యి అవకాశాలలో ఒకటి దొరికినా చాలు తప్పించుకొనవచ్చు కాని, ఆకలిచావు ఏ విధమయిన ఆశ లేకుండా చేసివేస్తుంది.

ఈ 'వార్త' మా పెదనాన్నకి అంతా చెప్పివేద్దా మనుకున్నాను. ఏదిక్కూ లేకుండా పోయామని నిరాశపడ్డా మనుకున్నాను. కాని ధైర్యం చేతబట్టుకుని మౌనంగా ఉండిపోయాను. ఆయన స్థైర్యం కదిలించటం ఇష్టంలేకపోయినది.

అప్పుడే లాంతరు వెలుగు క్షీణించటం ప్రారంభించినది. కొంతసేపటికి ఆరిపోయినది. వత్తి పూర్తిగా కాలిపోయినది. ఈ దుర్భేద్యమయిన చీకటిని మేము చెదరగొట్టలేము. ఒక 'కాగడా' ఉన్నదికాని దానిని ఎలా వెలిగించడం? చిన్నపిల్లవాడిలాగే చీకటి చూడకుండా ఉండటానికని కళ్ళు మూసు కున్నాను.

కొంతకాలం గడిచినది. మా వేగం రెట్టింపు అయినది. నా ముఖానికి తగిలే గాలినిబట్టి చెప్ప గలిగాను. నీటి ప్రవాహం ఇంకా నిటారుగా సాగి పోవటం ప్రారంభించినది. జారిపడుతున్నాని నేరుగా పడిపోతున్నామనుకున్నాను. హాన్స్, మా పెదనాన్నా నా జబ్బలు పట్టుకున్నారు.

హఠాత్తుగా ఎంతసేపటితర్వాతనో చెప్పలేను, పెద్ద అఘాతం సంభవించినది. మా తెప్ప ఏదో ఒక గట్టివస్తువును ఢీకొన్నది. పడిపోవటం ఆగి పోయినది. మామీదనుంచి నీటివరద పారుతున్నది. నాకు ఊపిరి సలపటంలేదు. మునిగిపోతున్నాను....

కాని, ఈ వరద ఎంతోసేపు లేదు. కొన్ని సెకం డ్లలో గాలి పీల్చగలిగాము. మా పెదనాన్నా, హాన్స్ నా జబ్బలు, ఇంచుమించు విరిగిపోయేటంత గట్టిగా పట్టుకుని ఉన్నారు. మేము ముగ్గురం ఇంకా తెప్ప మీదనే ఉన్నాము. (సశేషం)

చిదంబర రహస్యం

17–వ పేజీ తరువాయి

కుతూహలం కలిగింది. 'అనుపత్రికి పోయి చూద్దాం ....' అన్నాడు ఒకడు.

గోపాలం పేరు తలుచుకుంటేనే జాలి వేసింది. చాలా మంచివాడు. ఎవరి జోలికి పోయే రకం కాదు అని అంతా అనుకునే మాటే! లతాంగి ఆఫీసులో చేరినప్పటినుంచి అతనూ మారిపోయాడు. లతాంగి నీడలా వెంట తిరిగాడు. దీపం లతాంగి. శలభం అతను. ఆఫీసులో కూర్చోలేక పోయాం.

సైకిళ్లెక్కి బయలుదేరాం.

దారిలో టీ తాగాం. చిదంబరం టీ ఆవిరిలో సిగరెట్ పొగ కలుపుతున్నాడు.

'అసలు వెంకటరావు లతాంగిని పెళ్లి చేసుకోవడం మొదటి తప్పు ....' అన్నాడు చిదంబరం.

అంతా చెవులు రిక్కించారు. చిదంబరం ముక్కు ఎగబీల్చాడు. "సరే .... పెళ్లి చేసుకున్నాడే అనుకో .... మనిషిలో కొంచెం నిగ్రహం ఉండాలి .... లతాంగిని ప్రేమించకుండా ఎవరు ఉండగలరండీ.... ? ఆ.... ? ఇంకొకళ్ళు ఇంకొకళ్ళు అయితే మరిచిపోవచ్చును. లతాంగి ఆఫీసులో చేరినప్పటినుంచి గోపాలానికి తెలుసు. చేరిన రోజు టీపార్టీ ఏర్పాటు చేయించింది ఇతనే గదా ? ఆనాటి నుంచి తన సెక్షను మార్పించుకున్నాడు. సీటు మార్పించుకున్నాడు. ఎదురుగా కూర్చుని ఆఫీసు పని మానుకున్నాడు. చివాట్లు తిన్నాడు. ఉద్యోగం ఊడేంతవరకు తెచ్చుకున్నాడు. ఆ వరిస్థితుల్లో మేనేజరు కాళ్ళు పట్టుకున్నాడు. ఎందుకని ? మీరు చెప్పండి .... వసుదేవుడు గాడిద కాళ్ళు పట్టుకున్నాడు. అవద్ధర్మం. గోపాలానికి ఉద్యోగం పోతుందని భయం కాదు. ఈ ఉద్యోగం లేకపోతే ఇంకోటి. కాని లతాంగిని చూడని రోజు బతకలేడు. ఈ మాట చాలామంది నమ్మరు. అది వారంవాడు .... ఆఫీసులేని రోజు. అతన్ని ఒంటరిగా గదిలో చూస్తే నా గుండె తరుక్కుపోయేది. శవప్రాయంలా కనబడేవాడు. అందులో గోపాలం తప్పేమీ లేదు. లతాంగిని సృష్టించిన ఆ దేవుడిది తప్పు ....'

చిదంబరం ఉద్రేకపడుతున్నాడు. ముఖం కొద్దిగా కందింది. 'లతాంగిని ప్రేమించకుండా ఎవరుండగలరండీ ?' అతని మాట చెవుల్లో గింగురుమంటోంది. చిదంబరం అక్కడ ఉద్యోగం చెయ్యకపోయినా రోజూ ఆఫీసుకు బస్సులో వచ్చి, పగలల్లా అక్కడా అక్కడా తిరిగి సాయంత్రం లతాంగి ఇంటికి పోయే బస్సు వచ్చే వేళకి తయారవుతాడు. చాలామంది పరోక్షంగా ఎగతాళి చేస్తే, అతను నిర్లక్ష్యంగా నవ్వటం చూస్తే ఎంత అందంగా ఉంటుందని ? జీవితాన్ని, బ్రతుకుని అందులోని అందాన్ని, ఆనందాన్ని జీర్ణించుకున్నట్లుంటుంది ఆ నవ్వు.

చిదంబరం చేతిలో సిగరెట్టు చివర దాకా కాలి చేతివ్రేళ్ల చివరలను కాల్చేదాకా వచ్చింది.

మళ్లీ బయలుదేరాం.

అనుపత్రి గేటు ముందర ఆగాం. గుండెలు గుబగుబ లాడినాయి. గోపాలం లోపల ఏ స్థితిలో ఉన్నాడో తెలుసుకుంటేనే భయం వేసింది. కొద్ది దూరంలోనే పోస్టుమార్టం గది ఉంది.

'మీరు పోయిరండి .... నేనిక్కడే ఉంటాను' అన్నాడు చిదంబరం.

'మీరు రాకపోతే ఎట్లా ....' అన్నాం.

'నేను చూడలేను ....' అన్నాడు చిదంబరం. 'నిన్న సాయంకాలం నాతో నవ్వుతూ మాట్లాడాడు. ఆ జ్ఞాపకమే మిగుల్చుకుందా మనుకుంటున్నాను' సైకిలుకు చేరగిల బడ్డాడు.

'లతాంగికి వెంకటరావుతో పెళ్లయిన రోజు జ్ఞాపకం ఉందా ?'

చిదంబరం ప్రశ్న అడిగాడంటే సమాధానం గూడా అతనే చెబుతాడు.

"ఆరోజు మీరు గోపాలాన్ని చూడాల్సింది. ముఖాన కత్తివేటేసినా నెత్తురుచుక్క లేదు. తెల్లగా పాలిపోయినట్లున్నాడు. ఆరోజే అన్న కున్నా, గోపాలం జీవితం వేళ్లతో సహా పెకలింపబడిందని .... అప్పుడయినా ఉద్యోగం వదలి వెళ్లిపోతే బాగుండేదని. వెంకటరావు లతాంగికి బావ వరస. బలవంతానా పెళ్లి జరిగిందని చెప్పుకుంటారు. లతాంగిని ఉద్యోగం నుంచి మానమని వెంకట్రావు చాలా వత్తిడి చేశాడుట. ఆమె ససేమిరా అంది. ఉద్యోగంలో ఉంటే చేతిలో డబ్బులు మెసులుతాయి. పైగా .... 'చిదంబరం మా అందరివంకా సాలోచనగా చూశాడు. 'గోపాలం మీద ఆమె మనస్సులో ఏమూలయినా స్థానం ఉండేమో! లేకపోతే ఉద్యోగం కోసం అంత పట్టుదల చూపేదా ? గోపాలం ఏ కారణంగానైనా రాని రోజు, ఆఫీసుకు వచ్చిన తర్వాత సెలవు పెట్టి వెళ్లిపోయిన సందర్భాలు గూడా ఉన్నాయి. అదే వెంకటరావుకి తెలిసింది. సహించలేకపోయాడు. ఆఫీసులో పనిచేస్తున్న తరువాత మాట మంచి లేకుండా ఎట్లా పోతుంది .... ప్రమాదం లేనంత వరకు చూసీచూడనట్లు ఊరుకోవాలి ..... వస్తే తిగితే ఒకమాట చెపుతాను. సవాలు లేనివాళ్ళు పెళ్లి చేసుకోగూడదు. అందులో అందమైన వాళ్లను అసలు చేసుకోకూడదు.... అందమైన వాళ్లని ఆరాధించాలి గాని, సన్యాసిలాగా పెళ్లి చేసుకోవట మేమిటి ? అయితే మటుకు అంత ఆగ్రహమా ? పట్లిగ్గా పొడిచి చంపెయ్యటమే ?'

చిదంబరం కనుబొమలు ఎగరవేశాడు. ఆసుపత్రి లోపలకు పోవటానికి ధైర్యం చాలక అక్కడ నిలబడ్డవాళ్లకి చిదంబరం మాటలు కాలక్షేపం అయ్యాయి.

ఆసుపత్రి జవాను, మేము దారి కడ్డంగా నిలబడ్డం చూసి, 'ఏం కావాలండీ ....' అని అడిగాడు.

'ఈరోజు పొద్దున్న కూసీ అయిందట ....'

'రోజూ అవుతూనే ఉంటాయి .... మీ కతేది ఎవరి సంగతి.'

'గోపాలం అని .... పాలికి తన్నంటాయి ....'

'ఆ పేరుతో ఎవరూ రాలేదే ....'

"నిజంగా ....!" ఆశ్చర్యం కలిగింది. అందుతోనే మాకు ఆనందం కలిగింది. ధైర్యం వచ్చింది.

'నీకు గట్టిగా తెలుసా ....' అతన్ని అడిగాడు.

'నాకు గాకపోతే ఇంకెవరికి తెలుస్తుందండీ .... ఎవరూ లేరు ఆ పేరుతో .....'

ఆఫీసు నుంచి ఆసుపత్రికి చాలా దూరం వచ్చాం. 'కూసీ జరగలేదేమో ....!' నాలో ఆశ రేకెత్తించింది.

అక్కడనుండి గబగబా ఇన్‌పేషెంట్ వార్డు వైపు పరుగెత్తాం. బలమైన గాయం తగిలినా గోపాలం బ్రతికితే అదే పదివేలు అనిపించింది. చిదంబరం సైకిలు ముందు బయలుదేరింది.

'గోపాలాన్ని ఏ ఆసుపత్రికి తీసుకుని వెళ్లారో ? ఒకడు సందేహం వెలిబుచ్చాడు.

అక్కడ ఆసుపత్రిలో తిరిగి తిరిగి గోపాలం జాడ తెలుసుకోలేకపోయాం.

'వాళ్ల ఆఫీసుకు పోదాం అన్ని వివరాలు తెలుస్తాయి' అనుకున్నాం.

మా సైకిళ్లబారు ఆఫీసువైపు బయలుదేరింది.

ఆఫీసు గేటు ముందు నలుగురు స్నేహితులు ఎదురుపడ్డారు. వాళ్లకి వివరాలు తెలుస్తాయి. వాళ్ల ఆఫీసులోనే ఈ గొడవంతా జరిగింది. మేం చేరు విప్పేలోగానే అందులో ఒకడు "ఏమండీ చిదంబరంగారూ .... గోపాలం గురించి మీ కేమైనా తెలుసునా ....' అని అడిగాడు. దానితో మావని తలక్రిందులైంది.

'మేమూ వివరాల కోసమే తిరుగుతున్నాం' అన్నాం.

'కత్తి పెట్టి పొడిచారుట ...!'

'గోపాలం చచ్చిపోలేదా. ?'

'అబ్బే .... ! గోపాలం వెంకటరావు ఇంటికి వెళ్లాడుట .... ఇంట్లోకి అడుగు పెడుతూండగానే కత్తితో పొడిచేశాడుట ....'

"అయితే .... మీ ఆఫీసులోగాదా పొడిచింది ?"

మేం తెల్లబోయాం.

వాళ్లింటికి పోతేనేగాని వివరాలు తెలియవు.

బంట్రోతు ఉద్యోగంకోసం వచ్చిన సుబ్బయ్య నిజాయతీని గూర్చి కంపెనీ మేనేజర్, అతడు చెప్పిన పెద్దమనిషిని అడిగాడు.

"వాడా అండీ! వాడి నిజాయతీ చాలాసార్లు బుజువైంది. దొంగతనం చేశాడని పోలీసులు పదితడవలు కేసుపెట్టినా ఒక్కసారి కూడా వాడికి శిక్ష పడలేదు." అన్నాడా పెద్దమనిషి.

కె. దక్షిణామూర్తి (మద్రాసు)

చిదంబర రహస్యం

'ఏంజరిగిందట!' వాళ్ళని అడిగాం.

'లతాంగి మీకు తెలుసుగదా....ఈ రోజు పుట్టిన రోజు....గోపాలాన్ని ఇంటికి ఆహ్వానించిందట.....అతను అక్కడికి చేరగానే ఇలా జరిగింది. అసలు ఒక విషయం ఉందిలే....గోపాలం లతాంగి మొన్న మొన్నటిదాకా కలిసి తిరిగారుగా...పెళ్ళి అయిన తర్వాతకూడ గోపాలం అదే చొరవ చూపించాడు....సినిమాకు రమ్మని బలవంతంచేసి...ఆఫీసునుంచి ఇంటికిపోయేటప్పుడు వెంట నడిచి..అవసరంఉన్నా, లేకపోయినా లతాంగి టేబులు దగ్గరకువచ్చి ముందుకు వంగి మాటాడటంలాంటి పనులు చేస్తుండేవాడు. ఈ సంగతి వెంకట్రావుకి తెలిసిందన్నప్పటి నుంచి లతాంగి విసుక్కోవటం మొదలుపెట్టింది. రిపోర్టు చేస్తానని బెదిరించింది. ఉండిఉండి లతాంగి ఫిట్సు వచ్చినదానిలాగా మాట్లాడటం గోపాలానికి ఆశ్చర్యం కలిగించింది. వెంకట్రావు మొన్నోసారి లతాంగినిమందలించే ఉద్దేశంలో ఉన్నాడని తెలుసుకుని ముందుగా గోపాలంమీద కంప్లెయింటు చేసిందట. తర్వాత కత్తిపెట్టి పొడవటం....ఈ గందరగోళం జరిగింది.....

చాలా ఆందోళన జరిగింది. గోపాలం బ్రతికే ఉన్నాడని తెలిసి మా మనసులు తేలిక అయినాయి. చిదంబరంతో కలిసి బయలుదేరాం. కొద్దిగజాలు వెళ్ళామో, లేదో లతాంగి ఎదురయింది. ముఖం గంభీరంగా ఉంది. మాలో ఎవరికీ పరిచయంలేదు. ఆమెను వివరాలు ఏమనిఅడుగుతాం? ఏమీ జరుగు నట్లు ఆమె ఆఫీసుకు రావటం విపరీతంగానే ఉంది. గుండెలున్నట్లు అయింది. ఎంత నిగ్రహం మనిషికి?

చిదంబరం ముందుకువచ్చి 'నమస్తే,' అన్నాడు. లతాంగి తలపైకెత్తి మెల్లిగా నమస్కరించి మావంక అనుమానంగా చూస్తూ ముందుకు సాగిపోయింది.

లతాంగి ఇంటిముందుగా మాసైకిళ్ళపోనిచ్చాం. ఇంట్లో చడీ చప్పుడూ లేదు. బిక్కుబిక్కు మంటూ ఉంది. వెంకట్రావు లేడు. అక్కడే కాసేపు తారట్లాడాం. మాలో ఆవేదన ఇలా పరవళ్ళు త్రొక్కుతుంటే అక్కడ ఎవరికీ చీమ కుట్టినట్లన్నా లేకపోవటంతో చికాకు ఎక్కువయింది. గోపాలం ఎక్కడున్నాడో ఏపరిస్థితిలో ఉన్నాడో ఊహకు అందకుండా ఉంది.

మళ్ళీ కాఫీ హోటల్లో చొరబడి టీతాగుతూ 'ఇప్పుడు ఏమిటి చెయ్యడం' అని చర్చకు దిగాం. చిదంబరం దిగులుగా కనబడ్డాడు. గోపాలం స్నేహితుల ఇళ్ళకుపోయాం. వాళ్ళంతా ఆఫీసులకు పోయారు. ఇంటిదగ్గర వెంకట్రావు కనబడలేదు. "అరెస్టు చేసి తీసుకుని పోయి ఉండవచ్చు" అన్నాడు చిదంబరం. ఇటువంటి సరైన ఆలోచనలు చిదంబరానికే తడతాయి.

పోలీస్టేషను దగ్గరకు పోయాం.

'గుడ్ మార్నింగ్ సార్........'

ఆఫీసులో 'సార్....సార్' అని పిలవటంవంటికి పట్టిపోయింది. ఆపిలుపుకు పోలీసులోపే సర్దుకుని విలబడ్డాడు.

'ఏం కావాలి సార్ ...'
'గోపాలం సార్ . '
'ఏ గోపాలం సార్ . '
'మా గోపాలం సార్ . .'
'ఏమయింది సార్. . '
'ఖూనీ అయిందిట సార్. ...'

పోలీసు అదిరి పడ్డాడు అతని పెదవులు, మీసాల చివళ్ల వణకటం అందరికీ కనబడేట్టుగానే ఉంది.

'నిజంగా ఖూనీ అయిందా సార్.... ఎంతపెద్ద మాట విన్నాను సార్ ..రండి లోపలికి రండిసార్' అన్నాడు

లోపల సబిన్‌స్పెక్టరున్నాడు అతనికి మీసాలు లేవు. అతనితో మాగోడువచెప్పాం 'మీరు ఎట్లాగయినా మాగోపాలం ఆచూకీ తియ్యాలి ..మా ప్రాణ స్నేహితుడు ...' అన్నాం. ఏదోరకంగా పదిమంది నోళ్లలో పడ్డవాళ్లంతా మాకుస్నేహితులే!

'మీకు ఖూనీ అయినట్లుగా ఎట్లాతెలుసు...... ముందుగా ఆవర్తమానం ఎవరుతెచ్చారు . ...?

ప్రశ్నల ముందు నిలబడటానికి అంతా జంకారు.

'మాచిదంబరంగాడండి .' చిదంబరాన్ని ముందుకు తోశాం.

'ఖూనీ ఎక్కడ జరిగిందిసార్. ...'
'వాళ్లింట్లోనండి ....'
'వాళ్ల అంటే ఎవరు ... ?'
'ఖూనీ చేసిన వెంకటావుఇంట్లో .....'
'మీరు కళ్లారా చూశారా ... '
'నేనక్కడ వుంటే ఖూనీ జరగనిస్తానా సార్ ...' చిదంబరం సమాధానానికి మా అందరికీ గర్వం కలిగింది

'ఒరే దాని ఆచూకీ మేం తీస్తాం మీరువెళ్లండి' మమ్మల్ని అక్కడ ఉండిపొమ్మంటాడేమో అని భయపడ్డాంగాని, అటువంటి ఇరకాటంలో చిక్కుకోనందుకు దేవుణ్ణి తలచుకున్నాం అంతా తలొకపక్కకీపోయి గాలించి మళ్లీ గంటలో ఒకచోట కలుసుకుందా మనుకున్నాం చిదంబరం నాతోపాటు వచ్చాడు.

సైకిలు చక్రాలు దొర్లుకుపోతున్నాయి

'మగతనం ఉంటే పబ్లిగ్గా కొట్టాలిగాని...... ఇంటికి పిలిచి కత్తిపెట్టి పొడవటమా . .' అన్నాడు చిదంబరం. అతను అన్నదానికి అవును . .' అనడం తప్ప చేయగలిగిందేమీ లేదు ఎండ చురుక్కుమంటోంది అక్కడగాలి సుడులు తిరుగుతూచెత్తా చెదారాన్ని గుండ్రంగా తిప్పి పైకి ఎగరవేస్తోంది.

'ఆడవాళ్లని ఎవరూ అర్థంచేసుకోలేరు .' చిదంబరం మళ్లీ సంభాషణకు దిగగాడు అందులో అందమైన వాళ్లతో మరీకష్టం ..'

మాటలు సాగుతుండగానే లతాంగి పనిచేస్తున్న ఆఫీసుగేటు వచ్చింది

'అసలు ఈసంఘటన నీకు ఎలా తెలిసింది.క? నా సంశయం వెళ్ల బుచ్చాను. చిదంబరం నావంక అనుమానంగా చూసి 'అబద్ధం కల్పించానముకుంటున్నావా. .?' అన్నాడు చేతిలో సైకిలు లేక పోతే చెవులు మూసుకో వలసినంత అభాండం. 'అదికాదు నా ఉద్దేశం.. మళ్లీవాళ్లదగ్గరకీ పోతే పూర్తివివరాలు తెలుస్తాయేమోనని! .' అన్నాను

'సుబ్రహ్మణ్యం చెప్పాడు.. గోపాలం వాళ్లింటికి వెళ్లడం తను స్వయంగా చూశాడట......'

లతాంగి ఆఫీసు వరండా చివర నడిచివస్తూ కనబడింది. ఒక్కసారిగా బ్రేకులువేసి సైకిళ్ల దిగాం....

'ఏమయితే అయింది. లతాంగినే అడుగుతాను ఇంక ఈ సస్పెన్సు భరించలేను ...' అన్నాడు చిదంబరం. సైకిళ్ల స్టాండులో పెట్టాం. మెల్లిగా వరండావైపు తిరిగాం

లతాంగి గళ్లచీరెకట్టింది. చుక్కల రవికె తొడిగింది. చెవులకు రింగులు. వదులుగా వేసుకున్నా జడలో రెక్కలుసగం వూడిన గులాబి వ్రేళ్లాడుతోంది.

చిదంబరం ముందుకువెళ్లి 'నమస్తే' అన్నాడు . లతాంగి పెదివి విప్పకుండా నమస్కరించి సాగిపోతోంది.

'మీతో కొంచెం మాట్లాడాలి.. ..'
'........ ... ...'

"మా ఆవిడకు అదేం జబ్బో గాని ఎప్పుడూ తనలో తను గొణుక్కుంటూ ఉంటుందిరా" సుదర్శనం తన మిత్రుడితో చెప్పకున్నాడు

"మా ఆవిడా అంతేరా! పైగా ఆమాటలు నేను వింటున్నాననుకుంటుంది!" మిత్రుడు తన గోడు కూడా వెళ్ళబోసుకున్నాడు.

కోణంకి హేమభూషణం (చిత్తూరు)

'మీరు క్షమించి నేనడిగినదానికి సమాధానం చెప్పాలి.....'

లతాంగి తలెత్తి చూసింది.

'గోపాలం సంగతి.. ...'
'ఏమిటి... ..'
'అదే......వెంకటావుగారు . '
'. .... '
'గోపాలానికి బాగా గాయం అయిందట.. ..'
'అవును . ..'
'ఎక్కడున్నాడు ఇప్పుడు . ..'
'. .... ?'
'మీకు తెలుసునేమో అని. '

లతాంగి విసవిసా నడిచిపోతుంటే వెనకాల చిదంబరం ప్రశ్నలవర్షంతో సాగుతున్నాడు.

'దీని కంతటికి మీరే కారణం .....' చిదంబరం గద్దించి మాట్లాడాడు చివరకు

'మర్యాదగా మాట్లాడండి . ...?' లతాంగి ముఖం తీవ్ర రూపం దాల్చింది. ఆమె ముఖానికి ఆగ్రహంకూడా అలంకారంగానే ఉంది.

'ఇంకా ఏంమర్యాద .....? మీరు ఆయన్ని ఇంటికి ఎందుకు పిలవాలి?....పిలిచి ఇంత ఘోరానికి ఎందుకు తలపడాలి ...లతాంగి కంగారుపడింది.

'చెప్పండి.... గోపాలం ఎక్కడున్నాడో చెప్పండి.'

'నాకేం తెలియదు ... మీరిట్లాగొడవ చేశారంటే పోలీసు రిపోర్టు ఇయ్యాల్సి ఉంటుంది......'

'మీకాశ్రమ అక్కర్లేదు .... మేము రిపోర్టు ఇచ్చే వస్తున్నాం... '

లతాంగి తెల్లబోయింది.

'దేనికయినా ఒక హద్దుఉండాలి....అందమైన వస్తువుల్ని ప్రేమించటానికి అందరికీ హక్కువుంది... ప్రేమను అర్థంచేసుకోలేనివాళ్లు అందంగా పుట్టటం మహాపాతకం .' చిదంబరంగొంతు బిగ్గరగా వచ్చేటప్పటికి నాకు కొంచెం భయం వేసింది. దూర దూరంగా నిలబడ్డవాళ్లు దగ్గరకు చేరారు. 'ఏమయింది ఏమయింది ..' అని అడిగారు. లతాంగి అవమానంతో తల వంచుకుని నిలబడింది. ముఖం ఎర్రగా కందింది

'ఏమండి చిదంబరంగారూ....' ఒకతను పలుకరించాడు 'మీ ధోరణి నేను చాలాకాలం నుంచీ చూస్తున్నాను . . ఆడది ఒంటరిగా కనబడితే అలుసుగా వుందా....?' అతను హుంకరించాడు. దేశంలో ఆడవాళ్ల గౌరవం కాపాడే బాధ్యత తీసుకున్నట్లు పోజు పెట్టాడు.

'ఎవరునువ్వు.... జాగ్రత్తగా మాట్లాడు......?' చిదంబరం ముక్కు పుటలు ఎగరవేశాడు.

'నేనెవర్నో చెప్పాలేం .. ముందు నువ్వు ఎవడివిరా . . ?'

అతను ముందుకువచ్చి చిదంబరం చొక్కాకాలరు పట్టుకున్నాడు. చిదంబరం తెల్లబోయి ఒక్కక్షణంలో సర్దుకుని అతని మీదకురుకాడు.

'నన్ను 'రా' అని పిలుస్తావుటరా......డొక్కచీల్చేస్తాను.......'

హీరో, విలను ముష్టియుద్ధం చేస్తుంటే చూస్తూ నిలబడే హీరోయినులాగా ఉంది లతాంగి. మిగిలిన ఉద్యోగులు ప్రేక్షకుల్లా నిలబడ్డారు. వాళ్లని విడదీద్దామని ఉందిగాని, చిదంబరమే గెలుస్తాడన్న ధైర్యం నన్ను ఆపింది అతను కలియబడ్డాడు. చిదంబరం అతన్ని బలంగా ఒక్కతోపు తోశాడు. అతను కిందపడిపోకుండా స్నేహితులు పట్టుకున్నారు. వాళ్ల చేతుల్లోనుంచే 'నిన్నేం చేస్తానో చూడు . .' అంటున్నాడు

'ఏమిటిరా నువ్వుచేసేది .... సన్నాసీ. ..మాగోపాలన్ని కత్తిపెట్టి పొడిచేస్తే ఏమీచెయ్యలేక వాజమ్మల్లా కూర్చున్నారు .... నన్నేమిటో చేస్తాడట.. .. !'

అంతా ఒక్కసారి నిస్తబ్దులయ్యారు.

'గోపాలాన్ని పొడిచారా . ' దెబ్బలాటకు వచ్చినవాడే ముందుకు వచ్చి అడిగాడు .

' లతాంగి అక్కడ నిలబడలేకపోయింది ఏడుస్తూ జేబు రుమాలుతో కళ్లు అద్దుకుంటూ రిక్షాఎక్కి వెళ్లి పోయింది

'ఎక్కడున్నాడు గోపాలం ?'
'అది తెలియకే వెతుకుతున్నాం . .'

గుంపులో నుంచి ఒకడు ముందుకు వచ్చాడు.

'ఇందాక నాకు కనబడ్డాడు ' అన్నాడు అంతా అతన్ని చుట్టుముట్టారు ..' గాలి రానీయండి ... గాలి రానీయండి .. 'అన్నారు కొందరు ' ఇందాక రిక్షాలోపోతూ కనబడ్డాడు దెబ్బతగిలిందని కట్టు కట్టించుకుని వస్తున్నానని అన్నాడు ...ముఖం దాచుకుని ఉన్నాడు ..'

చిదంబర రహస్యం

'అట్లాగయితే ఇంటి దగ్గరే ఉంటాడు....'

'కత్తిపోటు బలంగా తగల్లేదు....బ్రతికాం....'

'ఎవరు పొడిచింది....'

'లతాంగి మొగుడు....'

'వెంకట్రావా....?

అసలు ఏం జరిగిందో అంతుపట్టలేదు. గోపాలం ఇంటికి పోవటానికి ఖాయం చేసుకున్నాం. సైకిళ్లు ఎక్కి బయలుదేరబోతూ మా ఆఫీసుకు సెలవుచీటి పంపాను. దారిలో సుబ్రహ్మణ్యం కలిశాడు. చిదంబరానికి వాడిని చూడటంతోటే ప్రాణం లేచి వచ్చింది. గోపాలాన్ని పొడిచి చంపారని చిదంబరంతో చెప్పింది ఇతనే.

'గోపాలం బ్రతికే ఉన్నాడు....' అన్నాడు సుబ్రహ్మణ్యం.

'వాడు బాగానే ఉన్నాడుట....తిరగలేక వచ్చింది మేమే...' అన్నాడు చిదంబరం.

'అంత అవస్థేమొచ్చింది....' అన్నాడు సుబ్రహ్మణ్యం.

'తెలిసినవాళ్లతో పని.. గోపాలం నాకు స్నేహితుడు తెలుసా......'

'ఏమిటి స్నేహితం....? లతాంగి వ్యవహారంలో చిక్కుకోవటమేగా నీ స్నేహితం....సరే వస్తాలే.... వేరే పనుంది నాకు....'అంటూ సైకిలు తొక్కుకుంటూ వెళ్లిపోయాడు.

'కొంతమంది మనుష్యులకు జ్ఞానం ఉండదు..' అన్నాడు చిదంబరం.

'అవును......' అన్నాను.

గోపాలం ఇంటికి వెళ్లాం. వాకిట్లో అరుగుమీద కుక్క రొప్పుతోంది. కిటికీపై తలుపులు ఓరగా ఉన్నాయి. దర్వాజా కర్టెసులోనుంచి మనుష్యులు లీలగా కనబడుతున్నారు. సైకిలుకు స్టాండువేసి చిదంబరం కిటికీదగ్గరకువెళ్లి తొంగి చూశాడు. గోపాలం చాపమీదకూర్చుని గోడకు ఆనుకున్నాడు. చేతికింద దిండువుంది. పక్క లతాంగి కూర్చుని విసురుతోంది. చిదంబరం ముఖం పాలిపోయింది. గబుక్కున వెనక్కు వచ్చాడు.

'ఆడవాళ్లు ఎవరికీ అర్థంకారు.... ఇంటికిపిలిచి అంతఘోరానికి తలపడి ఇప్పుడు ఇక్కడకు వచ్చి పరిచర్య చేస్తోంది....శరత్, చలం నవలలు చదివి మనవాళ్లు మరీ పాడయిపోయారు....నవలల్లో మనుష్యుల్ని అనుసరిద్దామనేగాని బ్రతుకువిలువలు తెలుసుకోలేరు...' అన్నాడు చిదంబరం. ఏమిచెయ్యటానికి తోచలేదు.

'ఇప్పుడేమిటి చెయ్యటం......'

'చెయ్యటాని కేముంది....కందకులేని దురద కత్తిపీటకా?....మనకెందుకు పోదాం....'

'పోదాం పద....' సైకిళ్లు ఎక్కబోతుంటే వెంకటరావు ఎదురయ్యాడు.

'మీరేగదూ చిదంబరంగారంటే....'అన్నాడు.

'అవును......'

'ఆఫీసులో ఏమిటో గడబడ చేశారట....నాసంగతి మీకు బాగా తెలియదేమో?'

'ఇప్పుడిప్పుడే తెలుస్తోంది....లతాంగి మీ భార్యని నాకు తెలుసు....గోపాలానికి మీ భార్యా భర్తలకీ ఉన్న పరిచయాలు తెలుసు....'

'ఏమిటోయ్ నీకు తెలిసింది....?' వెంకటరావు ముందుకు తూగాడు. 'నీకంటే ఎక్కువ తెలుసు నాకు....కట్టుకున్న భార్య మాటలు నమ్మి దురాగతానికి దిగినా.... కట్టుకున్నభార్య పరాయి వాడికి పరిచర్య చేస్తుంటే నోరు మూసుకున్నా నీకే తగింది....'చిదంబరం ఆవేశంగా మాట్లాడటం, వెంకటరావు సింహంలా మీదకురుకి చిదంబరం చెంప చెళ్లుమనిపించటం ఒక్కసారే జరిగినాయి.

'ఏమిటిరా నువ్వు కూసినకూత....?' అతను మళ్లా దెబ్బ వెయ్యబోతుంటే నేను అడ్డుపడాల్సి వచ్చింది. 'పైగా పోలీసు రిపోర్టు ఇస్తావూ....?' అతన్ని పట్టుకోవడం కష్టమయింది..

'మా కుటుంబ వ్యవహారాల్లో జోక్యంకలుగజేసుకున్నావంటే ప్రాణంతీస్తాను....' వెంకటరావు మాటలతాకిడికి చిదంబరం వెనక్కి తగ్గాడు.

ఈ గడబిడకు గోపాలం గదినుండి బయటకు వచ్చాడు. లతాంగి వెనకాలగా వచ్చింది. వెంకటరావు 'ఛీ' అని ఉమ్మేసి గోపాలం దగ్గరకు వెళ్లాడు. ఎట్లా ఉందిరా.... అని అడిగాడు. చిదంబరం నివ్వెరపోయాడు.

'కొంచెం మంటగా ఉందిరా....' అన్నాడు గోపాలం' వీళ్ల స్నేహం నాకే విపరీతంగా తోచింది. గోపాలంతో కొద్దిపాటి పరిచయం ఉంది నాకు.

'గోపాలం గారూ....ఆకట్టేమిటి....' చొరవ చేసుకుని అడిగాను.

'మా వెంకటరావు ఇంట్లో పొద్దున కాలుజారి పడ్డాను. కత్తిపీటమీద పడటంతో కొద్దిగా గాయం అయింది.....'

'మీకు దారిలో సుబ్రహ్మణ్యం కలిసాడా.....

'ఆసుపత్రినుంచి వస్తుంటే కలిసాడు.... ఇట్లా అయిందని చెప్పాను....'

కత్తిపీట, కత్తిపోటులా వినిపించి ఉండాలి చిదంబరానికి. అతను నావెనకాలగానే నిలబడ్డాడు. లతాంగి వంక కొరకొర చూస్తున్నాడు.

'ఇతనే అన్నయ్యా....ఆఫీసులో గొడవ చేసింది...' అంది లతాంగి గోపాలంతో. చిదంబరం నెత్తిన పిడుగు పడ్డట్లయింది.

'మీరు బంధువులేనా....' పీకుతున్న సంశయాన్ని కక్కేశాను.

'అవునండీ....లతాంగి.... మాబాబాయి కూతురు అన్నాడు గోపాలం.

చిదంబరం మళ్లీ తెల్లబోయాడు. కళ్లజోడు తీసి జేబులో పెట్టుకుని, చొక్కాకి గుండెలు పెట్టుకుని, నోట్లో నువ్వగింజ ఉన్నట్లుంటే ఉమ్మేసి నాతో చెప్పకుండా సైకిలెక్కి వెళ్లిపోయాడు. చిదంబరానికి ఈ దెబ్బతో బుద్ధిరావచ్చు అనుకున్నా.

మర్నాడు ఆఫీసుకు వెళ్లేటప్పటికి మాగదిలో పదిమంది గుంపులుగాచేరారు. చిదంబరం వాళ్ల మధ్య నిలబడ్డాడు.' లతాంగి....గోపాలం చెల్లెలుట మీకు తెలుసా....' అని అడుగుతున్నాడు. ★



"ప్రజాశక్తి"లో లీల, రామదాస్,


సినీ విహారం

15వ పేజీ తరువాయి

భావాన్ని ఆమెకు వివరిస్తుండగా ఒక కత్తి అక స్మాత్తుగా వచ్చి పండును మాత్రం గుచ్చు కుంది

"వద్దనే నాయాలి కిస్తావేం ? తినేవోణ్ణి నేనుండగా !" అంటూ వెకిలి నవ్వు ప్రదర్శిస్తూ పండును రౌడీలా లాక్కొన్న బుల్లి అబ్బాయి కూశాడు. ఆనంద్‌కి రోషం వచ్చి "ఏమిట్రా కూశావ్ ?" అని ఒక్క సినిమా దెబ్బ వేసే సరికి రౌడీ అబ్బాయి రెండు రౌండ్లు నేలమీద తిరిగాడు

డైరెక్టరు ఆమంచర్ల శేషగిరిరావు "అగ" మన్నాడు వారిని ఈ సన్నివేశంలో కాంతారావు, దేవిక, కొత్త విలన్ సత్యనారాయణ (మాజీ 'సిపాయి కూతురు' హీరో) రసవత్తరంగా నటించారు రచన • ఆరుద్ర, కామెరామన్ జాగిర్దార్,



"గుండమ్మకథ"లో సావిత్రి, సూర్యకాంతం, రామారావు, రమణారెడ్డి.

సినీవిహారం

కళ : గోడగాంకర్, సహాయ దర్శకులు : డి. జయరావ్, ఐ. వెంకట్రావు, నిర్మాతలు : భావనారాయణ, బాలకృష్ణరాజా, స్టూడియో గోల్డెన్. ★



"మంచిమనసులు"లో జ్యోతి.

సరాగమాల

10-వ పేజీ తరువాయి

ఇంతమంది పర్యవేక్షణ తర్వాతకూడ ఒకోసారి రికార్డులలో తప్పులు దొర్లిపోతుంటాయి. "అత్తా ఒకింటికోడలే" చిత్రంలో "పైలాపైలా పచ్చీసు" అనేబృందగానంవుంది. అందులో ఒకచోటపల్లవిపాడటం పూర్తిఅయిన తరువాతకూడా ఒకలమ్మాయి "పైలాపైలా" అనేసి తప్పనితెలుసుకొనిఆపేస్తుంది.

ఇంకా కొంచెం ఘోరమైనతప్పు "ఉషాపరిణయం"లో ఎక్కటిపాట "మనప్రేమగాథా అమరకథ"లో వుంది. ఇది ఘంటసాల—లీల పాడిన యుగళగీతం. మధ్యలో ఘంటసాల స్వరంవేస్తూ "పటద" అంటారు. మొదటిసారి విన్నప్పుడు ఒకక్షణంపాటు మన సంగీతరత్నాకర, దర్పణదీపికలలో లేనిస్వరం ఘంటసాల హనుమంతరావు కలిసి కనిపెట్టేశారేమోనని అనుకున్నాను. కాదని తర్వాత అధికారవర్గాలద్వారా తెలిసింది

"బాజీ" అనే హిందీచిత్రంలో గీతారాయ్ పాడిన "సునో గజర్ క్యా గాయే సమయ్ గుజర్‌తా జాయే" అన్న పాటలో చిట్టచివరన, అంటే ఆఖరిస్వరాలు ఆగిపోయేక ఎవరో దగ్గడం వినిపిస్తుంది. అంతవఱకు రికార్డు సర్వసాధారణంగా పాడదుకాబట్టి దానిని చాలామంది గుర్తించివుండరు. ఇంకా ఇటువంటి తప్పులు పాఠకులకు తెలిస్తే తెలుపుతారా?— ★

స్నేహం

9-వ పేజీ తరువాయి

"అలాగే పంపిస్తా. కాని డబ్బు వూసు ఎత్తితే వూరుకోను" అని చల్లగా, తను వచ్చిన దారిన నవ్వుతూ వెళ్లిపోయేవాడు ఆ బంధువు. రామకృష్ణగారిని, సమర్థత అనే ముడిపదార్థంతో తయారు చేశాడేమో భగవంతుడు! అనిపిస్తుంది, ఆయన నిర్వహించే కార్యాలను చూసేవా రెవరికైనా.

రవీంద్రనాథ్‌ది చాలా మొహమాటపు స్వభావం. గట్టిగా ఎవరికీ జవాబు చెప్పలేడు. ఏమాట మాట్లాడితే ఎవరికేం కోపమొస్తుందో! అని భయం. గట్టిగా ఎవరైనా దబాయిస్తే, జవాబివ్వలేక ఖంగారు పడతాడు. చేతకాని తనానికి ప్రతి స్వరూపంగా అతన్ని ఎంచవచ్చు. తనకింక చదువు పూర్తి చెయ్యగల అవకాశం లేదనీ, వెంటనే ఉద్యోగ ప్రయత్నం చెయ్యాలనీ గ్రహించాడు అతను.

మొదట్లో తండ్రి స్నేహితులైన ఆఫీసర్లని కొందర్ని కలుసుకున్నాడు. ఏదైనా ఉద్యోగం ఇప్పిస్తారేమోనని. కాని అతని దురదృష్టంవల్ల ఒక్కరి దగ్గరా ఆ సమయానికి ఖాళీల్లేవు. కాళ్లరిగిపోయేటట్లు రెండు నెలలు తెలిసిన వారందరిచుట్టూ తిరిగాడు. అయినా ఏమీ లాభంలేకపోయింది. పైగా ప్రతివారు 'నీకు తప్పకుండా ఉద్యోగ మిస్తామని' వాగ్దానాలుచేసి, పది, పదిహేనురోజులు తమ చుట్టూ తిప్పించుకొని, చివరికి ఏదో కుంటిసాకు చెప్పి, మొండి చెయ్యి చూపించేవారు. ఏదో లోపాన్ని రవీంద్రనాథ్‌లోనే చూపించేవారు. "ఆ బి. ఏ. పూర్తిచేసుంటే బాగుండును" అనో, "నీకు స్పైపు రాకపోవడంవల్ల నేనేమీ సాయం చెయ్యలేక పోతున్నాను" అనో, "నీ వయస్సు కొద్దిగా ఎక్కువై పోయింది లేకపోతే మంచి ఉద్యోగ మొకటి సిద్ధంగా వుంది సుమా!" అనో, ఏవో అనేక రకాల సాకులు తాము సాయం చెయ్యలేకపోవడానికి చెప్పేవారు. మొత్తానికి వారిలో లోటువుంచుకునే వారుకారు. ధనపతి సఖుడై వుండి కూడా పరమశివుడు బిచ్చమెత్తుకోవలసివచ్చినట్లు, ఎంతో పలుకుబడీ, పేరూ, గొప్ప గొప్ప స్నేహితులూ కల రామకృష్ణగా రబ్బాయికి నూరు రూపాయల ఉద్యోగం దొరకడం అనేది కుందేటికొమ్ముగా పరిణమించింది.

రామకృష్ణగారి ముఖ్య స్నేహితులలో ఒకడైన నరసింహంగారు రవీంద్రనాథ్ పరిస్థితినిచూసి, చాలా విచారించారు. ఆయన ఆర్ట్సు కాలేజీలోనే ఇంగ్లీషు లెక్చరరుగా పనిచేసి రిటైరయ్యారు. ఆయనకు రామకృష్ణగారి కుటుంబమంటే విపరీతమైన అభిమానం. రోజూ ఒకసారి వీరింటికివచ్చి, పరిస్థితి కొనుక్కొనందే ఆయనకు తోచేదికాదు. రామకృష్ణగారి భార్యకు అన్ని విషయాలలోనూ సహాయం చేస్తూ, సలహాలనిస్తూ, సానుభూతి చూపించేవారు. రవీంద్రనాథ్‌ని ఉద్యోగాన్వేషణలో పెట్టిందీ ఆయనే. కుటుంబాన్ని నిర్వహించుకోవడం రవీంద్రనాథ్‌కు చేతకాదని, వీలైనంతవరకూ అన్నిటిలోనూ తనే కలుగజేసుకొని, రామకృష్ణగారి కుటుంబానికేమేమి కావాలో అన్నీ చూస్తుండేవారు.

ఇంచుమించు ఆ ఊళ్లోవున్న ఆఫీసులు అన్నీ తిరిగి చూశాడు రవీంద్రనాథ్. కానీ లాభం లేకపోయింది. ఆఫీసర్లందరికీ రామకృష్ణగారిమీద అభిమానమున్నా, క్రియలో చూపించటానికి వారికి సాధ్యం కాలేదు. ఏరోజు విషయాలు ఆ రోజు రవీంద్రనాథ్ నరసింహంగారితో చెప్తుండేవాడు. ఆయన కొత్తగా ఏ యే ప్రయత్నాలు చెయ్యాలో, ఎవరెవరిని కలుసుకోవాలో రవీంద్రనాథ్‌కి సలహా ఇస్తుండేవారు.

ఒకరోజున నరసింహంగారు, "వీళ్లెవరూ లాభం లేదురా. నా కిప్పుడు జ్ఞాపకమొచ్చింది. పార్థసారథి అని మీ నాన్న కొక స్నేహితుడుండేవాడు. గొప్ప వ్యాపారస్థుడు. పెయింట్సు తయారుచేసే ఫ్యాక్టరీలూ, అవి అమ్మే బ్రాంచీలు అతనికి చాలా వున్నాయి. అతనికి మీ నాన్న అంటే చాలా అభిమానం. నాకెలా తెలుసుంటే, ఈ వూరిలో మా కో లెక్చరరు సత్యనారాయణ కొడుక్కి మీ నాన్న రికమెండేషను లెట రిచ్చాడు. పార్థసారథి దగ్గర కెళ్లమని అయిదేళ్లక్రిందట. వాడిపేరు సత్యమూర్తి. మీనాన్న ఇచ్చిన రికమెండేషను లెటరు చూడగానే పార్థసారథి అతనికి వెంటనే ఉద్యోగమిచ్చాడు. వా డిప్పుడు బెజవాడ బ్రాంచిలో మేనేజరుగా పని చేస్తున్నాడని విన్నాను. కాబట్టి, నువ్వు పార్థసారథిని కలుసుకుంటే నీకు తప్పకుండా ఉద్యోగం దొరుకుతుంది. ముందు బెజవాడవెళ్లి సత్యమూర్తిని కలుసుకో. వాడి ద్వారా పార్థసారథిని ఎలా కలుసుకోవాలో వాకబు చెయ్యి. సాధారణంగా, నెలకొకటి రెండుసార్లు తన బ్రాంచెస్ అన్నీ తిరగడం పార్థసారథి కలవాటని విన్నాను" అని రవీంద్రనాథ్‌తో చెప్పారు.

రవీంద్రనాథ్‌కి నరసింహంగారి మాటలు అంత ఉత్సాహం కలిగించలా. ఎందుచేతనంటే, ఊళ్లో వుండి, ప్రతిదినమూ తన తండ్రితో ప్రాణ స్నేహితులులా తిరిగినవాళ్లే తనకు సాయం చెయ్యకపోగా, ఎక్కడో దూరపు ఊళ్లో ఏనాడో తన తండ్రి నెరుగున్న పార్థసారథిగారు తనకు సాయం చేస్తాడంటే అతనికి నమ్మకం కలగలేదు. పైగా రైలు ఖర్చులూ, భోజనం ఖర్చులూ వగైరాలకు పాతిక రూపాయలుండాలి. ఎలాగో పాతిక రూపాయలు సంపాదించి తను వెళ్తే, అక్కడ పని దొరక్కపోతే ఈ డబ్బు ఖర్చు దండుగవుతుంది. ఆ ప్రయత్నం లాభిస్తుందని తననుకోటం లేదని నరసింహంగారితో చెప్పాడు.

"ఒరేయ్! నీ అంత చచ్చుఘటాన్ని నే నెక్కడా చూడలేదురా. అన్నిటికీ ముందరే నీళ్లు కారిపోతావేం? అన్నిరకాల ప్రయత్నాలూ చెయ్యాలి. మనలో వున్న ప్రతిభనూ, చాకచక్యాన్నీ చూపించి, అవతలివాడి అభిమానం సంపాదించాలి. వీలు చూసుకొని మన పని కానిచ్చుకోవాలి. నిన్ను చూడగానే ఎవడూ ఉద్యోగం ఇచ్చెయ్యడు. వాడికి నీ అవసరం వుందనిపించేట్లు నువ్వు ప్రవర్తించాలి. మీ నాన్నకున్న తెలివి తేటలలో నూరోవంతు నీకున్నా, ఈపాటికి ఏదో ఉద్యోగం సంపాదించేవాడివి" అన్నారు నరసింహంగారు కోపంగా.

రవీంద్రనాథ్, తండ్రియొక్క తెలివి తేటల గురించీ, ప్రతిభగురించీ చాలామందినోట అనేక పొగడ్తలు విన్నాడు. తన తండ్రికున్న సమర్థతలో—

స్నేహం

వందోవంతైనా తనకి లేదట! తన తండ్రి పోలిక ఒక్కటీ తనకి రాలేదట! తన్ను పట్టి చవటలలో లెక్క గట్టి అంతా మాట్లాడటం అతనికి పరిపాటై పోయింది. తనకి తెలిసినంతమట్టుకూ, బ్రాందీ బడ్డు సేవించటంతప్ప, తనకన్నా దేనిలో తన తండ్రి గొప్పో తెలియదు. పోనీ అదేదైనా కీలకం—సమర్థత అనేది—ఆయనకు తెలుసేమో? పోతూ, పోతూ తన చెవులో దాన్ని పూదేసి, ఆయన చనిపోయినా బాగుండేది. ఆయన ఆ పనీ, చెయ్యలేదు అనుకొని నిట్టూర్చాడు రవీంద్రనాథ్.

ప్రస్తుతంలో నరసింహంగారి మాటను పాటించడం తప్ప, వేరే చెయ్యగలిగిందేమీ లేదనుకున్నాడు. రవీంద్రనాథ్. బెజవాడ బయల్దేరి వెళ్తానని నరసింహంగారితో చెప్పాడు. ఆయన తన స్నేహితుణ్ణి కలుసుకొని మాట్లాడి, పార్థసారథిగారి కంపెనీ పేరూ, బెజవాడ ఎడ్రసూ సంపాదించి రవీంద్రనాథ్‌కు తెలియపరచారు.

పెట్టే, బెడ్డింగూ పట్టుకుని రైలెక్కాడు మిస్టర్ రవీంద్రనాథ్. బి. ఏ. ఫెయిల్డు ఉద్యోగార్థియై. ఈ ప్రపంచంలో తన కొక స్థానం సంపాదించుకోవాలంటే, ఏ వ్యక్తికైనా ఎంత కష్టమో అతని కిప్పుడు తెలిసివస్తోంది. కొందరు అదృష్టవంతులకు అన్నీ వాటంతట అవే సమకూరుతాయి. కొందరికి వాటిగురించి తాపత్రయపడనవసరమే వుండదు. వాళ్ల జీవితం 'వడ్డించిన విస్తరి!' తన లాంటివారికి ఎంత ప్రయత్నించినా ఒక చిన్న ఉద్యోగమే కలిసిరాదు.

బెజవాడలో ఒక హొటల్లో రూము అద్దెకు తీసుకొన్నాడు. స్నానం, భోజనం వగైరాలు కానిచ్చి, కాస్త శుభ్రమైన బట్టలు, వున్నవాట్లో ఏరి, వేసుకొని బయల్దేరాడు రవీంద్రనాథ్.

ఆ సమయంలో రవీంద్రనాథ్‌ని చూసిన వాళ్లెవరైనా, ఏదో పెద్ద వ్యథతో బాధపడుతున్న యువకుడు, పాపం! అనుకుంటారు. హాయిగా ఆడుతూ, పాడుతూ (రవీంద్రనాథ్‌కి, ఆట సంగతెలా వున్నా, సినిమా పాటలు కొన్ని వచ్చును) తిరగవలసిన వయస్సులో, ఉద్యోగంకోసం ఎక్కే గుమ్మం అయింది అతని బ్రతుకు! అందువలన అతని మొహంలో ఏదో అస్పష్టమైన వేదనా, చూపుల్లో భరింపరాని దిగులూ (ఆదిగులువల్లే తనకు కొద్దిదూరంలో ప్రక్కనే నడుస్తున్న ఒక చక్కని అమ్మాయిని కూడా అతనుగమనించలేదు) నడుంవంచేసి ముందుకు పడిపోతున్నాడేమోననిపించే నడకా, (ఆ నడకవల్లే ఎదురుగుండా—తన బృహత్‌శరీరాన్ని అతి జాగ్రత్తగా మోసుకుంటూ, మందయానంతో వస్తున్న ఒక ఏభైయేళ్ల వయస్సు గలిగి, సరిగ్గా అన్నే అంగుళాల నడుము కొల్త గలిగిన గజగమనకు 'డాష్' ఇచ్చి ఆవిడ దగ్గిర్నించి నాలుగు ఆశీర్వచనాలు పుచ్చుకొని వాటికి రెట్టింపు 'సారీ'లు ఆవిడ కిచ్చేసి తన మానాన తను పోతూ) దారేపోయేవారికి కొందరికి అతని నొక వింతవ్యక్తిగా కన్పించేట్టు చేశాయి కాని అందరికీ కాదు! ఎందువల్లనంటే కొందరికి ప్రకృతి, సిద్ధంగా కొంత కళాత్మక దృష్టి వుంటుంది. అంటే మామూలుగా ప్రకృతిలో అందరికీ కన్పించని అందం వాళ్లకిట్టే కన్పిస్తుంది. వూరికే గజిబిజిగా పెరిగిపోయిన చెట్లూ, చేమలూ, వాటికిపూసే పువ్వులూ కాయలు మొదలైన వాటిని చూసి, 'ఆహా! ఎంత రమణీయంగావుంది ప్రకృతి, అంటారు వాళ్లు. రోజూ మామూలుగా అస్తమించే సూర్యుణ్ణీ, ఆకాశాన్నీ చూసి, 'ఓహో! సంధ్య వెలుగులు ఎంత విచిత్రంగా వున్నాయి!' అని కూడా ●నేస్తారు. అచ్చు, ●లాటి 'కళాదృష్టి' గలిగిన ●మ్మాయే రవీంద్రనాథ్ ప్రక్కన,కొద్ది దూరంలోనడుస్తో●).

ఆ అమ్మాయిపేరు లీల. వయస్సు పందొమ్మిది. అందమైనదనే చెప్పాలి.

లీల రవీంద్రనాథ్ యొక్క మొహంలో, అందాన్నీ, అమాయకతనీ చూసింది. అతని మొహంమీద జుట్టు కొద్దిగా పడివుండడం, అతని ధ్యాస ఎక్కడో వుండడం లాటిలక్షణాలు, ఆమె దృష్టిలో అతని నొక 'రొమాంటిక్ హీరో'ని చేశాయి. దిగులుతో కూడిన అతని కళ్లు, ఆమెకు చాలా అందంగా కన్పించాయి.

ఇద్దరూ ప్రక్క ప్రక్కనే చాలాదూరం నడిచి ఒక పెద్ద మేడ దగ్గరకు వెళ్లారు. ఆ మేడముందు రవీంద్రనాథ్ ఆగి, అక్కడ కట్టిన బోర్డును పరిశీలించసాగాడు. లీల అనే అమ్మాయి, ఆ మేడమెట్లు ఎక్కి పైకి వెళ్లిపోయింది. ఆ విషయం కూడా రవీంద్రనాథ్ గమనించలేదు. ఆ అమ్మాయి దృష్టి మాత్రం రవీంద్రనాథ్ మీదే వుండడంవల్ల, అతను ఆ బోర్డునుచూసి సంతృప్తిపడ్డాడనీ, తన వెనకాలే మెట్లు ఎక్కి మేడమీదకువస్తున్నాడనీ గ్రహించింది.

రవీంద్రనాథ్ చూసిన బోర్డుమీద, "రాయల్ పెయింట్స్ కంపెనీ, బ్రాంచి ఆఫీసు విజయవాడ' అని వుంది. మేడమీదవున్న ఆఫీసుకువెళ్లి, ●క్కడొక గుమస్తాతో తను, మేనేజరు సత్యమూర్తిని కలియగోరుతున్నానని చెప్పాడు రవీంద్రనాథ్. ఆ గుమస్తా, ఒక ప్యూన్‌నిపిల్చి, రవీంద్రనాథ్‌ని మేనేజరుగారివద్దకు తీసుకు వెళ్లమని చెప్పాడు. మేనేజరుగారింకా ఆఫీసుకు రాలేదనీ, రాగానే తీసుకు వెళ్తాననీ, అంతవరకూ అక్కడొక కుర్చీమీద కూర్చోమనీ ప్యూన్ రవీంద్రనాథ్‌తో చెప్పాడు.

ప్యూన్ చూపించిన కుర్చీలో కూర్చొని ఆఫీసంతా కలయచూశాడు రవీంద్రనాద్. అయిదుగురు గుమస్తాలు వివిధశాఖలలో పని చేస్తున్నట్లు కన్పించింది. ఒక లేడీ టైపిస్టు కూడా......ఆమె వైపు ఒక నిముషమాత్రం చూసి, తల తిప్పేసుకున్నాడు రవీంద్రనాథ్. అతనికి, లేడీ టైపిస్టుల్ని పరిశీలనగాచూసే మనస్థితిలేదు.

అయిదేళ్లక్రితం వట్టి అనామకుడైన ఒక వ్యక్తి తన తండ్రి రికమెండేషన్‌వల్ల ఇంత మంచి ఆఫీసుకి మేనేజరయ్యాడు. తను కేవలం రామకృష్ణగా రబ్బాయినని చెప్తే, ఈ మాత్రపు వుద్యోగమైనా ఇవ్వరా పార్థసారథిగారు? అయినా, ఎమో! ఈ రెండు నెలలబట్టీ తనకు కలుగుతున్న అనుభవాలుచూస్తుంటే 'పోనీ మేనేజరవక్కరలేదు. ఒక గుమస్తా ఉద్యోగమిచ్చినా చాలు' అనిపిస్తోంది. అంత మాత్రం ఆయన సాయం చెయ్యడా? అని ఆలోచిస్తూ కూచున్నాడు రవీంద్రనాథ్.

మేనేజరు సత్యమూర్తిగారు ఒక అరగంట గడిచాక వచ్చారు. ఆయనను రవీంద్రనాథ్ కలుసుకొన్నాడు. రామకృష్ణ గారి అబ్బాయని తెలిసి, అతన్ని

స్నేహం

సత్యమూర్తిగారు చాలా గౌరవించారు. రామకృష్ణగారు ఎలా చనిపోయినదీ, అప్పటినుంచీ తమ కుటుంబం ఎంత అవస్థపడుతున్నదీ, అన్ని విషయాలూ రవీంద్రనాథ్ ఆయనతో చెప్పాడు. తను ఉద్యోగంకోసం ప్రయత్నిస్తూ, తన తండ్రి స్నేహితుల్ని చాలా మందిని కలిశాననీ, కాని ఎవ్వరూ సాయం చెయ్యలేదనీ చెప్పాడు. పార్థసారధిగారు తన తండ్రి ముఖ్యస్నేహితులలో ఒకడని తెలిసిందనీ, ఆయనను కలుసుకుంటే ఏమైనా ఉద్యోగం దొరకవచ్చునని తెలిసి వచ్చానని చెప్పాడు. సత్యమూర్తిగారు అతను చెప్పిన మాటలన్నీ సావకాశంగా విన్నారు. రెండు నిముషాలు ఆలోచించారు.

"మిస్టర్ రవీంద్రనాథ్, మీ పరిస్థితిని చూస్తుంటే నాకు చాలా జాలి వేస్తోంది. నా చేతిలో ఏమాత్రం శక్తి వున్నా మీకు తప్పక సాయం చేసేవాణ్ణి. పార్థసారధిగారు మీరనుకున్నంత సహృదయులు కారు. ఆయన యిప్పుడు, కంపెనీలో కొత్తగా ఎవర్నీ వేసుకోవద్దని మాకు 'ఇన్‌స్ట్రక్షన్సు' ఇచ్చారు. నిజానికి ఆయన్నని కూడా ఏమీ లాభంలేదు. రెండు సంవత్సరాలనుంచీ కంపెనీ నష్టంలో నడుస్తోంది. అటువంటి సమయంలో న్యాయానికి వున్నవాళ్లనే తీసెయ్యవలసిన పరిస్థితి. అయినా నేను ఆయనతో అనేక విధాల చెప్పి, ఒప్పించి, ఎవర్నీ తీసెయ్యకుండా చూస్తున్నాను" అని చెప్పాడు సత్యమూర్తి రవీంద్రనాథ్ తో.

తన దురదృష్టం ఎక్కడికి తను వెళ్లినా తన వెంటే వస్తోందని రవీంద్రనాథ్ విచారించాడు. పోనీ, ఈ కంపెనీ కాకపోతే మరొక కంపెనీ దేన్లోనైనా పార్థసారధిగారి ద్వారా ప్రయత్నించమని తనకు నరసింహంగారు చెప్పిన మాటలు జ్ఞాపకమొచ్చాయి.

"పార్థసారధిగారి నెలాగైనా కలిసి మాట్లాడాలి. ఆయన ఎప్పుడు వస్తారు ?" అని రవీంద్రనాథ్ సత్యమూర్తి నడిగాడు.

"అబ్బే! ఆయనతో మాట్లాడి లాభంలేదు. పరిస్థితంతా నేను విపులంగా చెప్పానుగా."

"అవుననుకోండీ. పోనీ మీ కంపెనీలో కాకపోతే మరో కంపెనీలోనైనా ఆయనగారిద్వారా ఉద్యోగం సంపాదించవచ్చునేమోననే ఆశకొద్దీ అడుగుతున్నాను. ప్రస్తుతంలో ఆయన ఎప్పుడు వచ్చేదీ చెప్తే, ఆయన వచ్చేవరకూ ఈ వూళ్లోవుండి, ఆయన వచ్చాక ఆయనను ఒకసారి కలిసి వెళ్తాను."

రవీంద్రనాద్అన్న ఈ మాటలువిని, సత్యమూర్తి కొద్ది క్షణాలు ఆలోచించాడు. తరువాత, "ఆయన ఎప్పుడు వస్తారో ఎవరికీ తెలియదు. మద్రాసులో నివసిస్తున్నారు. ఆయనకు బుద్ధిపుడితే, కారులో రావచ్చు. లేదా ప్లేన్‌లోనైనా రావచ్చు" అని అన్నాడు.

"అయితే మద్రాసే వెళ్లి కలుస్తాను" అన్నాడు రవీంద్రనాథ్, సత్యమూర్తిగారి సలహాను కూడా తెలుసుకోగోరుతున్నట్లు మొహంపెట్టి.

సత్యమూర్తి అలా లాభం లేదన్నట్లు తలూచాడు. కాస్సేపు నిశ్శబ్దంగా వూరుకున్నాడు. రవీంద్రనాథ్ కి అతనేదో ఆలోచిస్తున్నట్లు కన్పించింది.

కొంచెంసేపు ఆలోచించిన తరువాత సత్యమూర్తి, "స్నేహితులు ఆపదలో వున్నారూ అంటే నాకు అన్నం నీళ్లూ సయించవు. మీకు పార్థసారధిగారిని కలుసుకోవటంవల్ల ఏమీ ప్రయోజనంలేదని ముందే చెబుతున్నా. నేను మట్టుకు నాకు చేతనైన సహాయం మీకు చెయ్యలేకుండా ఉండలేను."

"పోనీ మీకు ఇంకే కంపెనీవాళ్ళు అయినా తెలిస్తే"

"ఆ, మనకున్న శ్రద్ధ వాళ్లకుంటుందా? ఈ కంపెనీలోనే ఏదో 'వేకెన్సీ' సృష్టించడానికి ప్రయత్నిస్తాను. మీకోసంఎంతకష్టపడవలసివచ్చినాపడ్తాను. ఏదో ఒక కుటుంబానికి కాస్త సాయం చెయ్యగలిగామంటే, ఎవరి సంగతెలా వున్నా, భగవంతుడు సంతోషిస్తాడు."

"నా గురించి మీకు శ్రమ అయ్యేట్టుంది."

"శ్రమకేముంది! రేపీపాటికి మీరు నన్ను వచ్చి కలిశారంటే ఏ విషయమూ చెప్తాను" అన్నాడు సత్యమూర్తి.

మొదట్లో నిరుత్సాహంగా మాట్లాడినా, తరువాత ఏదైనా సాయం చేస్తానని మాటిచ్చినందుకు సత్యమూర్తిని ఎంతో మెచ్చుకుంటూ, మర్నాడు మళ్లీ కలుస్తానని రవీంద్రనాథ్ వెళ్లిపోయాడు.

ఇన్నాళ్లకు తన కొక ఆశాకిరణం కన్పించినందుకు రవీంద్రనాథ్ హృదయం ఆనందంతో నిండిపోయింది. సత్యమూర్తి సాయం చేస్తానన్నాడు! ఏదైనా 'వేకెన్సీ' సృష్టిస్తా నన్నాడు! నిజంగా అతను ఎంతో మంచివాడు! అతని మాటల్నిబట్టి చూస్తుంటే పార్థసారధిగార్ని కలుసుకొని కూడా లాభంలేదు. సత్యమూర్తే ఏదైనా ఉపకారంచేస్తే చెయ్యాలి. ఆరోజల్లా రవీంద్రనాథ్, హుషారుగా బెజవాడంతా తిరుగుతూ గడిపేశాడు.

మరునాడు రవీంద్రనాథ్ ఆఫీసుకు వెళ్తూంటే అతనిలో దిగులుగాని, తొందరగాని లేవు. సరదాగా మెల్లిగా, పరీక్ష పేసయినట్టు మునుపే తెలిసిన కుర్రాడు పేపరు చూస్తున్నట్టు, దీమాగా నడువసాగాడు. అతని కళ్లకి స్పష్టంగా తనకు కొద్దిదూరంలో నడుస్తూ, అప్పుడప్పుడు తనవైపు చూస్తున్న ఒక అమ్మాయి కన్పించింది. ముందర ఆమె నెక్కడో చూసినట్లుందనుకొన్నాడు. తరువాత జ్ఞాపక మొచ్చింది. ఆమె రాయల్ పెయింట్స్ కంపెనీలో టైపిస్టు!

రవీంద్రనాథ్ చాలా అమాయకుడు. అతని దృష్టిలో ఆడా మగా తేడాలేదు. ఎలాటివారితోనైనా, చాలా చనువుగా మాట్లాడతాడు. అతన్ని దిగులు ఆవేశిస్తే, పాతాళానికి క్రుంగిపోతాడు. సంతోషం వస్తే ఆకాశాన్నంటుతాడు. రాయల్ పెయింట్స్ కంపెనీ రవి దృష్టిలో ఒకపెద్ద ఆశాజ్యోతి! అందులో పనిచేసేవారంతా తన ఆత్మ బంధువులన్నమాటే! పైగా, ఈ అమ్మాయి టైపిస్టు. ఈమెతో తనకు చాలా అవసరముంటుంది. గబగబ ఆమెవద్దకు వెళ్లాడు.

"ఏమండీ! మీరు ఆఫీసుకి వెళ్తున్నారా?"

లీల, రవీంద్రనాథ్ వైపు ఒకసారి చూసి, తల వంచుకుని కొంచెం బెట్టుగా, "అవును" అని సమాధానం ఇచ్చింది. ఆమె గొంతుక, 'ఇలా కొత్త'వాళ్ళు ఆమెని పలకరించటం ఆమెకు చాలా కోపం తెప్పిస్తుంది అని సూచన ఇచ్చేట్లుంది. రవీంద్రనాథ్ అలాటివి గమనించడు. అతనికి, తన మనసులోవున్న మాటల్ని పైకి అనెయ్యడమేగాని, ఎదుటివారి మనస్సులోని వూహల్ని పసిగట్టగల శక్తిలేదు.

"నిన్న మిమ్మల్ని ఆఫీసులో చూశాను. ఈ ఊళ్లో నా కెవరూ తెలియదండీ. పాపం! సత్యమూర్తిగారు చాలా మంచివారు. నా కష్టపరిస్థితిని చూసి ఉద్యోగం ఇస్తా నన్నారు. అసలు నేను పార్థసారధిగారిమీద ఎంతో ఆశ పెట్టుకున్నాను. కాని ఆయనవల్ల లాభంలేదని మేనేజరుగారు చెప్పారు. మీకు పార్థసారధిగారు తెలుసనుకుంటాను."

"తెలుసు" అంది లీల, రవీంద్రనాథ్ యొక్క బోళా మనసును క్రమంగా అర్థం చేసుకుంటూ.

"ఆయన మా నాన్నగారూ స్నేహితులు. అయితేనేం? ఆయనకు కంపెనీ పరిస్థితి ప్రోత్సాహకరంగా లేదట. ఎవర్నో కొందర్ని ఉద్యోగంలోంచి తీసేద్దామని కూడా అనుకున్నారట. సత్యమూర్తిగారు అడ్డపడి తీసెయ్యనివ్వలేదట. నిజంగా చాలా మంచి పని చేశా రాయన. ఆయన చాలా ఉపకారస్థులులా వున్నారు. ఏమంటారు?"

లీల, తన బెట్టు చాలావరకూ సడలించింది. ఆమె సాధారణంగా మగవారినెవ్వరినీ తనవద్దకు చేరనివ్వదు. వారిని చాలాదూరంలోవుంచి మాట్లాడుతుంది. చనువిస్తే ప్రతిమగవాడు హద్దు మీరడానికి చూస్తాడనీ, అలా లోకువైన తరువాత ఆ స్త్రీని గడ్డిపోచకన్నా హీనంగా చూస్తాడనీ ఆమెకు తెలుసు. ఆమె మెట్రిక్ పాసై, షార్టుహాండు, టైపురైటింగ్ నేర్చుకొంది. తండ్రికి కొంత చేదోడు వాదోడుగా వుందామని ఉద్యోగంలో చేరింది. రవీంద్రనాథ్‌ని చూసిన దగ్గర్నుంచీ అతనిలో, ఇంతవరకూ తనకు ఎవరిలోనూ కన్పించని ఆకర్షణ ఆమెకు కన్పించింది.

"అలాగే అందరూ అంటారు" అంది.

"బహుశా నాకేదో ఉద్యోగం ఇస్తారనుకుంటాను."

లీల తల వూపింది. ఇంతట్లోకి ఇద్దరూ ఆఫీసు దగ్గరకు వచ్చేశారు. లీల మేడ ఎక్కి తన సీటులోకి వెళ్లిపోయింది.

సత్యమూర్తి ఆవాళ త్వరగానే ఆఫీసుకు వచ్చాడు. రవీంద్రనాథ్ అతని రూములో ప్రవేశించగానే, సత్యమూర్తి, "మీ విషయమే తీవ్రంగా ఆలోచిస్తున్నాను. మీకు పనిచెయ్యడంలో పూర్వానుభవమేమీ వున్నట్లు మీరు చెప్పలేదు" అన్నాడు.

"నే నింతకు మునుపెక్కడా పని చెయ్యలేదు."

"అదే పెద్దచికాకు. ఆఫీసులో ఏదైనా 'సీటు' ఇద్దామంటే మీకు ఆఫీసు సంగతి బొత్తిగా తెలియదు. పోనీ సేల్సుమాన్‌గా వేసుకుందామంటే, దానికి ఎంతో కష్టపడాలి. ఎందరి చుట్టూనో తిరగాలి. ఓర్పూ, సహనం, శరీర బలం ఇవన్నీ వుండాలి."

"కష్టపడి పనిచెయ్యటానికే ప్రయత్నిస్తాను, మీరు ఏ పని ఇచ్చినా చెయ్యగలను."

సత్యమూర్తి కొద్దిగా ఆలోచించి, "సరే ప్రస్తుతానికి 'సేల్సుమాన్'గా చేరండి" అన్నాడు.

రవీంద్రనాథ్ మొహం ఆనందంతో వికసించింది. ఎలాగో కష్టపడి తానొక ఉద్యోగి కాగలిగానని తృప్తి కలిగింది. సత్యమూర్తిద్వారా తాను చేయవలసిన ఉద్యోగపు వివరాలన్నీ తెలుసుకున్నాడు. బెజ

వాడలోనే తన మకాం వుండాలనీ, నెలకు యిరవై రోజులు ఆ చుట్టుపట్లవున్న వూళ్లన్నీ తిరిగి, రాయల్ పెయింట్సుకు 'సేల్సు' సంపాదించాలనీ, తక్కిన పది రోజులూ ఆఫీసులో పని చేస్తూ, ఆఫీసు పనిలో కూడా అనుభవం సంపాదించాలనీ తెలుసుకున్నాడు. ఇది కేవలం అతని అర్హతను పరిశీలించటానికేననీ, ఆరునెలలు(అ(ప్రంటీస్) శిక్షణాకాలం(క్రింద పరిగణింపబడుతుందనీ, తరువాత ఖాయం చేస్తామనీ సత్యమూర్తి చెప్పాడు.

తనకు ఇంత గొప్ప ఉపకారం చేసినందుకు సత్యమూర్తిని రవీం(ద్రనాథ్ ఎంతో అభినందించాడు. తను కేవలం పరోపకారబుద్ధితో (ప్రవర్తించే మనిషిననీ, పార్థసారధిగారిని అడగనైనా అడగకుండా ఈ ఏర్పాటు చేశాననీ, ఒకవేళ ఆయనకు తెలిసి తనను — ఇలా అడిగిన వాళ్లందరికీ ఉద్యోగా లిచ్చేస్తే ఎలాగ?— అని కోప్పడినా అందుకు తను సిద్ధపడివున్నానని చెప్పాడు సత్యమూర్తి. అతని వంచి తనానికి రవీం(ద్రనాథ్ ఎంతో విస్మయుడై, అతనంటే ఎనలేని గౌరవాన్ని చూపించడం ఆరంభించాడు. సత్యమూర్తి, రవీం(ద్రనాథ్ కి ఎన్నో నీతులు బోధించాడు. 'సర్వీస్ అంటే ఏమిటో తెలుసుకోవాలన్నాడు. పై అధికార్లకు ఎప్పుడూ వినయ విధేయతలు చూపిస్తూ మెలగా లన్నాడు. ముఖ్యంగా తను చెప్పినట్లు రవీం(ద్రనాద్ తు. చ. తప్పకుండా నడిస్తే చాలా పైకి వస్తాడన్నాడు. తప్పకుండా అలాగే (ప్రవర్తిస్తానని రవీం(ద్రనాథ్ సత్యమూర్తికి హామీ యిచ్చాడు.

ఉద్యోగం ఏర్పాటయింది కాబట్టి, తను వుండ

స్నేహం

డానికి రూము ఒకటి చూసుకోవాలనుకున్నాడు రవీం(ద్రనాథ్. అతనికి రాయల్ పెయింట్సు కంపెనీ ఆఫీసులో, సత్యమూర్తి తరువాత నచ్చిన వ్యక్తి టైపిస్టు లీల. తక్కిన గుమస్తాల ధోరణి చాలా ముభావంగా కన్పించడంవల్ల వారితో రవీం(ద్రనాథ్ ఎక్కువ మాట్లాడలేదు. సాయంకాలం లీల ఆఫీసునుంచి వచ్చేస్తూంటే ఆమెను మళ్లీ కలుసుకుని ఆమెతో నడుస్తూ, మాట్లాడడం (ప్రారంభించాడు రవీం(ద్రనాథ్. లీల కూడా అతనిది కల్లా కపటంలేని హృదయమని (గ్రహించి, అతనితో బెట్సు లేకుండా మాట్లాడ నారంభించింది.

ఆమెతో తనకుద్యోగం దొరకడం ఎంత అవసరమో, తను ఎన్ని చికాకులు పడ్డాడో, ఇప్పు డీ ఉద్యోగం దొరికిందని తెలిస్తే తన తల్లీ, చెల్లెళ్లూ ఎంత సంతోషిస్తారో అన్నీ చెప్పసాగాడు. అతను చెప్పే మాటల్ని వింటూ, మధ్య మధ్య చాలా దూరం అతనితో కలిసి నడిచింది.

"మీరు (ప్రస్తుతం ఎక్కడ వుంటున్నారు?" అని అడిగింది లీల

"హోటల్లో వుంటున్నానండి. అన్నట్టు మరచాను. అదొక సమస్య పరిష్కరించాలండీ. (ప్రస్తుతం నా కొక రూము కావాలి. దానికి ఎలా (ప్రయత్నించాలో ఏమిటో? నరసింహం మామయ్యకు రాస్తాను. ఆయనవస్తే నాకొక మంచి రూము చూసిపెడ్తారు.

లీలకు నవ్వు వచ్చింది. కాని అణిచేసుకుంది. "రూము వెతకడంకోసం ఆయనెందుకు లెండి. మీరే వెతుక్కోవచ్చు" అంది.

"అబ్బే! అలా లాభం లేదండి. అద్దె విషయం మాట్లాడడం నాకు తెలియదు. అయినా, బోలెడు మంచి చెడ్డలు చూడాలి" అన్నాడు రవీం(ద్రనాథ్ అదంత సామాన్యమైన విషయం కాదన్నట్టు.

"మీ కభ్యంతరం లేకపోతే, మా యింట్లో ఒక గది ఖాళీగావుంది. అది మేము ఎవరికైనా అద్దెకిస్తూ వుంటాం. (ప్రస్తుతం అందులో మీరు దిగవచ్చు" అంది లీల.

"రక్షించారు. అద్దె ఎంత?"

"ముందర మీరు రూము చూసుకోండి. తరువాత అద్దె విషయం మా నాన్నగారితో మాట్లాడొచ్చు."


"గట్టి చిక్కు తెచ్చిపెట్టారే. అలాటి వ్యవహారాలు పరిష్కారం చెయ్యడం నావల్లకాదు" అన్నాడు రవీం(ద్రనాథ్ చేతకానితనం (ప్రకటిస్తూ.

లీల నవ్వుతూ, "అందులో పెద్ద విశేషమేముంది మునుపున్నవాళ్లు ఎంతిచ్చారో, మీరూ అంతే ఇస్తారు" అంది

"రైట్. మంచి ఉపాయం చెప్పారు. పదండి" అన్నాడు రవీం(ద్రనాథ్. లీల తమ యిల్లు కొద్ది దూరంలోనే వుందని చెప్పింది. మొత్తానికి లీల ఇల్లు ఆఫీసుకు దూరంగానే వుంది.

(సశేషం)

గళ్లనుడికట్టు - 97




అడ్డం

1. వివరాలా ? (—తీయటం, అంటారు.)
3. తొలివండగ !
5. ఒకప్రక్క కొరగుట !
8. మీరే !
9. ఇవి తతిలో సమూహము.
11. త్రాసు తిరగబడింది.
12. విత్తం కూడా తిరగబడింది.
15. నీరుల్లి. ఇదీ తిరగబడే ఉంది
17. కలత, తొట్రుపాటు : లతిక మకరములో దొరకక తప్పదు.
18. నక్షత్రం.
19. మశకము.
20. నీటిమీద తేలే విద్య.
21. 22 నిలువులో వేడికి సంబంధించినది.
23. బుద్ధుని పేరు ముందు వచ్చే ఒక వూరు; బీహార్‌లోనిది.
24. ఆకు—
26. దీపము వెలది నవ్వులో ఉంది.
28. మాట తల్లక్రిందు లయింది.
29. అతనిచేత కినుక, కాని కరక కావాలి !
31. ఆకాశము చిందరవందర.
33. పాదములు.
34. శత్రువు.
35. అటునుంచి తక్కువ. వాలు లిపిలో వెతకండి.

నిలువు

1. ఆచారము, నడత.
2. రాదు ! ఆజ్ఞ తల్లక్రిందులయింది.
3. మెడకు తగిలిస్తే ప్రమాదం.
4. ఇది విని స్వర్గం చూడండి.
5. భర్త.
6. క్షీరాబ్ధి.
7. తంతునని బెదిరించిన ఉత్సవ విశేషము వచ్చునా?
10. న్యాయాధిపతి.
13. ప్రతిమలో కొంచెం లోపించినా అదే !
14. భాగము.
16. చిక్రోడము !
19. ఏదో పిడికిలితో దొంగతనం బయటపడాలి.
20. ఇది.
22. పిమ్మట.
23. తల.
25. అతనుడు.
27. ముందు—, అంటారు.
28. అధికము తల్లక్రిందులయింది.
29. పొలాలు.
30. పోకిరిలో వరాహము ఉంది మరి !
31. గోవు.
32. సందడి ముదుసలిపదంలో ఉండక ఏం చేస్తుంది. ?

96-వ గళ్లనుడికట్టుకు జవాబు



"భర్త, భార్యకు తన ఆలోచనలు, పనులు చెప్పాలంటావా?" వాసుదేవరావు తన మిత్రుణ్ణి సలహా అడిగాడు.

"అబ్బే! అనవసరం. అతడి ఆలోచనలేమిటో ఆవిడిముందే పసిగడుతుంది. ఇహ పనులంటావా పొరుగువారు చెప్పనే చెబుతారు!" మిత్రుడు హితోపదేశం చేశాడు.

కె. లక్ష్మీపతి (హైదరాబాదు)

గళ్లనుడికట్టు - 96 లో 24. 27 గళ్లలో ఉన్న ఏకాక్షరాలకు పొరపాటున ఆధారాలు ఇవ్వలేదు. అందుకు చింతిస్తున్నాము.

ము, కలయికతో కోశములుగానూ, కోశముల కలయికతో అతి సంక్లిష్టమయిన జంతుశరీరముగానూ మారిఉంటవి.

మనము ఇప్పుడు తనలనుగురించి, మన దేహస్థితినిగురించి చర్చిస్తున్నాము. మన దేహస్థితే లేకపోతే "మనము" ఉండము. కాని కేవలం దేహముమాత్రమే మనము కాము. తనమూ దేహమూ కలిసి దేహస్థితి ఏర్పడుతున్నది. అంటే ప్రాణశక్తి వస్తుసంయోగం పొంది జీవి, సజీవమయిన వస్తుపరిణామంవల్ల మనస్సూ, బుద్ధీ, ఏర్పడి "మనము" తయేర్పడుతున్నాము. మనస్సూ దేహమూ గతి శ్రుతీ తప్పినప్పుడు వ్యాధి ఏర్పడుతున్నది. ఈ "ప్రాణశక్తి" దానికి ఆశ్రయమిచ్చే వస్తువుయొక్క పరిణామమేనా ? లేక వస్తువులో ఉన్న, వస్తువుకు భిన్నమయిన, భేదమయిన, మరొక శక్తియా ? దాని స్వరూప స్వభావా లేమిటి ? ఇటువంటి సందేహాలు మానవులమయిన మనకే కలుగుతవా ? లేక అన్ని జంతువులకూ కలుగుతవా ? మనకు తెలిసినంత వరకు, మనకుమాత్రమే కలుగుతవి. అదే, జంతువులమీద మనం పొందిన పరిణతి. పెద్దపులి మేకను చంపి "అయ్యో చంపేనే" అని బాధపడదు. మనిషి మేకను పెంచి, దానిమీద అనురాగం పెంచుకుని, అభ్యాసంవల్ల దాన్ని కోసుకొని, తిని, బాధపడి, శాకాహారిగా మారిపోవచ్చు. ఈ విచక్షణ చేతనే మనం "మనం" అవుతున్నాం. ఇందువల్లనే మనం మనకన్నా వేరయిన జీవులుగా మారిపోవచ్చు. అల్లా మారి, అధిమానవశక్తులు సంపాదించినవారు ఇది వరకే ఉన్నారు. ఇకముందూ ఉంటారు. ఈ ఉద్యమంలోనే మానవుడు ప్రకృతిరహస్యాల నెన్నింటినో భేదించి, ఇప్పుడు ప్రాణశక్తిమీదకు తన దృష్టి మళ్ళిస్తున్నాడు. స్థూల దేహమును గురించి దాని నిర్మితినిగురించి తెలుసుకుంటేగాని దాని చాలనానికి కారణభూతమైన సూక్ష్మదేహమును గురించి,—ప్రాణశక్తినిగురించి — తెలుసుకోవడం దుర్లభం. జీవినిగురించి తెలుసుకునేముందు జీవకణమునుగురించీ, అందులో భాగములను గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలి.

ఒకప్పుడు మామూలు మైక్రోస్కోప్ సహాయంతో జీవకణంలో ఉన్న సూక్ష్మాతి సూక్ష్మములైన అంతర్భాగములనుగానీ, వాటిలో సాధారణ స్థితిలోనూ, విభజనపొందుతున్నప్పుడూ, ఆ సూక్ష్మభాగములలో జరిగే మార్పుల వివరములనుగానీ, చూడడానికి చాలా కష్టమయ్యేది. కాని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ అనే దుర్బిణీ విశేషం వచ్చిన తరువాత, అతి విస్మయహేతువైన, జీవకణాంతర్గతమైన కార్యక్రమం కొంతవరకు, శాస్త్రజ్ఞులు తెలుసుకున్నారు. అణువిజ్ఞానం ప్రసాదించిన మంచి ఫలితములలో ఇది ఒకటి.

మనమూ-మనదేహస్థితి

11–వ పేజీ తరువాయి

ఈనాడు పైతృకవిశేషములనుగురించి, ప్రాణశక్తినిగురించీ, దానికీ, ప్రోటీనుకూ ఉండే సంబంధాన్నిగురించీ, "శుక్ల శోణితముల సంయోగంతో యేర్పడిన అండము స్త్రీ గానో, పురుషుడుగానో ఎందుకు మార్పుచెందుతుంది ?" అన్న విషయమునుగురించీ అపార పరిశోధన జరిగింది, జరుగుతున్నది.

మన శరీరంలో, అంటే శరీరంలో ఉన్న అసంఖ్యాక జీవకణములలో అనేకరకములయిన రసాయనికపదార్థములు కనుపిస్తవి. వాటిలో, ప్రాణధారణచేయగల ప్రోటీనువిశేషములను తప్ప, తక్కిన వస్తువు లన్నింటినీ కృత్రిమంగా శాస్త్రజ్ఞులు రసాయనికకల్పరీత్యా (Synthesis) తయారుచేయగలరు. కాని ఆ ప్రోటీనులు మాత్రం జీవికి ఇతరజీవులనుండి రావలసిందే. ఇతర జీవులనుండి ఏర్పడిన భోజనపదార్థములు— కూరలు, పళ్ళు, గింజలు, మాంసము, గుడ్లు, పాలు, మొదలయినవి—జీర్ణంకాగా, ఏర్పడిన వస్తువులను, రక్తంద్వారా, జీవకణములు సేకరించుకుని, శరీరానికి కావలసిన ప్రోటీనువిశేషములను తయారుచేసుకుంటవి. జీర్ణకోశంలో మారి, తనలోకి ప్రవేశించిన ప్రోటీనువిశేషములను లివరు, మరికొన్ని మార్పులు చేసి, రక్తంలోకి పంపుతుంది.

జీవుల జీవితమూ, స్వరూపస్వభావాలూ, అవి ఏ యితరజీవులమీద తమ ఆహారానికి ఆధారపడి ఉంటవో వాటినిబట్టి మార్పుచెందుతూ ఉంటవని ఆధునిక జీవశాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

స్థూలంగా శరీరంలో ఉండే అంగములు ఏ కార్యమును సాధిస్తవో, ఆకార్యము లన్నింటినీ జీవకణములో ఉండే అంతర్భాగములు సాధిస్తవి. అంటే శరీరం జీవకణముల సముదాయమైనట్లే జీవితం వివిధ జీవకణముల కార్యక్రమంవల్ల ఏర్పడిన సాముదాయిక ఫలితం. జీవకణకార్యక్రమం గతితప్పినప్పుడే రోగం ఏర్పడుతుంది. అది కాలక్రమాన శిథిలమయినప్పుడే వృద్ధాప్య లక్షణములు యేర్పడుతవి. వాటిలో జీవశక్తి నశించినప్పుడే, మరణం సంభవిస్తుంది. ఆ రహస్యములను పూర్తిగా అర్థంచేసుకున్ననాడు, శాస్త్రజ్ఞులు జీవిత రహస్యాన్ని తెలుసుకుంటారు. కాని ఎత్తు, పొడుగు, లోతూ అనే మూడు కొలతలతో మాత్రమే కూడుకున్న మన పరిశీలనశక్తి ప్రాణశక్తిని అర్థంచేసుకోటానికి చాలుతుందా? నాలుగవ కొలత, విలువ వున్న దివ్యదృష్టి అందుకు అవసరమా ? అగాధమయిన వస్తుగర్భంలోకీ, అతీతమయిన కాలగర్భంలోకీ ఇంద్రియములను ప్రసరించి, పరిశీలించగల శక్తి లేకుండా ప్రాణశక్తిపరిశోధన సాధ్యమా ? అది విజ్ఞానానికి సంబంధించినవిషయం కాదు. కాని ఆ శక్తి అందంలాగా మధురమయిన గాత్రంలాగా ఆజన్మసిద్ధమయినదేకాదు. అది సాధనచేత సాధ్యమయ్యే విషయము. అదీ ఒక రకమయిన ప్రయోగమే. ఇంతవరకూ, అంధవిశ్వాసంతో జరుగుతున్న కొన్ని సాధనలు, శాస్త్రజ్ఞులు శాస్త్రదృష్టితో చేసిననాడు వాటి ఫలితములను శాస్త్రదృష్టితో పరిశీలించిననాడు, ప్రాచీనమహర్షుల పరిశీలనా విధానములూ శాస్త్రీయములే అవుతవి. ఆ శక్తీ, శ్రమ శ్రద్ధలు ఉంటే ఏ ప్రయత్నమూ లేకుండా సాధించదగినది. ఇది అంధవిశ్వాసం కాదు. ప్రయోగనిర్ధారితమయిన వస్తుసత్యము. కొన్ని అక్షరములు ఉచ్చరించగానే, కొన్ని క్షణములకాలంలో, శరీరంలో ప్రత్యక్షమయిన మార్పులూ, అనుభూతులూ ఏర్పడే యోగవిధానము నేను ఎరుగుదును. ఆ సాధన చేసేవారిలో అనేకమంది డాక్టర్లు, ప్రకృతిశాస్త్రవేత్తలు, విద్యాధికులు ఉన్నారు. ఒకప్పుడున్న పరిజ్ఞానంతో ఆ మార్పులకు కారణములను ఊహించి, వాటిని వివరించలేము. కాని, హృదయస్పందనసమయంలో విద్యుచ్ఛక్తి పుడుతుందని విజ్ఞానమూ నిర్ణయించినతరువాత, నరకణముల (Nerve Cells) లో అంతర్భాగములలో పాజిటివ్, నెగెటివ్ కణములు ఉంటవని విజ్ఞానం నిర్ణయించినతరువాత, రహస్యములుగానూ, మూఢవిశ్వాసములుగానూ మనోవిభ్రమ ఫలితములుగానూ పరిగణింపబడుతున్న కొన్ని సాధనలు శాస్త్రీయములనీ, ఆ సాధనముల వల్ల చేసే పరిశీలనలు సరిఅయినవనీ సత్యములనీ తేలిపోయింది. ఈవిధంగా శరీరేతరములయిన సాధనముల సహాయంతో ఇంద్రియానుభవ్యమయిన ఆధునికవిజ్ఞానము, ఆధ్యాత్మికసాధనవల్ల నిరూపించిన సత్యములనే నిర్ధారించిననాడు ఆ రెంటికీ భేదముగానీ, వైరుధ్యము కానీ ఉండవు; విజ్ఞానములలో ఈ నాడే లేదు.

ఇప్పుడు మనం కేవలం రసాయనిక వికృతులు, ముఖ్యమయిన జీర్ణకోశమునుగురించి తెలుసుకొంటున్నాము. లివరు ధర్మములను గురించి చెప్పి ప్రోటీనువిజ్ఞానంలోకి వెళ్ళేము. దానినుంచి జీవకణవిజ్ఞానానికి వెళ్తున్నాము. అందులో పారిభాషికపదములు చాలా వస్తవి. సాధారణ పాఠకులకు అర్థమయ్యే ధోరణిలోనే వివరిస్తాను. కాని, కొంచెం కష్టసాధ్యమయినా అర్థంచేసుకో గలిగినప్పుడు, ఆ విజ్ఞానం, తరువాత నరాశయ విజ్ఞానము, జాత్యవిజ్ఞానము (Sexology), యోగవిజ్ఞానమువంటి నిగూఢవిషయములను అర్థంచేసుకోటానికి చాలా సహకరిస్తుంది. ★

యువ ప్రపంచం

కాంటీన్ సదుపాయాలు

మన కాలేజీలలో ఫలహారం సదుపాయాలు సరైనవి ఉండటంలేదు. ఎవరో కాంట్రాక్టర్‌కి ఇవ్వటంచేత, మొదటి కొన్ని నెలలు (లేక వారాలు) సుమారుగా ఉన్నా క్రమేపి పదార్థాలు తినటానికి-రుచిమాట ఎలా ఉన్నా!- బాగుండకుండా పోతూ ఉంటాయి! ఈ పరిస్థితి మారాలంటే, విద్యార్థులకు, విద్యార్థినులకు, సరియైన ఆహారం అందుబాటులో ఉండాలంటే కేవలం లాభంకొరకు 'కాంటీన్' నడపక ఇదీ ఒక 'సర్వీస్'గా నడిపే ఏర్పాట్లు చేయించాలి.

వి. ప్రహ్లాదరావు (విజయవాడ)

* * *

విద్యార్థుల ప్రవర్తన!

గ్రంథాలయాల్లో మనవిద్యార్థుల ప్రవర్తనచూస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలుగకమానదు. ఉదాహరణకు, ఈ పట్టణంలో ప్రభుత్వ గ్రంథాలయాలు, ఇతర గ్రంథాలయాలు ఉన్నాయి. వీటిలో పత్రికల పరిస్థితి చూస్తే (ముఖ్యంగా ఆంగ్ల పత్రికలు) అందులో సరియైన తీరున ఒక్క పుస్తకం ఉండదు. ప్రతిపుస్తకములో బొమ్మలు, ముఖ్యమైన కాగితాలు చింపివేయబడి ఉంటున్నాయి. ఈ మధ్య నేను ఒక గ్రంథాలయంలో షేక్స్‌పియర్ రచనల పుస్తకం అడిగాను. తీరా అతను పుస్తకం యిచ్చిన తర్వాత తెరచిచూస్తే ముఖ్యమైన కాగితాలన్నీ చింపివేయబడిఉన్నవి. ఇంక, కాలేజి లైబ్రరీలలో యూనివర్సిటీపరీపత్రాలుఉంచటం కళాశాలలకు అలవాటు. కొందరు విద్యార్థులు, అవి తస్కరించి తోటివిద్యార్థులకు తామొక ఘనకార్యం సాధించినట్లు చెప్పుకొని మురిసిపోతారు. ఇటువంటి ప్రవర్తన చిన్నవలలలోను, పత్రికలలోను అయితే అంతబాధ అనిపించదు. కాని ఇతరదేశముల నుండి తెచ్చుకున్న పుస్తకములలో కనబరుస్తే అది ఎంత అసభ్యకరంగా ఉంటుందో ఆలోచించండి. ఈపనులు కేవలం విద్యార్థులు తప్ప ఇంకొకరు చేస్తారని అనుకోవటానికి ఆస్కారం లేదు. గ్రంథాలయాలఎడ మనవిద్యార్థుల ప్రవర్తన పరికిస్తే మన నాగరికత, క్రమశిక్షణ ఏలాఉందీ స్పష్టమవుతుంది.

సుప్రియ (గుంటూరు)

* * *

వ్యాయామానికి ప్రోత్సాహం

విదేశాలలో వ్యాయామానికి ఉన్నంత ప్రోత్సాహం మనదేశంలో, కనీసం ఆంధ్రప్రదేశ్‌లో, ఉన్నదా అని ప్రశ్నిస్తే లేదనే జవాబు రాకమానదు విద్యాకేంద్రాలలో సైతం ఆటగాళ్లకు తగిన ప్రోత్సాహం దొరకటంలేదని నేననుకుంటాను అసలు ప్రజలలోనే ఆటలమీద అంత ధ్యాస లేదు నిజంగా మగవారిలా ఉండే పురుషులకన్నా మనవారు ఆడంగిరేకి వారిపైనే ఎక్కువ అభిమానం చూపుతారు. దానికి నిదర్శనం మన సినిమాలలో దొరుకుతుంది.

కె వి ఆర్. కె ప్రసాద్ (మద్రాసు)

* * *

ధుమపానులపై పన్ను

సిగరెట్లుకాల్చేవారిలో 'కాన్సర్' వ్యాధి అధికంగా ఉందని స్పష్టంగా తెలిపోయింది! బ్రిటన్‌లో సిగరెట్ల మీద పన్ను హెచ్చించి దాని మూలంగా వచ్చే ఆదాయం 'కాన్సర్' వ్యాధి నిర్మూలన పరిశోధనకు వినియోగించాలనుకుంటున్నారు అమెరికాలోనూ ఇటువంటి ఏర్పాట్లు కొన్ని చేద్దామనుకుంటున్నారు చిన్నవయస్సు వారికి పుగాకు ఏ రూపంలోనూ అమ్మరాదనే చట్టం ఎక్కడో అమలులో ఉన్నట్లు జ్ఞాపకం

వెంటనే మన ప్రభుత్వం ఈ విషయంలో కలుగజేసుకుని కొన్ని 'సంస్కరణలు' తీసుకురావడం అత్యవసరం. (పూర్తిగా పొగ తాగకుండా చెయ్యడం ఎలాగూ వీలు కాదు!)

వి. ఎస్. అవధాని (తెనాలి) ★



ఇటీవల వాల్తేరులో జరిగిన అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవంలో హైదరాబాదు లాకాలేజీకి చెందిన కుమారి ఎమ్. వి. యస్. రత్న వీణావాద్యంలో ద్వితీయ బహుమతి పొందారు.

హాస్యకథ

సత్యసంధుడు

ఎన్నికల ప్రచారం చేసుకుంటున్న అప్పారావు గారి వెంట ఒక పత్రికా విలేఖరి మూడురోజులు పర్యటించాడు. ఆమూడు రోజుల్లో అప్పారావుగారు 83 ఉపన్యాసాలు ఇచ్చారు. ఆయన కంఠం లోహంతో తయారైందేమోనని అనుమానించిన విలేఖరి "అయ్యా! ఇన్ని ఉపన్యాసాలిచ్చినా తమకు అలసట అంటూ లేకపోగా బాగా హుషారుగా ఉన్నారు. కారణమేమిటో తెలుసుకోవచ్చా?" అని అమాయకంగా అడిగాడు.

"ఓయి వెర్రితండ్రీ! నేను 83 ఉపన్యాసాలిచ్చాననుకుంటున్నావా!! ఒక్క ఉపన్యాసమే 83 చోట్ల చెప్పానంతే" తమ హుషారుకు కిటుకు చెప్పేశారు అప్పారావుగారు.

డి గౌతమరావు (డోర్నకల్లు) ★

రచయితలకు మనవి

భారతిలో మేనెలనుండి ప్రతి నెలా ఒక చిన్న నవల ప్రకటించవలయునని సంకల్పము. నవల అచ్చులో 15 పేజీలకు తక్కువ కాకుండా, 25 పేజీలకు మించకుండా ఉండవలెను మే నెల సంచికలో ప్రకటించడానికి వ్రాతప్రతి ఏప్రిల్ 20 కి మాకు చేరవలెను. ఆ తర్వాత ప్రతినెలా 5 వ తేదీకి చేరవలెను ఆమోదింపబడిన నవలకు రు. 101–00 లు ఇవ్వబడును. అనువాదాలు అంగీకరింపబడవు


రచయితలు తమ రచనలను సంపాదకుడు, భారతి, అని పంపవలెను ఉత్తరములుగాని, రచనలనుగాని సంపాదక వర్గములో ఎవరి పేరనూ పంపవద్దని మనవి ఈ విషయమును ముఖ్యముగా గమనింప ప్రార్థన.

—సంపాదకుడు, భారతి.


రూ. 350 సాంఘిక నవలల పోటీ

2-8-61 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురించిన పైపోటీకి వచ్చిన నవలలలో ఒక్కటయినా సంతృప్తికరంగా లేదు! రూ. 1000 ల పోటీ వేరే నిర్వహిస్తున్నాము కాబట్టి, రూ. 350 మొదటి బహుమతిగా ఈ పోటీ నడపటం బాగుండదని పై పోటీకి రూ. 350 ద్వితీయ బహుమతిగా ఇవ్వదలచాము. రూ. 1000 నవలలపోటీ నిబంధనలన్నీ ద్వితీయ బహుమతికి వర్తిస్తాయి. రచయితలు ఎప్పటివలె సహకరించి ఈ పోటీ జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము.

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street Madras-1, Chief Editor: S. Sambhu Prasad.



అక్షర సౌందర్యం


తప్పక చూడండి
బాబూ మూవీస్
మంచి మనసులు
డైరెక్షన్:
ఆదుర్తి సుబ్బారావు
నిర్మాత:
సి.సుందరం
మ్యూజిక్: కె.వి.మహదేవన్ · రచన: ఆచార్య ఆత్రేయ
శ్రీ ఫిలింస్ రిలీజ్
N.V.K.R